
ఆంధ్రజ్యోతి

గరిష్ఠం 27.5
కనిష్ఠం 15.8
****

ANDHRAJYOTHY



నల్లగొండ


5

సోమవారం 8 డిసెంబరు 2025

ప్రాజెక్టుల నీటిమట్టం

ప్రాజెక్టు	పూర్తిస్థాయి	ప్రస్తుతం	ఇన్‌ఫ్లో	అవుట్‌ఫ్లో
	నీటి మట్టం (అడుగులు)		(క్యూసెక్కులు)	
సాగర్ (టీఎంసీలు)	590 (312.0450)	578 (277.2460)	20,167	20,167
మూసీ (టీఎంసీలు)	645 (4.46)	644.60 (4.41)	232.86	850.82
పులిచింతల (టీఎంసీలు)	175 (45.77)	173.882 (43.0354)	2,000	3,400

చికెన్ ధరలు | లైవ్ : రూ.140 | డ్రెస్ : రూ.220 | స్కిన్‌లెస్ : రూ.240



అంతటా తిరుగుబాట్లు

గ్రామపంచాయతీ ఎన్నికల్లో అభ్యర్థుల పోకడ ప్రధాన నేతలకు తలనొప్పిగా మారింది. ఉమ్మడి జిల్లాలో మొదటి, రెండో విడత ఎన్నికలు జరిగే పలు గ్రామాల్లో అభ్యర్థుల ఎంపిక విషయంలో ఏకాభిప్రాయం కుదరడం లేదు. ఎమ్మెల్యేలు సైతం బుజ్జగింపులకు దిగినా ఫలితం లేకపోవడంతో కాంగ్రెస్ నాయకుల మధ్యే సర్పంచ్ పదవికి పోటీ నెలకొంది.

● ఆంధ్రజ్యోతి ప్రతినిధి, నల్లగొండ

- అధికార పార్టీలోనే అధికం
- పలుచోట్ల కాంగ్రెస్ నాయకుల మధ్యే ఢీ
- ఎమ్మెల్యేలు బుజ్జగించినా ససేమిరా
- వలస నాయకులున్నచోటే తలనొప్పిగా మారిందంటున్న పాత నేతలు
- అధికారిక అభ్యర్థులు గెలవాలంటే చెమటోడ్చాల్సిందే

ఉమ్మడి జిల్లాలో అసెంబ్లీ, లోక్‌సభ ఎన్నికలకు ముందు కాంగ్రెస్‌లోకి వలస వచ్చిన నాయకులు, పాత కాంగ్రెస్ నాయకులు ఇరువురూ సర్పంచ్ అభ్యర్థిత్వాలకు మద్దతు కోరడంతో ఎమ్మెల్యేలకు సంకటస్థితి ఎదురైంది. పోటీపడే అభ్యర్థులను బుజ్జగించి, భవిష్యత్‌లో సమాన స్థాయిలో గౌరవం దక్కేలా చూస్తామనే హామీ ఇచ్చినా నాయకులు ససేమిరా అనడంతో ఆయా గ్రామాల్లో ఇరువర్గాలు బరిలో దిగడంతో పోటీ తీవ్రత పెరిగింది. ఓ వైపు తిరుగుబాటు అభ్యర్థులను, మరోవైపు ప్రతిపక్ష బీఆర్ఎస్ మద్దతుదారులను ఎదుర్కోవాల్సి రావడంతో పలు పంచాయతీల్లో అధికారిక అభ్యర్థుల కోసం ఎమ్మెల్యేలు, ముఖ్యనేతలు ప్రచార రంగంలోకి దిగడమేగాక వారి గెలుపుకోసం ఆర్థికంగానూ ఆదుకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. కాంగ్రెస్ నుంచి ఇద్దరేసి అభ్యర్థులు బరిలో దిగిన సందర్భాన్ని అవకాశంగా తీసుకున్న బీఆర్ఎస్ నాయకులు కొన్నిచోట్ల కాంగ్రెస్‌లో తిరుగుబాటు అభ్యర్థులకు మద్దతిస్తూ పార్టీ అభ్యర్థులను పోటీలో నిలపలేదు. మరికొన్నిచోట్ల కాంగ్రెస్ అభ్యర్థిత్వం దక్కనివారికి గులాబీ కండువాలు కప్పి తమ అభ్యర్థులుగా బరిలో నిలిపింది. ఇలాంటి పరిస్థితి గతంలో ఎన్నడూ జరగలేదని, ఈ దఫా కీలకమైన నేతలున్న నియోజకవర్గాల్లోనూ ఈ పరిస్థితి తలెత్తడంపై పార్టీ కీలక నేతలు సమీక్షించాలని, ఇలాగే కొనసాగితే భవిష్యత్ ఇబ్బందికరమేననే అభిప్రాయం కార్యకర్తల్లో వ్యక్తమవుతోంది.

● నల్లగొండ అసెంబ్లీ నియోజకవర్గంలో ముశంపల్లి, గుండ్లపల్లి, రాజుపేట, గంగన్నపాలెం, జొన్నలగడ్డవారిగూడెం, బోయినపల్లి, రేగట్టె, కురంపల్లి, బాలసాయిగూడెం, దోరేపల్లిలలో కాంగ్రెస్ నుంచి ఇద్దరు, ముగ్గురు అభ్యర్థులు సర్పంచ్ పదవికి పోటీపడుతున్నారు. ముశంపల్లిలో ఏకంగా ఐదుగురు అభ్యర్థులు కాంగ్రెస్ వారే కావడంతో గ్రామంలో ఆసక్తికర చర్చ సాగుతోంది.

● నకిరేకల్ నియోజకవర్గంలో కట్టంగూరు, కలిమెర, భాస్కర్లబాయి, చెర్వుఅన్నారం, ఎరసానిగూడెం, ఇస్మాయిల్‌పల్లి, నారగూడెం, పిట్టంపల్లి, పందెనపల్లి, చెరుకుపల్లి, కాసనగోడు, సంకెనపల్లి, కొండపాకోనిగూడెం, మాండ్ర, తొండ్లాయిగూడెం, అక్కెనపల్లి, గోప్లాయిపల్లిలో కాంగ్రెస్ నుంచి

మిగతా 7వ పేజీలో...

ఉపసర్పంచ్ పదవీ కీలకమే



- పలు పంచాయతీల్లో ఆ పదవికి డిమాండ్ 6
- మహిళా సర్పంచ్‌లు ఉన్న చోట మరింత పోటీ

ఏకగ్రీవాలు.. అయితే మాకేంటి?



- ఓటర్ల లిస్టు ప్రకారం డబ్బులు అందాల్సిందేనంటున్న ఓటర్లు
- పోటీ ఉన్న చోట పండుగ వాతావరణం 6
- ఏకగ్రీవ ప్రాంతాల్లో డబ్బు, మందు, విందులు లేవు..

నాడు సమితులు ఉండేవి 6

రెండో విడతలో 32 పంచాయతీలు ఏకగ్రీవం

నల్లగొండ, డిసెంబరు 7 (ఆంధ్రజ్యోతి): జిల్లాలో రెండో విడత గ్రామపంచాయతీ ఎన్నికల్లో మిర్యాలగూడ డివిజన్‌లో శనివారం నామినేషన్ల ఉపసంహరణ పూర్తికాగా, 32 గ్రామ పంచాయతీల సర్పంచ్ పదవులు ఏకగ్రీవమయ్యాయి. రెండో విడతలో మిర్యాలగూడ డివిజన్ పది మండలాల్లో 282 గ్రామపంచాయతీలు, 2,418 వార్డు స్థానాలకు ఎన్నికలు జరగనున్నాయి. ఏకగ్రీవం అయిన పంచాయతీలు మినహా మిగతా సర్పంచ్, వార్డు స్థానాలకు ఈ నెల 14న ఉదయం 7గంటల నుంచి మధ్యాహ్నాం 1గంట వరకు పోలింగ్ నిర్వహించి, అదే రోజు ఓట్ల లెక్కింపు చేపట్టనున్నారు. వెనువెంటనే విజేతను ప్రకటించడంతో పాటు ఉపసర్పంచ్ ఎన్నికలను నిర్వహిస్తారు.

జిల్లాలో ఏకగ్రీవాలు ఇలా..

మండలం	పంచాయతీలు	ఏకగ్రీవాలు
అడవిదేవులపల్లి	13	1
అనుముల	24	3
దామరచర్ల	35	1
మాడ్గులపల్లి	28	4
మిర్యాలగూడ	46	1
పెద్దవూర	28	2
తిరుమలగిసాగర్	35	12
త్రిపురారం	32	8
నిడమనూరు	29	0
వేములపల్లి	12	0
మొత్తం	282	32

ఏకగ్రీవ పంచాయతీలు ఇలా..

అడవిదేవులపల్లి మండలంలో నల్లమెట్టతండా, అనుముల మండలంలో కాశవారిగూడెం, నాయుడుపాలెం, పంగవానికుంటతండా, దామరచర్లలో తిమ్మాపురం, మాడ్గులపల్లి మండలంలో చెర్వుపల్లి, కొత్తగూడెం, దాచారం, పోరెడ్డి, మిర్యాలగూడలో కుంటకిందితండా, పెద్దవూరలో జయరాంతండా, పుల్యాతండా ఏకగ్రీవమయ్యాయి. తిరుమలగిసాగర్‌లో పెద్దబావితండా, జువ్విచెట్టుతండా, గరికేనటితండా, తూనికుంట్ల, కీచ్యాతండా, తిమ్మాయిపాలెం, నాయకునితండా, సీత్లాతండా, సపావత్ తండా, గోడుమరక, పిల్లిగుండ్లతండా, జాల్‌తండా ఏకగ్రీవమయ్యాయి. అదేవిధంగా త్రిపురారం మండలంలో అల్వాల్‌పహాడ్, బడాయిగడ్డ, కుంకుడుచెట్టు తండా, లోక్యతండా, మర్రిగూడ, రూప్లాతండా, సత్యంపహాడ్‌తండా, వస్రంతండా పంచాయతీల సర్పంచ్ పదవులు ఏకగ్రీవమయ్యాయి.

సాగర్ ఎడమకాల్వ ఆయకట్టుకు యాసంగి సాగునీటి విడుదల

- జనవరి 2వ తేదీ వరకు మొదటి విడత
- జనవరి 9 నుంచి రెండో విడత
- మొత్తం ఏడు విడతల్లో సాగునీటి విడుదలకు షెడ్యూల్ 6

మిర్యాలగూడ డివిజన్‌లో ఎన్నికల సిబ్బందికి ర్యాండమైజేషన్ పూర్తి




సమావేశంలో మాట్లాడుతున్న ఎన్నికల జిల్లా పరిశీలకురాలు కొర్ర లక్ష్మి, పాల్గొన్న కలెక్టర్ ఇలా త్రిపాఠి

నల్లగొండ, డిసెంబరు 7 (ఆంధ్రజ్యోతి): జిల్లాలో రెండో విడత గ్రామపంచాయతీ ఎన్నికలు జరగనున్న మిర్యాలగూడ డివిజన్‌లో విధులు నిర్వహించనున్న సిబ్బంది ర్యాండమైజేషన్ కార్యక్రమాన్ని ఆదివారం గ్రామపంచాయతీ ఎన్నికల జిల్లా సాధారణ పరిశీలకురాలు, ఐఏఎస్ అధికారి కొర్ర లక్ష్మి ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ ఛాంబర్‌లో నిర్వహించారు. కలెక్టర్ ఇలా త్రిపాఠితో పాటు, స్థానిక సంస్థల ఇన్‌చార్జి అదనపు కలెక్టర్ నారాయణ అమిత్, రెవెన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, జిల్లా పంచాయతీ అధికారి వెంకయ్య, జడ్పీసీఈవో శ్రీనివాస రావు, డీఈవో భిక్షపతి హాజరైన ఈ ర్యాండమైజేషన్ కార్యక్రమంలో మిర్యాలగూడ డివిజన్ పరిధిలోని మండలాల్లో విధులు నిర్వహించే పోలింగ్ సిబ్బంది ర్యాండమైజేషన్ నిర్వహించారు. కాగా రెండో విడత మిర్యాలగూడ డివిజన్‌లోని అడవిదేవులపల్లి, అనుముల, దామరచర్ల, మాడ్గులపల్లి, మిర్యాలగూడ, నిడమనూరు, పెద్దవూర, తిరుమలగిరి సాగర్, త్రిపురారం వేములపల్లి మండలాల్లో 2,418 పోలింగ్ కేంద్రాల్లో రెండో రెండో విడత ఎన్నికలు జరగనున్నాయి. ఈ ఎన్నికల్లో విధులు నిర్వహించేందుకు పీవో, ఓపీవో, రెండో ఓపీవో, మూడో ఓపీవోలు మొత్తం కలుపుకొని 2,898 మంది పీవోలు, 3,334 మంది ఓపీవోలు (20 శాతం రిజర్వ్ కలుపుకొని) అవసరం కాగా, ఆ మేరకు ర్యాండమైజేషన్ ప్రక్రియ నిర్వహించారు. మొత్తం 2,418 టీములు ఈ రెండో విడత ఎన్నికలలో విధులు నిర్వహించనున్నాయి. ఎన్నికల పరిశీలకురాలు ర్యాండమైజేషన్ కార్యక్రమాన్ని పూర్తిగా, క్షుణ్ణంగా పరిశీలించిన మీద టే పూర్తి చేశారు. కలెక్టర్ కార్యాలయ ఏవో మోతీలాల్, ఈ జిల్లా మేనేజర్ దుర్గారావు, నేషనల్ ఇన్ఫర్మేటిక్ సెంటర్ ప్రతినిధి ప్రేమ్ పాల్గొన్నారు.

కాంగ్రెస్ పాలనలో అభివృద్ధి శూన్యం

● బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు రవీంద్రకుమార్



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న రవీంద్రకుమార్

దేవరకొండ, డిసెంబరు 7(ఆంధ్రజ్యోతి): బీఆర్ఎస్ పాలనలో ముఖ్యమంత్రిగా కేసీఆర్ రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేశారని, రెండేళ్ల కాంగ్రెస్ పాలనలో చేసిన అభివృద్ధి శూన్యమని బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు, దేవరకొండ మాజీ ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్ విమర్శించారు. దేవరకొండలో ఆయన నివాసంలో ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. రెండేళ్లుగా కేసీఆర్‌పై, బీఆర్ఎస్ పార్టీపై పడి ఏడవడం తప్పా చేసిన అభివృద్ధి ఏముందని సీఎం రేవంత్‌రెడ్డిని ప్రశ్నించారు. విజయోత్సవాలు అంటూ విచ్చలవిడిగా తిరుగుతూ చేయనిది చేసినట్లు అబద్ధపు ప్రచారం చేస్తున్నారని విమర్శించారు. కేసీఆర్ అందించిన సంక్షేమ ఫలాలు ప్రజలు మర్చిపోరని ఆయన తెలిపారు. రెండేళ్ల పాలనలో ఒక ఎకరానికి కూడ నీళ్లు ఇవ్వని ప్రభుత్వం, మంత్రులు నీటిపారుదల గురించి మాట్లాడుతున్నారని అన్నారు. ఎస్ఎల్‌బీసీ సొరంగంలో చిక్కుకున్న శవాలను బయటకు తీయలేని అసమర్థత ప్రభుత్వం అన్నారు. కేసీఆర్ పాలనలో రాష్ట్రం అభివృద్ధి చెందిందన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థులు విజయం సాధిస్తారని అన్నారు. ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలను అమలు చేయలేని చేతగాని ప్రభుత్వం కాంగ్రెస్ అని ఆయన ఆరోపించారు. ప్రాజెక్టులకు నిధులు కేటాయించి మాటలు చెప్పకుండా ప్రాజెక్టు పనులను పూర్తిచేసి రైతులకు సాగునీరు అందించాలన్నారు. సమావేశంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు టీవీఎన్ రెడ్డి, వల్లపురెడ్డి, దస్రూనాయక్, రాజు, కృష్ణ, జానిబాబా, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల హామీలను అమలుచేయాలి

● కేంద్ర బొగ్గు గనులు, పర్యాటకశాఖ మంత్రి కిషన్‌రెడ్డి



నల్లగొండలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి, పాల్గొన్న జిల్లా అధ్యక్షుడు వర్షిత్‌రెడ్డి, నాయకులు

రామగిరి, డిసెంబరు 7 (ఆంధ్రజ్యోతి): ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను సీఎం రేవంత్‌రెడ్డి అమలు చేయాలని కేంద్ర బొగ్గు గనుల, పర్యాటకశాఖ మంత్రి కిషన్‌రెడ్డి డిమాండ్ చేశారు. జిల్లా కేంద్రంలో బీజేపీ కార్యాలయంలో ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. పార్టీ ఫిరాయింపుల విషయంలో నాడు కేసీఆర్ అవలంబించిన పద్ధతే నేడు రేవంత్‌రెడ్డి కూడా అవలంబిస్తున్నాడని అన్నారు. దేవుళ్ల మీద ఓట్లు వేసి చేసిన హామీలను ఎన్ని నెరవేర్చారో చెప్పాలని డిమాండ్ చేశారు. ఉచిత బస్సు మినహా ఏ ఒక్క హామీని కూడా అమలు చేయలేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం గద్దెనెక్కి రెండేళ్లు కావొస్తుందని అయితే ఈ రెండేళ్ల కాలంలో ఏ అభివృద్ధి చేశారని విజయోత్సవ సంబరాలు చేసుకుంటున్నారని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం గద్దెనెక్కాక భూ దందాలు, లిక్కర్ మాఫీయాలు పెరిగాయని ఆరోపించారు. ప్రభుత్వ భూములు విక్రయించకుంటే పూట గడవని పరిస్థితి నేడు కాంగ్రెస్ ప్రభుత్వానికి ఏర్పడిందన్నారు. బెల్టు దుకాణాలు రద్దు చేస్తానని చెప్పిన కాంగ్రెస్ ప్రభుత్వం వాటిని మరింత ప్రోత్సహించిందే తప్ప రద్దు చేయలేదన్నారు. గత కేసీఆర్ పాలన, ఇప్పటి రేవంత్ పా లన ఒకే విధంగా ఉందన్నారు. అవినీతి అక్రమాలను ప్రోత్సహించిందన్నా రు. కేసీఆర్ పాలనలో కేంద్రీకృతమైన అవినీతి ఉంటే రేవంత్ పాలనలో వికేంద్రీకరణమైన అవినీతి జరుగుతోందన్నారు.

పంపకాల విషయాల కోసమే మంత్రివర్గ సమావేశాలు

బీఆర్ఎస్ హ యాంలో కేసీఆర్ కుటుంబం అవినీతి జరిగితే రేవంత్ పాలనలో మం త్రులు, ఎమ్మెల్యేలు ఎవరికి వారు దుకాణాలు పెట్టుకుని అవినీతికి పాల్పడుతున్నారని ఆరోపించారు. పంపకాలు విషయాల కోసమే మంత్రి వర్గ సమావేశాలు జరుగుతున్నాయని ఆయన ఆరోపించారు. కేసీఆర్ ఏ రకంగా పార్టీ ఫిరాయింపులను ప్రోత్సహించాడో నేడు రేవంత్ కూడా ఇతర పార్టీ నాయకులకు మంత్రి పదవులను ఇస్తూ పార్టీ ఫిరాయింపులను ప్రోత్సాహిస్తున్నాడని విమర్శించారు. ఈ రెండు పార్టీలకు ఎలాంటి తేడా లేదన్నారు. కేసీఆర్, రేవంత్‌రెడ్డి తమకు తామే మేధావి అన్నట్లుగా అభివర్ణించుకుంటున్నారని విమర్శించారు. సన్న బియ్యంలో కేంద్ర ప్రభుత్వం రూ.43 ఖర్చు భరిస్తుంటే రాష్ట్ర ప్రభుత్వం రూ.15 మాత్రమే భరిస్తూ పథకాన్ని అమలు చేస్తుందని అన్నారు.

ఇందిరమ్మ ఇళ్లకు కేంద్రమే రూ. 1.5లక్షలు ఇస్తోంది

ఇందిరమ్మ ఇళ్ల పథకంలో కూడా ఒక్కో ఇంటికి కేంద్ర ప్రభుత్వం రూ.లక్షన్నర భరిస్తుందన్నారు.

ఆడపిల్లలకు స్కూటీ పథకం, తులం బంగారం పథకం, రైతు బోనస్ ఏమైందని ప్రశ్నించారు. ఈ రెండేళ్ల కాలంలో ఎన్ని హామీలను నెరవేర్చారో చెప్పాలని డిమాండ్ చేశారు. పథకాలను అమలు చేయకున్నా కూడా భూదందాలను, లిక్కర్ మాఫీయాను చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విజయవంతమైంది విమర్శించారు. సమావేశంలో బీజేపీ జిల్లా అధ్యక్షుడు నాగం వర్షిత్‌రెడ్డి, రాష్ట్ర కార్యదర్శి మాదగాని శ్రీనివాస్ గౌడ్, హైదరాబాద్ సెంట్రల్ ఇన్‌చార్జి వీరెల్లి చంద్రశేఖర్, కిసాన్ మోర్చా జాతీయ నాయకులు గోలి మధుసూదన్‌రెడ్డి, రాష్ట్ర నాయకులు కాసర్ల వెంకటేశ్వర్లు, తోటిపల్లి రవి, కన్మంతరెడ్డి శ్రీదేవిరెడ్డి, జిల్లా ఇన్‌చార్జి ఉదయ్ ప్రతాప్, పట్టణ అధ్యక్షులు గడ్డం మహేశ్, మిర్యాల వెంకటేశం, ప్రధాన కార్యదర్శులు పోతేపాక లింగస్వామి, మండలి వెంకన్న, కంచర్ల విద్యాసాగర్‌రెడ్డి ఉన్నారు.

సీఎం రేవంత్‌రెడ్డి ప్రజాధనం దుర్వినియోగం చేశారు

● బీసీ సంక్షేమసంఘం రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్‌గౌడ్



దేవరకొండలో నిర్వహించిన సమావేశంలో మాట్లాడుతున్న శ్రీనివాస్‌గౌడ్

దేవరకొండ, డిసెంబరు 7(ఆంధ్రజ్యోతి): ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రజాపాలన విజయోత్సవ బహిరంగ సభకు వచ్చి స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీల 42శాతం రిజర్వేషన్లపై మాట మాట్లాడకుండా మోసం చేసి ప్రజాధనాన్ని దుర్వినియోగం చేశాడని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి చింతపల్లి శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. దేవరకొండలో ఆదివారం జరిగిన బీసీ సంక్షేమ సంఘం ముఖ్య నాయకుల సమావేశంలో మాట్లాడారు. దేవరకొండ సభకు వచ్చిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి బీసీ రిజర్వేషన్ల కోసం అమరుడైన సాయి ఈశ్వ రాచారికి శ్రద్ధాంజలి, మౌనం పాటించకపోవడం బాధాకరమన్నారు. బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ గురుకులాలు, సంక్షేమ హాస్టళ్లకు సొంత భవనాలు నిర్మించాలని, రూ.6,500 కోట్ల విద్యార్థుల ఫీజు బకాయిలు, ఫీజు రీయింబర్స్‌మెంట్స్ విడుదల చేయాలని డి మాండ్ చేశారు. బహిరంగ సభపెట్టి బీసీలకు ఎలాంటి హామీలు ఇవ్వకుండా ప్రజాధనాన్ని దుర్వినియోగం చేశారని అన్నారు. బీసీలకు 42శాతం రిజర్వేషన్లు చట్టభద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. సమావేశంలో బీసీ సంక్షేమసంఘం నాయకులు పున్న వెంకటేష్, శ్రీనివాసచారి, భాషా నాయక్, శివగౌడ్, ఖాదర్‌బాబా, చంద్రమౌళి తదితరులు పాల్గొన్నారు.

ఓటు హక్కును స్వేచ్ఛగా వినియోగించుకోవాలి

● మిర్యాలగూడ డీఎస్పీ రాజశేఖర్‌రాజు



గ్రామస్థులకు అవగాహన కల్పిస్తున్న డీఎస్పీ రాజశేఖర్‌రాజు

మిర్యాలగూడరూరల్, డిసెంబరు 7(ఆంధ్రజ్యోతి): గ్రామపంచాయతీ ఎన్నికల్లో ప్రజలు స్వేచ్ఛగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని డీఎస్పీ రాజశేఖర్‌రాజు అన్నారు. ఆదివారం గ్రామపంచాయతీ ఎన్నికల నేపథ్యంలో మండలంలో సమస్యాత్మక గ్రామాలైన తడకమళ్ల, తక్కెళ్లపాడు, యాదగిరిపల్లితో పాటు ఇతర గ్రామాల్లో పోలీసులు ఫ్లాగ్‌మార్చ్ నిర్వహించారు. ఈ సందర్భంగా డీఎస్పీ రాజశేఖర్‌రాజు మాట్లాడుతూ ప్రజలు ఎలాంటి, ఎవరి ప్రలోభాలకు, భయానికి లోనుకాకుండా స్వేచ్ఛగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని సూచించారు. ఎవరైనా ఎన్నికల సమయంలో ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తే కఠినచర్యలు తప్పవని హెచ్చరించారు. ఆయన వెంట సీఐ పీఎన్‌డీ.ప్రసాద్, ఎస్ఐ లక్ష్మయ్య, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

గ్రామాల్లో తాయిలాల తంతు

● మొదలైన డబ్బు, మద్యం పంపిణీ ● ఇతర ప్రాంతాల్లోని ఓటర్లకు డబ్బుతో పాటు రవాణా ఖర్చులు



పంచాయతీ ఎన్నికల కోలాహలం గ్రామాల్లో మొదలైంది. మొదటి విడత ఎన్నికలకు సంబంధించిన గడువు సమీపిస్తుండడంతో అభ్యర్థులు ఓటర్లను మచ్చిక చేసుకునే పనిలో నిమగ్నమయ్యారు. గ్రామాల్లో వార్డులు, కులాల వారీగా ఓటర్ల వివరాలు సేకరించి వారికి డబ్బు, మద్యం పంపిణీ చేస్తున్నారు. ముందుగా ఒక విడత మద్యం పంపిణీ చేస్తున్నారు.

(ఆంధ్రజ్యోతి-సూర్యాపేట(కలెక్టరేట్)

ఒక్కో ఓటుకు క్వార్టర్ మద్యం కానీ, ఒక బీరు కాని అందిస్తున్నారు. అదేవిధంగా కొంతమంది తటస్థ ఓటర్లకు ముందుగానే డబ్బులు ముట్టచెబుతున్నారు. ఎన్నికల సమయం సమీపిస్తుండడంతో గ్రామాల్లో ఎక్కడచూసినా సందడి నెలకొంది. ఒక్కో గ్రామంలో ఒక్కో విధంగా అభ్యర్థుల ఆర్థిక బలాలను బట్టి ఓటుకు రూ.1000 నుంచి రూ2 వేల వరకు పంపిణీ చేస్తున్నారు. పలుగ్రామాల్లో ముందుగా మద్యం మాత్రమే పంపిణీ చేసి ఎన్నికల ముందు రోజు డబ్బులు పంపిణీ చేసేందుకు అన్ని ఏర్పాట్లు సిద్ధం చేసుకుంటున్నారు. పలు గ్రామాల్లో వార్డుల వారీగా మాంసం, చికెన్ పంపిణీ చేస్తున్నారు.

ఇతర ప్రాంతాల్లోని ఓటర్ల వివరాల సేకరణ

గ్రామానికి చెందిన కొంతమంది ఓటర్లు వివిధ పనులు, వ్యాపారాలు, ఉద్యోగాల నిమిత్తం ఇతర ప్రాంతాల్లో నివసిస్తున్నారు. కాకపోతే వారి ఓట్లు స్వగ్రామంలో ఉన్నాయి. దీంతో గ్రామపంచాయతీ ఎన్నికల్లో ప్రతీ ఓటు ఎంతో కీలకం. అందు కోసం ఇతర ప్రాంతాల్లోని ఓటర్ల వివరాలను అభ్యర్థులు సేకరిస్తున్నారు. కొంత మంది ఇప్పటికే ఇతరప్రాంతాల్లో ఉన్న ఓటర్లకు రవాణా ఖర్చుల కింద కొంత మొత్తంలో నేరుగా, ఆన్‌లైన్‌లో పంపించారు. ఇతర ప్రాంతాల ఓటర్లకు రవాణా ఖర్చులతో పాటు గ్రామంలో ఓటర్లకు ఇచ్చే డబ్బులు కూడా ఇచ్చే విధంగా చర్యలు చేపడుతున్నారు. ఇతర ప్రాంతాల ఓటర్లను పోలింగ్ రోజు గ్రామానికి రప్పించి వారి చేత ఓటు వేయించి తిరిగి వారిని పంపించే బాధ్యతను గ్రామానికి చెందిన పలువురికి అప్పగిస్తున్నారు. కొంతమంది అభ్యర్థులు ఇతర ప్రాంతాల ఓటర్లకు ఏకంగా ప్రత్యేక వాహనాలను సమకూర్చుతున్నారు. అదేవిధంగా పోలింగ్ రోజున వారికి ప్రత్యేకంగా భోజనవసతి ఏర్పాటు చేస్తున్నారు.

● ఖర్చు...ఇంతింతై

గ్రామపంచాయతీ ఎన్నికల్లో అభ్యర్థులకు ఎన్నికల ఖర్చు తడిసిమోపడుకానుంది. జనరల్ స్థానాలతో పాటు రిజర్వ్ స్థానాల్లో సైతం ఖర్చు పెద్దఎత్తున చేస్తున్నారు. ఆర్థికంగా లేకపోయినా ఎన్నికల్లో విజయం కోసం అప్పులు చేస్తున్నారు. కొంత మంది అభ్యర్థులు వారికి ఉన్న ఇంటి స్థలా లు, వ్యవసాయ భూములను విక్రయించడం, తనఖా పెట్టి డబ్బులు సమకూర్చుకున్నారు. దీంతో సాధారణ గ్రామాల్లో కూడా సర్పంచ్ అభ్యర్థులకు కనీసం రూ.15లక్షల నుంచి గ్రామంలోని ఓటర్ల సంఖ్యను బట్టి రూ.50 లక్షలకు పైగా ఖర్చు కానుంది.

నాడు సమితులు ఉండేవి

● మండల వ్యవస్థ ఏర్పాటుతో మార్పులు

(ఆంధ్రజ్యోతి, మిర్యాలగూడ టౌన్)

పంచాయతీరాజ్ వ్యవస్థలో చోటుచేసుకున్న మార్పులకు అనుగుణంగా 1980లో మండల వ్యవస్థ ఏర్పాటైంది. అయితే అంతకుముందు జిల్లా పరిషత్, పంచాయతీ సమితి, గ్రామపంచాయతీలు ఉండేవి. ఇక ఉమ్మడి నల్లగొండ జిల్లావ్యాప్తంగా 15 సమితులు ఉండగా, ఒక్కో సమితి పరిధిలో 40 గ్రామపంచాయతీలు ఉండేవి. అప్పట్లో జరిగిన ఎన్నికలు పార్టీల గుర్తులు లేనికారణంగా అభ్యర్థుల పేర్లలోని అక్షరాల క్రమంగా గుర్తులు కేటాయించేవారు.

నాడు ఎన్నికల విధానం ఇలా..

1980కి ముందు ఎన్నికల విధానంలో సాధారణ ఓటరు గ్రామ పంచాయతీ సభ్యుడిని ఎన్నుకుంటే.. సదరు వార్డు సభ్యుడు సర్పంచ్‌ను ఎన్నుకునేవారు. సమితి పరిధిలోని సభ్యులందరూ కలిసి కోఆప్షన్ సభ్యుడిని ఎన్నుకోగా, సర్పంచ్‌లు, కోఆప్షన్ సభ్యులు కలిసి సమితి ప్రెసిడెంట్‌ను ఎన్నుకునేవారు. ఇక జిల్లా పరిషత్ పరిధిలోని సమితి అధ్యక్షులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఎంపీలందరూ కలిసి జడ్పీ అధ్యక్షుడిని ఎన్నుకునేవారు.

హంగామాలు, ఆర్భాటాలు ఉండేవి కావు



1980కి ముందు సమితులు ఉండేవి.మిర్యాలగూడ గ్రామ సర్పంచ్ రాంచంద్రారెడ్డిని సమితి అధ్యక్షుడిగా ఎన్నుకోగా, ఆ స్థానం ఖాళీఅయింది.దీంతో ఇదే గ్రామానికి చెందిన తెడ్ల రాములును తిరిగి సర్పంచ్‌గా ఎన్నుకున్న సంగతి గుర్తుంది. నాడు జరిగిన ఎన్నికలలో హంగామాలు, ఆర్భాటాలు ఉండేవి కాదు.

\- చెరుపల్లి చంద్రమౌళి, (సీనియర్ సిటిజన్, మిర్యాలగూడ)

నాడు వార్డులో.. నేడు సర్పంచ్ అభ్యర్థులుగా..

● నెమ్మానిలో తలపడుతున్న అదే అభ్యర్థులు

(ఆంధ్రజ్యోతి-నార్కట్‌పల్లి)



కర్నాటి వెంకన్న, ఉయ్యాల సైదులు

గ్రామపంచాయతీ ఎన్నికలంటేనే వైవిధ్యాలకు వేదిక. వార్డుస్థానాల్లో అయితే తోటికోడళ్లు, అన్నాదమ్ముళ్లు, తల్లీకుమార్తెలు, బావా బావమరదులు, మామ అల్లుండ్లు, అక్కా చెల్లెళ్లు పోటీ పడుతుంటారు. అదేతరహాలో నల్లగొండ జిల్లా నార్కట్‌పల్లి మం డలంలో నెమ్మాని పంచాయతీ బీసీ జనరల్‌కు రిజర్వు అయ్యింది. కాంగ్రెస్ తరపున కర్నాటి వెంకన్న, బీఆర్‌ఎస్ నుంచి ఉయ్యాల సైదులు రంగంలో ఉన్నారు. ఇందులో విచిత్రమేముందని అనుకుంటున్నారా? వీరిద్దరూ గత పంచాయతీ ఎన్నికల్లో వార్డు సభ్యులుగా 1వ వార్డులో పోటీచేశారు. ఆ ఎన్నికల్లో కేవలం 1 ఓటు మెజార్టీతో కర్నాటి వెంకన్న గెలిచాడు. ఇపుడు అదే ఇద్దరు అభ్యర్థులూ అవే పార్టీల నుంచి సర్పంచ్ స్థానానికి తలపడుతున్నారు. అయితే వీరితో పాటు రూపని వెంకన్న, పైళ్ల నర్సింహ అనే అభ్యర్థులు కూడా పోటీలో ఉన్నారు. ఇదిలాఉండగా 2025లో ఎన్నికలు జరుగుతుండగా ఆ గ్రామంలో 2025 ఓట్లే ఉండటం విశేషం.

జ్యోతిష్యుడి సలహాతో సర్పంచ్ బరిలో దంపతులు

(ఆంధ్రజ్యోతి-బీబీనగర్)



నారగోని మహేశ్‌గౌడ్, శ్రీలత దంపతులు

జీవిత భాగస్వామి తోడుంటేనే విజయం వరిస్తుందని ఓ గురూజీ ఉపదేశంతో భార్యభర్తలు సర్పంచ్ బరిలో నిలిచిన సంఘటన స్థానికంగా చర్చనీయాంశంగా మారింది. యాదాద్రి భువనగిరి జిల్లా బీబీనగర్ గ్రామ పంచాయతీ ఎన్నికల్లో ఈ వింత అందరిని ఆలోచింపజేస్తోంది. బీబీనగర్ పట్టణానికి చెందిన నారగోని మహేశ్‌గౌడ్, నారగోని శ్రీలత దంపతులు ఏ కార్యం తలపెట్టిన తాము అమితంగా ఆరాదించే ఓ జ్యోతిష్యుడు(గురూజీ)ని సంప్రదించి ఆయన సలహాలు, సూచనలు తీసుకుంటుంటారు. కాగా పంచాయతీ ఎన్నికల్లో సర్పంచ్‌గా పోటీలో ఉండాలని నారగోని మహేశ్‌గౌడ్ నిర్ణయించుకుని సలహా, సూచన కొరకు తమకు ఇష్టమైన గురూజీని కలిసి మనసులోని మాటలు చెప్పారు. దాంతో నీ ప్రతి కార్యం విజయం వెనుక నీ భార్య తోడుందని సర్పంచ్ ఎన్నికలో కూడా గెలుపొందాలంటే జీవిత భాగస్వామి తోడుంటేనే విజయం వరిస్తుందని గురూజీ మహేశ్‌గౌడ్‌కు ఉపదేశం ఇచ్చాడు. దాంతో మహేశ్‌గౌడ్ తన భార్య శ్రీలతతో కలిసి సర్పంచ్ స్థానానికి నామినేషన్లు దాఖలు చేశారు. అప్పుడు అందరు నామినేషన్ల ఉపసంహరణ రోజు నాటికి ఎవరో ఒక్కరు పోటీలో ఉంటారని భావించారు. అయితే శనివారం నామినేషన్ ఉపసంహరణ చివరిరోజు దంపతులు తమ నామినేషన్లు ఉపసంహరించుకోకపోవడంతో పోటీలో నిలవడం అనివార్యమైంది. బ్యాలెట్ నమూనా పేపరులో వీరి పేర్లతో పాటు మహేశ్‌గౌడ్‌కు ఉంగరం గుర్తు, ఆయన భార్య శీలతకు కత్తెర గుర్తును కేటాయించడం చూసి బరిలో నిలిచిన ఇతర అభ్యర్థులు నేతలు ఆశ్చర్యపోవడం వారి వతైంది. ఆరా తీస్తే ఓ గురూజీ సూచన మేరకు ఇద్దర ఊ సర్పంచ్ బరిలో నిలిచినట్లు తెలుసుకుని ఆశ్చర్యానికి గురయ్యారు. దంపతులలో భర్త నారగోని మహేశ్‌గౌడ్ మాత్రమే తన ఉంగరం గుర్తుపై ఓటు వేయాలని ప్రచారం కొనసాగిస్తున్నారు.

మద్యానికి, గిఫ్ట్‌లకు మా ఓటును విక్రయించం

(ఆంధ్రజ్యోతి-బొమ్మలరామారం)



జలాల్‌పూర్ గ్రామంలో ఇంటికి బోర్డు ఏర్పాటు చేసిన వరలక్ష్మి

గ్రామపంచాయతీ ఎన్నికల్లో భాగంగా యాదాద్రిభువనగిరి జిల్లా బొమ్మలరామారం మండలంలో ఓటును విక్రయించబోమని నాలుగు కుటుంబాలు బోర్డును పెట్టాయి. మొదటి విడతలో జరుగుతున్న జలాల్‌పూర్ గ్రామంలో ఓటు కోసం ఎవరూ రావొద్దని, మా ఓటును అమ్ముకోమంటూ ఇంటికి బోర్డులను ఏర్పాటు చేసుకున్నారు. మండల కేంద్రంలో రెండు రోజుల క్రితం నిర్వహించిన ఓటు వినియోగంపై నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో కలెక్టర్ హనుమంతరావు మాటలకు ఓటు విలువ తెలుసుకుని మనలాంటి వారితోనే మార్పు రావాలనే ఉద్దేశ్యంతో తన ఇంటికి బోర్డు ఏర్పాటు చేసుకున్నట్లు వరలక్ష్మి తెలిపారు. మద్యానికి, గిఫ్ట్‌లకు, డబ్బులకు ఓటును అమ్ముకుంటే గ్రామం అభివృద్ధి చెందదని, స్వచ్ఛందంగా తాము ఓటు వేస్తామని ఆమె తెలిపారు.

వలస కూలీకి కాన్పు చేసిన 108 సిబ్బంది



108 వాహనంలో ప్రసవించిన ఆడశిశువుతో సిబ్బంది

తుర్కపల్లి, డిసెంబరు 7 (ఆంధ్రజ్యోతి): యాదాద్రిభువనగిరి జిల్లా తుర్కపల్లి మండలంలో 108 వాహనంలో వలస కూలీకి సిబ్బంది కాన్పు చేశారు. వివరాలు ఇలా ఉన్నాయి. చిన్నలక్ష్మాపూర్ గ్రామంలోని పొట్టిమ త్రితండాలో ఒడిషా చెందిన వలస కూలీ రాజకుమారి(35) ఆమె భర్త అజయ్‌లు ఇటుకబట్టీల వద్ద కూలి పనిచేస్తూ జీవనం సాగిస్తున్నారు. గర్భవతి అయిన రాజకుమారికి ఆదివారం మధ్యాహ్నం నొప్పులు రావడంతో 108 వాహన సిబ్బందికి సమాచారమిచ్చారు. వెంటనే వాహన సిబ్బంది హుటాహుటిన సంఘటనా స్థలానికి చేరుకున్నారు. ఆసుపత్రికి తీసుకెళ్లడానికి ప్రయత్నిస్తుండగా పురిటినొప్పులు ఎక్కువ కావడంతో ఇంటి వద్దే ప్రసవం చేశారు. రాజకుమారికి ఇది మూడో కాన్పు కాగా ఆడ శిశువుకు జన్మనిచ్చింది. ప్రసవానంతరం తల్లీబిడ్డలను భువనగిరిలోని జిల్లా కేంద్ర ఆసుపత్రికి తరలించారు. సకాలంలో స్పందించి ప్రసవం చేసిన సిబ్బంది బీ శశికిరణ్, రాకేశ్‌ను పలువురు అభినందించారు.

ఏకగ్రీవాలు.. అయితే మాకేంటి?

సంగ్రామం

● ఓటర్ల లిస్టు ప్రకారం డబ్బు అందాల్సిందేనంటున్న ఓటర్లు

● ఏకగ్రీవ ప్రాంతాల్లో డబ్బు, మందు, విందు లేని సందడి



(ఆంధ్రజ్యోతి-కోదాడ)

పంచాయతీ ఎన్నికలకు సంబంధించి మొదటి, రెండో విడతలో ఉపసంహరణ పూర్తయి ప్రచారం ప్రారంభం కాగా మూడో విడత నామినేషన్ల ఘట్టం పూర్తయ్యింది. ఇదిలా ఉండగా మొదటి రెండు విడతల్లో కొన్ని పంచాయతీలు ఏకగ్రీవాలయ్యాయి. పోటీ ఉన్న చోట సర్పంచ్, వార్డు అభ్యర్థులు ఓటర్లను ప్రసన్నం చేసుకునేందుకు అంతులేని హామీలతో పాటు, సాయంత్రం మందు, విందులతో పాటు, మహిళలకు చీర, సారెలను అందజేస్తున్నారు. అంతేకాక ఓటుకు రూ.2 వేలు ఇస్తామని హామీ ఇస్తుండటంతో గ్రామాల్లో సందడి వాతావరణం నెలకొంది. ఇప్పటికే వరి కోతలు పూర్తికావటంతో అందరు ఎన్నికలపై దృష్టి గ్రామాల్లో ఎన్నికల(సంక్రాంతి) సంబురాలు కనిపిస్తున్నాయి. మరో పక్క పోటీలో ఉన్న గ్రామాల్లో కొందరు యువత విజయంపై బెట్టింగ్‌లు వేస్తున్నారు.

సందడి లేని పంచాయతీలు

ఏకగ్రీవం అయిన పంచాయతీల్లో ఎన్నికల వాతావరణం కనిపించటం లేదు. దీంతో ఆయా గ్రామాల్లోని ఓటర్లలో నిరుత్సాహం కనిపిస్తోంది. మందు, విందు, డబ్బులు అందలేదని ఓటర్లలో ఆనందం లేదు. దీంతో పోటీ జరుగుతున్న గ్రామాలలో మాదిరి ఏకగ్రీవం అయినా కూడా మందు, విందు, డబ్బులు అందాల్సిందేనని ఓటర్లు అంటున్నారు. లేదంటే ఊరుకునేదే లేదంటున్నారు. ఫలితంగా నియోజకవర్గంలో 600 ఓట్లు ఉన్న ఓ గ్రామంలో ఏకగ్రీవం అయిన సర్పంచి పంచాయతీ అభివృద్ధికి కొరకు రూ.12లక్షలు ఇచ్చారు. వరకు బాగానే ఏకగ్రీవం కోసం ప్రయత్నించిన నాయకులను ఓటర్లు మీరు సర్పంచి అయిన వ్యక్తి నుంచి ఏంఆశించారో తెలియదు. మాకు మాత్రం పోటీ ఉన్న గ్రామాల్లో మాదిరి ఇద్దరు అభ్యర్థుల నుంచి రూ.2వేల చొప్పున నాలుగు వేలు వస్తున్నాయి. అదేవిధంగా ఎన్నికైన సర్పంచి నుంచి రూ.4వేలు, మందు బాటిల్, విందుకు మాసం, చీర, సారె ఇప్పిస్తారా లేదా అన్ని ప్రశ్నిస్తున్నారు. దీంతో వెంకి పెళ్లి సుబ్బిచావుకు వచ్చినట్లు ఉందని మధ్యవర్తుల నాయకులు అవాక్కు అవుతున్నారు.

ఆనందం లేదు

కోర్టులో ఓడిన వారు ఏడిస్తే, గెలిచిన వారు ఇంటికి వచ్చి ఏడ్చిన మాదిరి తమ పరిస్థితి ఉందని ఏకగ్రీవాల్లో సర్పంచ్‌లుగా ఎన్నికైన అభ్యర్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఏకగ్రీవం చేస్తాం గ్రామాభివృద్ధికి కొంత మొత్తం ఇవ్వాలని పెద్ద మనుషులు సూచించటంతో తాము అనుకున్న ప్రకారం నగదు ఇచ్చామని, ఎన్నికయ్యాక ఓటర్లు నగదు, మందు, విందులు చేయాలని అంటుండటంతో ఏంచేయాలో దిక్కుతోచని స్థితి ఉందంటున్నారు. భార్య, పిల్లలు పోటీ చేయవద్దని చెప్పినా, కొందరు రెచ్చగొట్టడంతో ఎన్నికల్లో పోటీ బరిలో ఉన్నా, తీరా ఏకగ్రీవంతో డబ్బు భారం ఉండదులే అనుకుంటే, మరో రూ.20లక్షలు? పెట్టాల్సి వస్తుందని, బుద్ధి ఉండి ఎన్నికలలో పోటీ చేయవద్దని బావురమంటున్నారు.

సర్పంచి గారు అనిపించుకోవటం కోసం రూ.40లక్షలు

నా చిన్నతనం నుంచి సర్పంచి గారు అనిపించుకోవాలనేది కోరిక. అందుకు సమయం వచ్చింది. రిజర్వేషన్ల ప్రకారం మాకు అవకాశం వచ్చింది. కాకపోతే మహిళ రిజర్వేషన్ అయింది. ఫర్వాలేదు సర్పంచి గారి భర్త అనిపిలుస్తారు అదే చాలు. దీని కోసం గత కొన్నేళ్లుగా గ్రామంలో మంచీ, చెడు జరిగిన ప్రతీ ఇంటికి నావంతుగా క్వింటా బియ్యం, ఖర్చుల కింద రూ.5వేలు, పెళ్లికి సంబంధించిన సామాన్లు అందించేవాడిని. అంతేకాక ఎవరికైనా జబ్బు చేస్తే కోదాడ లేదంటే దూర ప్రాంతాలకు వెళ్లి చూపించుకుంటే, రూ.10 వేల నుంచి రూ.20 వేల వరకు అందించేవాడిని.

ఐదేళ్లలో సుమారు రూ.20లక్షలు ఖర్చు చేశా. ఇప్పుడు ఏకగ్రీవం చేసినందుకు మరో రూ.20లక్షలు అంద జేస్తున్నా. ఇంత కన్న సంతోషం, ఆనందం మరోకటి నాకు లేదు అన్న సంతోషంలో ఉన్నారు నూతనంగా ఎన్నికైన మహిళ సర్పంచి భర్త.


పోటీ కోసం రెండు ఎకరాలు విక్రయించిన అభ్యర్థి

జిల్లాలోని ఓ గ్రామం జనరల్ కేటగిరి కేటాయించారు. కాగా జనరల్ కేటగిరిలో పోటీ చేసేందుకు రిజర్వేషన్ అభ్యర్థి రెండు ఎకరాల భూమిని రూ.50లక్షలకు విక్రయించి బరిలో నిలిచారు. ఇప్పటికే తల్లి దండ్రులు, భార్యపిల్లలు భూమి విక్రయించవద్దని, ఎన్నికలు వద్దని చెప్పినా బరిలో నిలిచిన అభ్యర్థి వినలేదని, ఫలితాలు వచ్చాక అనుకూలంగా లేకపోతే ఇంట్లో పరిస్థితి ఏంటో అర్థం కావటం లేదని పక్కంటి వాసులు పేర్కొంటున్నారు. ప్రతీ గ్రామంలో సర్పంచిగా ఎన్నిక అవుదామనుకున్న ఆశావహులు అప్పులు తెచ్చి మరీ బరిలో నిలిచారని, డామిట్ కథ అడ్డం తిరిగితే పరిస్థితి ఏంటీ, అప్పులు తెచ్చి పోటీ చేసిన వారి కుటుంబాలు రోడ్డున పడటం ఖాయమేగా అంటున్నారు.

ఉపసర్పంచ్ పదవీ కీలకమే

● పలు పంచాయతీల్లో ఆ పదవికి డిమాండ్

● మహిళా సర్పంచ్‌లు ఉన్న చోట మరింత పోటీ



(ఆంధ్రజ్యోతి-మోత్కూరు)

గ్రామపంచాయతీల్లో సర్పంచ్ తర్వాత ఉపసర్పంచ్ పదవీ కీలకమైనదే. ఇవి పార్టీ రహిత ఎన్నికలే అయినా... పంచాయతీ ఎన్నికలను ప్రతిష్టాత్మకంగా తీసుకుంటున్న పార్టీలు సర్పంచ్ స్థానాన్ని గెలుచుకున్నంత మాత్రాన ప్రయోజనం ఉండదని, ఉపసర్పంచ్ పదవిని కూడా దక్కించుకుంటే తమకు తిరుగుండదని భావిస్తున్నాయి. ఉపసర్పంచ్ స్థానాన్ని దక్కించుకునేందుకు వ్యూహాత్మకంగా పావులు కదుపుతున్నారు. సర్పంచ్ స్థానాన్ని గెలుచుకోలేనప్పుడు ఉపసర్పంచ్ స్థానాన్ని దక్కించుకున్నా సర్పంచ్ దూకుడుకు కళ్లెం వేయవచ్చని, సర్పంచ్ స్థానాన్ని గెలువలేమనుకున్న చోట ఆ పదవిపై ఫోకస్ పెడుతున్నారు. సర్పంచ్‌తో పాటు ఉపసర్పంచ్‌కు జాయింట్‌చెక్‌పవర్ ఉండటంతో పంచాయతీ ఎన్నికల్లో ఉపసర్పంచ్ పదవికి డిమాండ్ ఏర్పడింది. వార్డుసభ్యులు ఉపసర్పంచ్‌ను ఎన్నుకోనున్నందున ఆ పదవిని ఆశిస్తున్న వార్డుసభ్యులు తీవ్రంగా పోటీ పడుతున్నారు.

వ్యూహాత్మకంగా అడుగులు

ఎన్నికల్లో రిజరేషన్లు అనుకూలించని చోట నాయకులు తమ వ్యూహాన్ని మార్చుకుంటున్నారు. సర్పంచ్‌గా పోటీ చేయాలని భావించిన కొందరు నాయకులకు రిజర్వేషన్లు అనుకూలించకపోవడంతో ఉపసర్పంచ్ పదవిపై కన్నేశారు. వారికి రిజర్వేషన్ అనుకూలించిన వార్డులో వార్డు సభ్యుడిగా పోటీకి దిగుతున్నారు. సర్పంచ్ కాకపోయినా చెక్‌పవర్ ఉన్న ఉపసర్పంచ్ పదవినైనా దక్కించుకుని ఊరిని ఏలుదామని వ్యూహరచన చేస్తున్నారు. సర్పంచ్‌కు పోటీ చేయాలనుకుని ఇంత కాలం పార్టీ కోసమో, ప్రజల కోసమో పదో, పాతికో ఖర్చు చేసిన నాయకులు రిజర్వేషన్లు కలిసిరాకపోవడంతో ఉపసర్పంచ్ పదవినైనా గెలుచుకోవాలని తాపత్రయపడుతున్నారు.ఇది సర్పంచ్‌లకు తలనొప్పిగా మారింది. ఏ అభివృద్ధి పనులు జరిగినా చెక్‌పై సర్పంచ్‌తో పాటు ఉపసర్పంచ్ ఖచ్చితంగా సంతకం పెట్టాలి. సంతకం చేయకపోతే బిల్లు పాస్ అయ్యే అవకాశాలు చాలా తక్కువ. ఉన్నతాధికారులకు ఫిర్యాదులు ఎక్కువగా వెళ్లే ప్రమాదముంటుంది. పంచాయతీ వరకు సర్పంచ్‌తో సమానంగా ఉపసర్పంచ్‌కు ప్రోటోకాల్ ఉంటున్నందున ఉపసర్పంచ్ పదవిని దక్కించుకోవడానికి శతవిధాలా ప్రయత్నిస్తున్నారు. ఉపసర్పంచ్ అ య్యేందుకు మద్దతిచ్చే వార్డు అభ్యర్థులను గెలిపించుకునేందుకు కొంతడబ్బు సర్దుబాటు చే యడానికి కూడా వెనుకాడటం లేదంటున్నారు.

ఉప సర్పంచ్ అధికారాలు

సర్పంచ్‌తో పాటు ఉపసర్పంచ్‌కు కొన్ని అధికారాలు, బాధ్యతలు ఉన్నాయి. ఉపసర్పంచ్ గ్రామపంచాయతీ సమావేశాల్లో పాల్గొనడం, సర్పంచ్‌కు సహాయకారిగా ఉండటంతో పాటు సర్పంచ్ లేనప్పుడు సమావేశానికి ఉపసర్పంచే అధ్యక్షత వహిస్తారు. ఏదేని కారణం చేత సర్పంచ్ అందుబాటులో లేనప్పుడు, అవినీతి ఆరోపణలతో సర్పంచ్‌ను అధికారులు సస్పెండ్ చేసినప్పుడు ఉపసర్పంచే సర్పంచ్ బాధ్యతలు చేపడతారు. పంచాయతీ అభివృద్ధి కార్యక్రమాలు సజావుగా సాగేలా చూడటం, రోడ్లు, మురికి కాల్వలు నిర్మాణం, నిర్వహణ లాంటి ప్రజాపనులు సక్రమంగా జరిగేలా పర్యవేక్షిస్తారు. గ్రామాభివృద్ధికి సంబంధించిన నిర్ణయాలు తీసుకోవడంలో కీలకపాత్ర పోషిస్తారు.


మహిళా సర్పంచ్ స్థానాల్లో ఆధిపత్యం కోసం

పంచాయతీల్లో 50శాతం సర్పంచ్ స్థానాలు మహిళలకు కేటాయించారు. మహిళా సర్పంచ్‌లు ఉన్న పంచాయతీల్లో ఉపసర్పంచ్‌గా గెలిస్తే తామే చక్రం తిప్పవచ్చనే ఉద్దేశంతో పలుకుబడి కలిగిన నేతలు, సర్పంచ్ స్థానంపై కన్నేసిన నాయకులు వార్డుసభ్యులుగా బరిలోకి దిగుతున్నారు.తమతో కలిసివచ్చే వార్డుసభ్యుల గెలుపు కోసం దోహదపడుతున్నారు. ఉపసర్పంచ్ పదవికి తనకు పోటీ వస్తారన్న వారిని లోపాయికారిగా ఓడించే ప్రయత్నాలు జరుగుతాయి.

ఉపసర్పంచ్ ఎన్నిక ఇలా...

పంచాయతీ సర్పంచ్, వార్డుసభ్యులు ఏకగ్రీవంగా ఎన్నికైన చోట వెంటనే ఉపసర్పంచ్‌ను ఎన్నుకుంటారు. ఎన్నికలు జరుగుతున్న పంచాయతీల్లో పోలింగ్ ముగిసి, ఓట్లు లెక్కించి ఫలితాలు ప్రకటించిన వెంటనే ఉపసర్పంచ్ ఎన్నిక నిర్వహిస్తారు. ఉపసర్పంచ్‌గా పోటీ చేసేవారు ముందుగా నామినేషన్లు దాఖలు చేయడం, వారిని వార్డుసభ్యులు బలపర్చడం వంటి తతంగం అయినవెంటనే ఎన్నిక నిర్వహిస్తారు. వార్డుసభ్యులు చేతులెత్తడం ద్వారా ఉపసర్పంచ్‌ను ఎన్నుకుంటారు. ఎవరికి ఎక్కువమంది చేతులు ఎత్తితే ఆ అభ్యర్థే గెలిచినట్లు ప్రకటిస్తారు. ఒకవేళ పోటీలో ఇద్దరికి సమానంగా ఓట్లు వస్తే టాస్ ద్వారా నిర్ణయిస్తారు.

ఎడమకాల్వ ఆయకట్టుకు యాసంగి సాగు నీటి విడుదల



నాగార్జునసాగర్, డిసెంబరు 7 (ఆంధ్రజ్యోతి) : నాగార్జునసాగర్ ప్రాజెక్టుకు పరిధిలో ఎడమ కాల్వ ఆయకట్టుకు యాసంగి(రబీ సీజన్)కు సాగునీటి అవసరాలకు నీటి విడుదల చేయాలని ఎన్‌ఎస్పీ ఉన్నతాధికారులు నిర్ణయించారు. ఈ నీటి విడుదలను ఈ నెల 7వ తేదీ ఆదివారం నుంచి వచ్చే ఏడాది ఏప్రిల్ 7వ తేదీ వరకు చేయాలని అధికారులు ప్రణాళికలు తయారుచేశారు. మొత్తం 120 రోజుల పాటు ఆన్ అండ్ ఆఫ్(వారబందీ) పద్ధతిలో ఏడు విడతల్లో నీటి విడుదల చేపట్టనున్నట్లు అధికారులు తెలిపారు. మొదటి విడతలో నెల రోజుల పాటు నిరంతరాయంగా నీటి విడుదల చేస్తామని అధికారులు పేర్కొన్నారు. ఆ తర్వాత మిగిలిన ఆరు విడతల్లో తొమ్మిది రోజులు నీటి విడుదల చేసి ఆరు రోజులు నిలిపివేయనున్నట్లు ఎన్‌ఎస్పీ అధికారులు వెల్లడించారు. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో ఎడమకాల్వ ఆయకట్టులో ఉన్న 3.60 లక్షల ఎకరాల్లో వరి సాగు చేస్తున్నట్లు అధికారులు తెలిపారు. ఆయకట్టు రైతులు నార్లు పోసుకుని దుక్కులు దున్ని దమ్ము చేసుకోవాలని అధికారులు సూచించారు. నల్లగొండ జిల్లాలో మొదటి విడతలో 27 రోజుల పాటు, సూర్యాపేట జిల్లాలో 30 రోజులు నీటి విడుదల ఉంటుందని అధికారులు తెలిపారు. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో యాసంగి సాగుకు వారబందీలో సాగు నీటి విడుదల కొనసాగుతుందని ఎన్‌ఎస్పీ అధికారులు తెలిపారు. రైతులు తమకు అనుగుణంగా నార్లు పోసుకొని సాగుకు సన్నద్ధంగ కావాలని అధికారులు సూచించారు.

● నల్లగొండ జిల్లాలో వారబందీలో సాగు నీటి విడుదల ఇలా

మొదటి విడత:ఈ నెల 7వ తేదీ నుంచి జనవరి 2వ తేదీ వరకు
రెండవ విడత:జనవరి 9వ తేదీనుంచి 17వ తేదీ వరకు
మూడవ విడత:జనవరి 24వ తేదీ నుంచి ఫిబ్రవరి 1వ తేదీ వరకు
నాల్గవ విడత:ఫిబ్రవరి 8వ తేదీనుంచి 16వ తేదీ వరకు
ఐదవ విడత:ఫిబ్రవరి 23వ తేదీ నుంచి మార్చి 3వ తేదీ వరకు
ఆరవ విడత:మార్చి 10వ తేదీ నుంచి 18వతేదీ వరకు
ఏడవ విడత:మార్చి 25వ తేదీ నుంచి ఏప్రెల్ 2వ తేదీ వరకు

సూర్యాపేటజిల్లాలో

మొదటి విడత: ఈనెల 7వ తేదీ నుంచి జనవరి 7వ తేదీ వరకు
రెండవ విడత:జనవరి 14వ తేదీనుంచి 22వ తేదీ వరకు
టజనవరి 29వ తేదీ నుంచి ఫిబ్రవరి 6వ తేదీవరకు
నాల్గవ విడత:ఫిబ్రవరి 13వ తేదీ నుంచి 21వ తేదీవరకు
ఐదవ విడత:మార్చి 1వ తేదీ నుంచి 8వ తేదీవరకు
ఆరవ విడత:మార్చి 15వ తేదీ నుంచి 23వ తేదీవరకు
ఏడవ విడత:మార్చి 30వ తేదీ నుంచి ఏప్రెల్ 7వ తేదీ వరకు

చిరుత సంచారంతో కలకలం

మునుగోడు, డిసెంబరు 7 (ఆంధ్రజ్యోతి): నల్లగొండ జిల్లా మునుగోడు మండలం చొల్లేడు గ్రామ శివారులోని పత్తిచేనులో చిరుత సంచరించడం కలకలంరేపుతోంది. గ్రామానికి చెందిన రైతు ముడిగ మల్లయ్య పత్తి చేనులో పత్తి తీస్తున్న కూలీలకు ఆదివారం చిరుత కనిపించింది. అనారోగ్యంతో మృతి చెందిన గొర్రెపిల్లను తింటుండగా చూసిన కూలీలు తీవ్ర భయాందోళనకు గురయ్యారు. కేకలు పెట్టుతూ పరుగెత్తుకుంటూ గ్రామానికి చేరుకున్నారు. ఈ విషయంపై అటవీశాఖ అధికారులకు గ్రామస్థులు సమాచారమిచ్చారు. అధికారుల ఆదేశాల మేరకు అటవీ శాఖ సిబ్బంది గ్రామంలో పలువురు రైతులతో కలిసి పర్యటించారు. చిరుత కనిపించిన పత్తి చేనుతో పాటు పరిసర ప్రాంతాలను పరిశీలించారు. చిరుత నా లేక మరే ఏ జంతువు అనేది నిర్ధారణ కోసం విచారణ జరుపుతున్నామని అధికారులు తెలిపారు. కాగా ఇదే ప్రాంతంలోని ముడిగ బిక్షం అనే రైతుకు చెందిన పత్తి చేనులో రెండు వారాల క్రితం పత్తి తీస్తున్న కూలీలకు చిరుత కనిపించింది. పక్కన బత్తాయి తోటలోంచి పడావుగా ఉండి ఆవరించిన గడ్డి మడుల్లో ఒక్కసారిగా పరుగులు పెడుతూ కనిపించిన చిరుతను చూసి భయాందోళనకు గురైన కూలీలు పరుగెత్తుకుంటూ గ్రామం చేరుకున్నారు. కొందరు ధైర్యంతో చాకచక్యంగా తమ మొబైల్‌లో వీడియో తీశారు. చిరుత పరుగెత్తుతున్న దృశ్యాలు స్థానికంగా వైరల్‌అయ్యాయి. గతంలో కనిపించిన ప్రాంతంలోనే మళ్లీ కనిపించటంతో రైతులు, పత్తి తీసేందుకు వచ్చే కూలీలతో పాటు ఇతరవర్గాల ప్రజలు తీవ్ర భయాందోళన చెందుతున్నారు. పరిసర గ్రామాల రైతులు, కూలీలు అప్రమత్తంగా ఉండాలని గ్రామానికి వచ్చిన అటవీశాఖ సిబ్బంది సూచించి తిరిగి వెళ్లారు. చిరుత సంచారం విషయాన్ని అటవీ శాఖ అధికారుల దృష్టికి తీసుకెళ్లినప్పటికీ కేవలం సిబ్బందినే పంపి పట్టించుకోకుండా ఉండటంపై పలువురు విమర్శలు చేస్తున్నారు.

అక్రమంగా తరలిస్తున్న మద్యం స్వాధీనం

మోత్కూరు, డిసెంబరు 7 (ఆంధ్రజ్యోతి): అక్రమంగా తరలిస్తున్న మద్యాన్ని ఎస్‌వోటీ పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. యాదాద్రిభువనగిరి జిల్లా మోత్కూరు నుంచి ప్రభాకర్ 96ఐబీ క్వాటర్ బాటిళ్ల మద్యాన్ని ద్విచక్రవాహనంపై రహీంఖాన్‌పేటకు తరలిస్తుండగా ఆదివారం ఎస్‌వోటీ పోలీసులు దాడి చేసి పట్టుకున్నారు. అతడిపై కేసు నమోదు చేసి, మద్యం బాటిళ్లతో పాటు ద్విచక్రవాహనాన్ని సీజ్ చేసి స్థానిక పోలీసులకు అప్పగించినట్లు సమాచారం.

గడ్డివాములు దగ్ధం

కోదాడ రూరల్, డిసెంబరు 7(ఆంధ్రజ్యోతి) : సూర్యాపేట జిల్లా కోదాడ మండలం కూచిపూడి గ్రామంలో ఆదివారం ఉదయం జరిగిన అగ్నిప్రమాదంలో నాలుగు గడ్డివాములు దగ్ధమయ్యాయి. రూ.2 లక్షల ఆస్తినష్టం జరిగినట్లు గ్రామస్థులు తెలిపారు. గ్రామంలో పెద్దఎత్తున బాణాసంచా కాల్చడంతో నిప్పురవ్వలు ఎగసిపడి గడ్డివాములపై పడడంతో ఈ ప్రమాదం జరిగిందన్నారు. మెట్టు శ్రీనివాసరావు, రామిశెట్టి మొగిలి, పసుపులేటి శ్రీనివాసరావు, శెట్టి గోవిందరావులకు చెందిన గడ్డివాములు దగ్ధమయ్యాయన్నారు. వెంటనే సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది మంటలు ఆర్పడంతో పెద్దప్రమాదం తప్పిందని గ్రామస్థులు అన్నారు.

గుర్తుతెలియని వాహనం ఢీకొని హోంగార్డు మృతి



వెంకటేష్‌గౌడ్(ఫైల్)

చిట్యాలరూరల్, డిసెంబరు 7 (ఆంధ్రజ్యోతి): జాతీయ రహదారిపై ద్విచక్రవాహనంపై వెళ్తున్న హోంగార్డును గుర్తుతెలియని వాహనం ఢీకొనడంతో మృతి చెందాడు. ఈ సంఘటన నల్లగొండ జిల్లా చిట్యాల మండలం గుండ్రాంపల్లి శివారులో ఆదివారం రాత్రి జరిగింది. యాదాద్రిభువనగిరి జిల్లా చౌటుప్పల్ మండలం అంకిరెడ్డిగూడెం గ్రామానికి చెందిన సుర్వి వెంకటేష్‌గౌడ్(45) అదే జిల్లాల్లో సంస్థాన్‌నారాయణపురం పోలీస్‌స్టేషన్‌లో కొన్నాళ్లుగా హోంగార్డుగా విధులు నిర్వహిస్తున్నాడు. వ్యక్తిగత పనుల మీద నల్లగొండకు ద్విచక్రవాహనంపై వచ్చి వెళ్తున్నాడు. చిట్యాల మండలంలోని గుండ్రాంపల్లి శివారులో డబుల్ బెడ్‌రూం ఇండ్ల సమీపంలోని యూటర్న్ ప్రాంతంలోకి చేరుకోగానే గుర్తుతెలియని వాహనం ఢీకొట్టింది. ఈ ఘటనలో వెంకటేష్‌గౌడ్ తలకు తీవ్రగాయాలై రక్తస్రావమై అక్కడికక్కడే మృతి చెందాడు. ప్రమాద విషయంపై చిట్యాల పోలీసులను సంప్రదించగా తమకు ఫిర్యాదు అందలేదని పేర్కొన్నారు.

అత్తింటి వేధింపులు తాళలేక ఆత్మహత్య

మాడ్గులపల్లి, డిసెంబరు 7 (ఆంధ్రజ్యోతి) : అత్తింటి వేధింపులు తాళలేక కోడలు ఆత్మహత్య చేసుకుంది. ఈ సంఘటన నల్లగొండ జిల్లా మాడ్గులపల్లి మండలం చెరువుపల్లి గ్రామంలో శనివారం జరిగింది. ఎస్‌ఐ కృష్ణయ్య తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని చెరువుపల్లి గ్రామానికి చెందిన తెనాలి శేఖర్‌రెడ్డి హైద్రాబాద్‌కు చెందిన తెనాలి పూజిత అలియాస్ శిరీష(24) రెండు నెలల క్రితం కులాంతర వివాహం చేసుకుని గ్రామంలో నివసిస్తున్నారు. భర్త శేఖర్‌రెడ్డి తరుచూ అనారోగ్యానికి గురికావడం, కిడ్నీ సమస్యతో బాధపడుతూ ఆసుపత్రిలో ఆపరేషన్ చేయించుకున్నాడు. భర్తకు అన్నిసేవలు దగ్గరుండి చూసుకుంటున్న శిరీష శనివారం మధ్యాహ్నం సమయంలో భర్త కాలకృత్యాలు చేసుకుంటున్న సమయంలో అత్త నీలమ్మ జోక్యం చేసుకొని శిరీషతో గొడవ పడింది. అదే సమయంలో భర్త శేఖర్‌రెడ్డి తల్లికి వత్తాసు పలికాడు. ఇటు భర్త, అటు అత్త నీలమ్మ ఇద్దరు దుర్భాషలాడారు. ఇంత ఓర్పుగా భర్తను అన్నివిధాలా చూసుకుంటున్న తనపై దుర్భాషలాడటంతో చేసేదేమి లేక కుటుంబసభ్యులకు ఫోన్ చేసి చనిపోతున్నానని చెప్పి ఫోన్ కట్ చేసింది. శనివారం ఇంట్లో ఉన్న క్రిమిసంహారక మందు తాగింది. గమనించిన కుటుంబసభ్యులు వెంటనే నల్లగొండలోని ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు. ఆసుపత్రిలో చికిత్స పొందుతూ శనివారం రాత్రి మృతి చెందింది. తన కుమార్తె మృతికి కారణమైన వారిపై చర్యలు తీసుకోవాలని కుటుంబసభ్యులు పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు ఎస్‌ఐ తెలిపారు. శిరీష సోదరుడు ప్రశాంత్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని భర్త శేఖర్‌రెడ్డి, అత్త నీలమ్మపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ కృష్ణయ్య తెలిపారు. మృతదేహాన్ని నల్లగొండ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి పోస్టుమార్టం అనంతరం కుటుంబసభ్యులకు అప్పగించినట్లు ఎస్‌ఐ తెలిపారు.

మరమ్మతులు కావు.. నీళ్లు పారవు

● ఆనవాళ్లు కోల్పోతున్న మైనర్ కాల్వలు ● కాల్వల్లో పెరుగుతున్న కంపచెట్లు ● చివరి భూములకు నీరందని పరిస్థితి



డి.19 పరిధిలో మొసంగి వద్ద కంపచెట్లతో నిండిన మైనర్ కాల్వ

గుర్రంపోడు, డిసెంబరు 7(ఆంధ్రజ్యోతి): నల్లగొండ జిల్లా గుర్రంపోడు మండలంలో ఏఎమ్మార్పీ మైనర్ కాల్వలు దశాబ్దాలుగా మరమ్మతులకు నోచుకోవడం లేదు. దీంతో కాల్వలు ఆనవాళ్లు కోల్పోతున్నాయి. వానాకాలం సీజన్‌లో ఏఎమ్మార్పీ కాల్వల నీటికితోడు వర్షపునీరు కుంటలు, చెరువులు అలుగు పోయడంతో నీటి సమస్య లేకుండా గడిచింది. యాసంగి సీజన్‌లో ఆయకట్టులో పూర్తిగా కాల్వల నీటిపైనే ఆధారపడాల్సి ఉండడం, వారబంధి విధానం, కంపచెట్లతో మూసుకుపోయిన కాల్వలతో నీరు చివరకు చేరని పరిస్థితి ఏర్పడింది. గుర్రంపోడు మండలంలో డిస్ట్రిబ్యూటరీ 16 నుంచి డి.25 వరకు సుమారు 40 కిలోమీటర్ల పొడవునా 40వేల ఎకరాల ఆయకట్టు ఏఎమ్మార్పీ పరిధిలో ఉంది. గత ఏడాది గుర్రంపోడు మండలంలో 220 కిలోమీటర్ల పొడవునా మేజర్ కాల్వలకు కంపచెట్లు, పూడికలు తొలగించారు. దీంతో కాల్వల చివరి వరకు నీరు చేరుతున్న మేజర్ కాల్వలకు అనుసంధానంగా 250 కిలోమీటర్ల మేర మైనర్ కాల్వలు మరమ్మతులకు నోచుకోలేదు. దీంతో చివరి పొలాలకు నీరు చేరని పరిస్థితి ఏర్పడింది. ప్రధానంగా గుర్రంపోడు మండలంలో చేపూరు, మొసంగి, కొప్పోలు, కొతలాపురం గ్రామాల పరిధిలో నల్లరేగడి భూముల్లో కాల్వలు పూడుకుపోయి ఆనవాళ్లు కోల్పోతున్నాయి. మొసంగి పరిధిలో కొన్ని మేజర్ కాల్వల్లో పెరిగిన కంపచెట్లు తొలగించలేదు.

దెబ్బతిన్న తూములు

మైనర్ కాల్వలపై 2004లో నిర్మించిన తూములు చాలా చోట్ల దెబ్బతిన్నాయి. రైతులకు మైనర్ కాలువలకు నీరు మళ్లించే క్రమంలో జేసీబీలతో బండరాళ్లు అడ్డుగా వేయడం, తూముల వద్ద గుంతలు తీయడంతో చాలా చోట్ల తూములు ధ్వంసమయ్యాయి. మైనర్ కాల్వలకు రైతులు అడ్డంగా సొంతంగా కాల్వలు తీసి నీటిని మళ్లించుకోవడం వల్ల కిందికి నీరు చేరడంలేదు. మండలంలో మొదట్లో పంట కాల్వలు తవ్వినా ఇవి ఎక్కడా మచ్చుకు కూడా కనిపించడంలేదు. రైతులు ఏనాడో వాటిని తమ భూముల్లో కలిపేసుకొని దున్నుకున్నారు.

కాల్వలకు మరమ్మతులు చేపట్టాలి



డి.19 పరిధిలో మైనర్ కాల్వలు మరమ్మతులకు నోచుకోలేదు. కాలువలు అస్తవ్యస్తంగా ఉండి యాసంగి సీజన్‌లో పొలాలకు నీరు చేరని పరిస్థితి ఏర్పడింది. పెరిగిన వరిసాగులో ఆయకట్టులో చివరి వరకు నీరు చేరాలంటే మైనర్ కాల్వల్లో కంపచెట్లు తొలగించి మరమ్మతులు చేపట్టాలి.

● నామాల సురేందర్, రైతు మొసంగి

ప్రతిపాదనలు పంపించాం



మండలంలో మైనర్ కాల్వల కంపచెట్లు ఉపాధిహామీ పథకంలో తొలగించేలా ప్రతిపాదనలు పంపించాం. మేజర్ కాల్వలకు గత సీజన్‌లో కంపచెట్లు, పూడిక తొలగించడంతో ఎలాంటి సమస్యలేకుండా నీరు చివరి వరకు చేరుతుంది. మైనర్ కాల్వల్లో అవరోధాలు ఉన్నచోట మరమ్మతులు చేపడతాం.

● శ్రీనివాసరావు, ఏఈ

పోచంపల్లి అర్బన్ బ్యాంకుకు అవార్డులు



అవార్డులు అందుకున్న పోచంపల్లి అర్బన్ బ్యాంకు చైర్మన్, వైస్ చైర్మన్, సీఈవో

భూదాన్‌పోచంపల్లి, డిసెంబరు 7(ఆంధ్రజ్యోతి): ది పోచంపల్లి కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంకుకు 2025 ఆర్థిక సంవత్సరానికి మూడు ఉత్తమ అవార్డులు దక్కాయి. బెంగళూరులో 5వ తేదీన జరిగిన దక్షిణ భారత కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంకుల సమావేశంలో బ్యాంకు చైర్మన్ తడక రమేష్, వైస్ చైర్మన్ భారత రాజేంద్రప్రసాద్, సీఈవో సీత శ్రీనివాస్ అవార్డులు అందుకున్నారు. పట్టణంలోని బ్యాంకు ప్రధాన కార్యాలయంలో ఆదివారం విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. పోచంపల్లి బ్యాంకుకు బెస్ట్ అర్బన్ కో-ఆపరేటివ్ బ్యాంకు అవార్డు, ఉత్తమ సీఈవో ఆఫ్ ది ఇయర్‌గా పోచంపల్లి బ్యాంకు సీఈవో సీత శ్రీనివాస్‌కు, బెస్ట్ ఎన్‌పీఏ మేనేజ్‌మెంట్ అవార్డును అందుకున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు కర్నాటి బాలసుబ్రహ్మణ్యం, ఏలె హరిశంకర్, సూరెపల్లి రమేష్, రాపోలు వేణు, గుండు కావ్య, కర్నాటి భార్గవి, కొండమడుగు ఎల్లస్వామి, మక్తాల నర్సింహ, బిట్టు భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

ఏబీవీపీ జాతీయ కన్వీనర్‌గా బాలకృష్ణ



చింతపల్లి, డిసెంబరు 7(ఆంధ్రజ్యోతి): నల్లగొండ జిల్లా చింతపల్లి మండలంలోని బద్దవారిగూడెం గ్రామానికి చెందిన కనుకటి బాలకృష్ణ ఏబీవీపీ జాతీయ కన్వీనర్‌గా ఎంపికయ్యారు. బాలకృష్ణ హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీలో మాస్ కమ్యూనికేషన్ అండ్ జర్నలిజం విభాగంలో పీహెచ్‌డీ పరిశోధకుడిగా ఉన్నారు. ఉత్తరాఖండ్‌లోని డెహ్రాడూన్‌లో జరిగిన ఏబీవీపీ జాతీయ మహాసభలో ఆయనను ఎన్నుకున్నారు.

కోట బురుజును సంరక్షిస్తాం

ఆంధ్రజ్యోతి ఎఫెక్ట్



కోట బురుజును పరిశీలిస్తున్న పానగల్ మ్యూజియం సిబ్బంది

వేములపల్లి, డిసెంబరు 7(ఆంధ్రజ్యోతి): నల్లగొండ జిల్లా వేములపల్లి మండలంలోని రావులపెంట గ్రామంలో గల పాత కోట బురుజు సంరక్షణకు పురావస్తు శాఖ ఆధ్వర్యంలో కృషిచేస్తామని పానగల్ మ్యూజియం ఇన్‌చార్జి ఎండీ. గౌస్ అన్నారు. కోట బురుజు స్థితిపై 'గుండెల్లోని బాధ... ఏమి చెప్పను' అనే శీర్షికన ఈనెల 1న 'ఆంధ్రజ్యోతి'లో ప్రచురితమైన కథనానికి అధికారులు స్పందించారు. మహబూబ్‌నగర్ పురావస్తుశాఖ సహాయ సంచాలకురాలు నాగలక్ష్మి ఆదేశాల మేరకు పానగల్ మ్యూజియం ఇన్‌చార్జి ఆదివారం కోట బురుజును పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నల్లగొండ జిల్లాలోని 18 సురక్షిత స్మారక చిహ్నాల జాబితాలో కోట బురుజు లేనప్పటికీ, సందర్శించినట్లు తెలిపారు. కోట బురుజు పైభాగంలో పెద్ద వేప చెట్టు పెరిగిన కారణంగా గోడకు పగుళ్లు ఏర్పడ్డాయని, దీనిపై పురావస్తు శాఖ సంచాలకులకు పంపిస్తామన్నారు. కోట బురుజుపై పెరిగిన చెట్టును సాంకేతిక నిపుణుల పర్యవేక్షణలో తొలగించాల్సిన అవసరాన్ని ప్రధాన కార్యాలయం దృష్టికి తీసుకెళ్లి కోట బురుజు సంరక్షణకు అవసరమైన చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. ఆయన వెంట సిబ్బంది సైదులు ఉన్నారు.

సాగర్ కాల్వలకు నీటి విడుదల పెంపు

నాగార్జునసాగర్, డిసెంబరు 7 (ఆంధ్రజ్యోతి): నాగార్జునసాగర్ ప్రాజెక్టు పరిధిలో కుడి, ఎడమ కాల్వలకు ప్రాజెక్టు అధికారులు ఆదివారం నుంచి నీటి విడుదలను పెంచారు. కుడి కాల్వకు 9,500 క్యూసెక్కుల నుంచి 10వేల క్యూసెక్కులకు, ఎడమ కాల్వకు 7,272 క్యూసెక్కుల నుంచి 8,367 క్యూసెక్కులకు నీటి విడుదలను పెంచారు. ఎడమ కాల్వ ఆయకట్టులో యాసంగి సాగు కోసం నీటి విడుదలను పెంచినట్టు ప్రాజెక్టు అధికారులు తెలిపారు. ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటి మట్టం 590 అడుగులు (312.0450 టీఎంసీలు) కాగా, ప్రస్తుతం 578 అడుగులుగా (277.2460 టీఎంసీలు) ఉంది. సాగర్ నుంచి కుడి కాల్వ ద్వారా 10,000 క్యూసెక్కులు, ఎడమ కాల్వ ద్వారా 8,367 క్యూసెక్కులు, ఎస్ఎల్‌బీసీ ద్వారా 1,800 క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. సాగర్ నుంచి మొత్తం 20,167 క్యూసెక్కుల నీరు విడుదలవుతుండగా, ఎగువ నుంచి 20,167 క్యూసెక్కుల నీరు సాగర్‌కు వచ్చి చేరుతోంది. సాగర్ నుంచి వరద కాల్వకు, ప్రధాన జలవిద్యుత్ కేంద్రానికి నీటి విడుదలను నిలిపివేశారు.

రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక



లావుడి ప్రియాంక

పెన్‌పహాడ్, డిసెంబరు 7(ఆంధ్రజ్యోతి): సూర్యాపేట జిల్లా పెన్‌పహాడ్ మండల పరిధిలోని అనాజీపురం మోడల్ స్కూల్ 9వ తరగతి విద్యార్థిని లావుడి ప్రియాంక రాష్ట్రస్థాయి బాస్కెట్‌బాల్ పోటీ లకు ఎంపికైంది. మహబూబాబాద్‌లో జరుగుతున్న రాష్ట్రస్థాయి బాస్కెట్‌బాల్ ఛాంపియన్‌షిప్ అండర్- 19 ఎంపికైనట్లు ప్రిన్సిపాల్ లింగయ్య, ఉపాధ్యాయులు తెలిపారు. ప్రియాంకను ఉపాధ్యాయులు అభినందించారు.

అర్చకుడు ఉత్తరాపల్లికి అవార్డు



నర్సింహాచార్యులు

నార్కట్‌పల్లి, డిసెంబరు 7, (ఆంధ్రజ్యోతి): తెలుగు సంస్కృతి సాహితీ సేవా ట్రస్టు ప్రతీ ఏటా అర్చకులకు ఇచ్చే ఐకానిక్ అవార్డుకు నల్లగొండ జిల్లా నార్కట్‌పల్లి మండలంలోని మాండ్ర గ్రామానికి చెందిన ఉత్తరాపల్లి నర్సింహాచార్యులు ఎంపికయ్యారు. 2025వ సంవత్సరానికి ఉత్తరాపల్లి నర్సింహ్మాచార్యులను ఎంపిక చేసినట్లు సంస్థ అధ్యక్షుడు మాచవరం గౌరీశంకర్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. అర్చక పౌరోహిత ఆధ్యాత్మిక రంగాల్లో చేసిన సేవలకు గుర్తింపుగా ఈ అవార్డు ఇస్తున్నట్లు తెలిపారు. ఈ నెల 7నే ఈ అవార్డును ఢిల్లీలో ప్రదానం చేయాల్సి ఉండగా ఇండిగో విమానయాన సర్వీసుల రద్దుతో వెళ్లలేకపోయానని నర్సింహాచార్యులు తెలిపారు.

అవయవదానంతో ముగ్గురికి పునర్జన్మ



మధుసూదన్(ఫైల్)

మన్సూరాబాద్, డిసెంబరు 7(ఆంధ్రజ్యోతి): బ్రెయిన్‌డెడ్ అయిన వ్యక్తి అవయవాలు దానం చేసేందుకు అంగీకరించి ఆదర్శంగా నిలిచింది ఓ కుటుంబం. వివరాల్లోకి వెళితే.. సూర్యాపేట జిల్లా పిన్నాయిపల్లి గ్రామానికి చెందిన చింత చిన్ననర్సయ్య, సైదమ్మ దంపతుల రెండో కుమారుడు చింత మధుసూదన్(35)కు భార్య జ్యోతి, 13ఏళ్ల కుమార్తె రూప్సీ, ఇద్దరు 11, 10 ఏళ్ల కుమారులు దాని, నాని ఉన్నారు. బతుకుదెరువు కోసం భార్యాపిల్లలతో నగరంలోని లక్డీకాపూల్‌లో నివాసముంటూ వాచ్‌మెన్‌గా పనిచేస్తున్నాడు. మధుసూదన్ కుమారులిద్దరూ యాదాద్రిభువనగిరి జిల్లా పోచంపల్లి మండలం దేశ్‌ముఖ్ గ్రామంలోని మహాత్మాజ్యోతిబాపూలే గురుకుల పాఠశాలలో విద్యన భ్యసిస్తున్నారు. చిన్నకుమారుడికి జ్వరం వచ్చిందని ప్రిన్సిపాల్ గురువారం మధుసూదన్‌కు ఫోన్ చేయగా కుమారుడిని చూసేందుకు బయల్దేరాడు. ఈ క్రమంలో అబ్దుల్లాపూర్‌మెట్ వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడగా అదేరోజు కామినేని ఆస్పత్రికి చికిత్స నిమిత్తం తీసుకువచ్చారు. తలకు గాయాలై బ్రెయిన్‌డెడ్ కావడంతో మధుసూదన్ ఆదివారం ఉదయం మృతిచెందాడు. వైద్యబృందం అవయవదానం ప్రాముఖ్యంపై కుటుంబసభ్యులకు అవగాహన కల్పించడంతో సుముఖత చూపడంతో మధుసూదన్ కాలేయం, కిడ్నీలు, కంటి కార్నియాలు దానం చేశారు.

యాదగిరిగుట్టలో భక్తుల సందడి

● స్వామివారిని దర్శించుకున్న 50వేల మంది భక్తులు ● నిత్య ఆదాయం రూ. 51.74 లక్షలు



ఆలయ ఉత్తర తిరువీధిలో భక్తుల రద్దీ, హారతి నివేదిస్తున్న అర్చకుడు

యాదగిరిగుట్ట, డిసెంబరు 7(ఆంధ్రజ్యోతి): యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహ స్వామి దర్శించుకునేందుకు రాష్ట్ర నలుమూలల నుంచి ఆదివారం భక్తులు పెద్దసంఖ్యలో తరలివచ్చారు. కొండకింద టోల్‌గేట్ వద్ద వాహనాలు బారులు తీరగా కొండపైన, కింద పార్కింగ్ ప్రదేశాలు నిండిపోయింది. కొండపైన బస్టాండు ప్రాంగణం వాహనాల పార్కింగ్‌కు దేవస్థానం అనుమతించింది. ఒకవైపు దుకాణ సముదాయాలు, కంట్రోల్ రూం, తాత్కాలిక ఆసుపత్రి ఏర్పాటు చేయగా వాటి మధ్య నుంచి బస్సులు ఎక్కేందుకు భక్తులు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. సుమారు 50 వేల మంది భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు. ప్రత్యేక దర్శనం అరగంట, ధర్మదర్శనం గంటన్నర సమయం పట్టిందని భక్తులు తెలిపారు. క్యూకాంప్లెక్స్ క్యూలైన్లు, తిరువీధులు, ప్రాకార మండపాలు భక్తులతో ఉదయం నుంచి రాత్రి వరకు కిటకిటలాడాయి. ఉదయం, సాయంత్రం బ్రేక్ దర్శనాలు, మధ్యాహ్నం (ఆరగింపు) సమయం కలిపి క్యూలైన్లు నిలిపివేయడంతో మూడు గంటల పాటు భక్తులు వేచి ఉన్నారు. వృద్ధులు, చంటి పిల్లల తల్లులు, మహిళలను బ్యాటరీ వాహనాల్లో దివ్యాంగులను లిఫ్ట్ ద్వారా తూర్పు తిరువీధికి తరలించారు. దివ్యాంగుల కోసం దేవస్థానానికి చెందిన వీల్‌చైర్ వినియోగించినప్పటికి ఆలయంలోకి ప్రవేశం, వెలుపలి వచ్చేందుకు సరియగు దారి లేక కుటుంబ సభ్యులు మోస్తూ మెట్లను దాటించారు. వివిధ విభాగాల ద్వారా ఆలయ ఖజానాకు రూ.51,74,567 ఆదాయం సమకూరినట్లు ఆలయ ఈవో ఎస్. వెంకట్రావు తెలిపారు. ప్రతి వారం నిర్వహించే సంగీత సభల్లో భాగంగా అన్నమయ్య వాణీ లలిత సంగీత విద్యాలయం గద్వాల చంద్రశేఖర్ భక్తి సంగీతం, మహా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఆర్ట్స్ అండ్ కల్చర్ (హైదరాబాద్) కూచిపూడి నృత్యం ప్రదర్శనలు భక్తులను అలరించాయి. రాజ్యసభ మాజీ సభ్యుడు వి. హనుమంతరావు కుటుంబ సమేతంగా స్వామివారిని దర్శించుకున్నారు.

శాస్త్రోక్తంగా నిత్య పూజలు

సుప్రభాత సేవతో స్వామి అమ్మవారిని మేల్కొల్పిన అర్చకులు నిత్యపూజలు సంప్రదాయరీతిలో నిర్వహించారు. గర్భాలయంలో స్వయంభువులకు అభిషేకం, అర్చనలు, ప్రాకార మండపంలో హోమం, నిత్య కల్యాణోత్సవ పర్వాలు వైభవంగా చేపట్టారు. పాతగుట్టలోనూ నిత్య పూజలు ఘనంగా నిర్వహించారు. శివాలయంలో పర్వతవర్థిని సమేత రామలింగేశ్వర స్వామివారికి నిత్య పూజలు, రుద్రహవన పూజలు, శైవాగమరీతిలో నిర్వహించారు. రాత్రి మహానివేదన, శయనోత్సవాలతో ఆలయ ద్వారబంధనం చేశారు.

మట్టపల్లిలో లక్ష్మీనరసింహుడి కల్యాణం

మఠంపల్లి: సూర్యాపేట జిల్లా మట్టపల్లి లక్ష్మీ నృసింహుడి క్షేత్రంలో లక్ష్మీనరసింహుడి నిత్యకల్యాణం వేదపండితులు వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నిజాభిషేకం, నిత్యార్చనలు చేశారు. ఉత్సవమూర్తులను పరిణయోత్సవ వేదికపైకి వేంచేయించి పుణ్యాహవాచనం గావించారు. మధ్యాహ్నం అమ్మవారికి కుంకుమార్చన, విశేషపర్వాలు నిర్వహించారు. వేదపండితులు తూమాటి రామాచార్యులు, కుమ్మరికుంట్ల బదరీనారాయణచార్యులు, లక్ష్మీనరసింహమూర్తి శాస్త్రోక్తంగా కల్యాణం నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ చైర్మన్ చెన్నూరి మట్టపల్లిరావు, విజయ్‌కుమార్, ఈవో అజ్మీర జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

అంతటా తిరుగుబాట్లు

(5వ పేజీ తరువాయి)

తిరుగుబాటు అభ్యర్థులు బరిలో ఉన్నారు.

● మునుగోడు నియోజకవర్గంలో మునుగోడు, కొంపల్లి, చొల్లేడు, కల్వలపల్లి, చల్మెడ, ఎల్లమ్మగూడెం, కవలాపురం, రత్తిపల్లి, బంగారిగడ్డ గ్రామాల్లో కాంగ్రెస్ నుంచి ఇద్దరేసి అభ్యర్థులు బరిలో ఉన్నారు.

● మిర్యాలగూడ నియోజకవర్గంలో తిమ్మారెడ్డిగూడెం, బుగ్గబాయిగూడెం, ఆమనగల్లు, శెట్టిపాలెం, లక్ష్మీదేవిగూడెం, దామరచర్ల, వీర్లపాలెం, అడవిదేవులపల్లి, భీమనపల్లిలో కాంగ్రెస్ నాయకులే ఇద్దరిద్దరు బరిలో ఉండగా, వేములపల్లిలో బీఆర్ఎస్ నాయకులు ఇద్దరు సర్పంచ్ పదవికి పోటీపడుతున్నారు.

● నాగార్జునసాగర్ నియోజకవర్గంలో నారమ్మగూడెం, వెంకటాపురం, వడ్డెరగూడెం, ఎర్రబెల్లి, ఇండ్లకోటయ్యగూడెం, సూరేపల్లి, వెనిగండ్ల, వేంపాడు, రేగులగడ్డ, బంకాపురం, గుంటుపల్లి, పెద్దగూడెం, కొత్తలూరు, పోతునూరు, అల్వాల, తిరుమలగిరి, కొంపల్లి, ఎల్లాపురం, నేతాపురం గ్రామాల్లో కాంగ్రెస్ నాయకులు సర్పంచ్‌లుగా పోటీపడుతుండడం ఆసక్తికరంగా మారింది. ఏకాభిప్రాయం కోసం కీలకనేతలు ప్రయత్నించినా నాయకులు ససేమిరా అనడంతో ఇక్కడ పోటీ అనివార్యమైంది.

● తుంగతుర్తి నియోజకవర్గంలో చందుపట్ల, వెంకేపల్లి, అడివెంల, తిమ్మాపురం, వేల్పుచర్ల, రామన్నగూడెం, కాసర్లపాడు, వెలిశాల, కొమ్మాల, జాజిరెడ్డిగూడెం, కుంచమర్తి, కొత్తగూడెం, నాగారం, శాంతినగర్, నాగారం బంగ్లా గ్రామాల్లో కాంగ్రెస్ నాయకుల మధ్యే తీవ్ర పోటీ నెలకొంది.

● ఆలేరు నియోజకవర్గంలో సోమారం, బేగంపేట, దూదివెంకటాపూర్, కొండ్రెడ్డిచెరువు, నమిల, సైదాపురం, మల్లాపురం, చొల్లేడు, రాఘవాపురం, గొల్లగూడెం గ్రామాల్లో కాంగ్రెస్ నాయకులే సర్పంచ్‌లుగా పరస్పరం తలపడుతున్నారు.

● భువనగిరి నియోజకవర్గంలో బస్వాపురం, ముత్తిరెడ్డిగూడెం, బీబీనగర్, రాయారవుపేట, మగ్దుంపల్లి, రెడ్లరేపాక, ఆరూరు, ముద్దాపురంలో కాంగ్రెస్ నుంచి ఇద్దరేసి అభ్యర్థులు బరిలో ఉండడంతో పోటీ తీవ్రంగా నెలకొంది.

30న వైకుంఠ ఏకాదశి వేడుకలు



ప్రచార రథం పూజల్లో పాల్గొన్న గుట్ట ఈవో వెంకట్రావు

యాదగిరిగుట్ట, డిసెంబరు 7(ఆంధ్రజ్యోతి): ఆధ్యాత్మికత ఉట్టిపడేలా ఈ నెల 30వ తేదీన వైకుంఠ ఏకాదశి వేడుకలు నిర్వహించాలని ఆలయ ఈవో ఎస్. వెంకట్రావు అన్నారు. యాదగిరికొండ ప్రధాన కార్యాలయంలో ఆదివారం అధికారులతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడారు. ఏటా ఉత్తర ద్వార దర్శనం మధ్యాహ్నం 12గంటల వరకే అవకాశం ఉండేదని, ఈ ఏడు మాత్రం ఉదయం నుంచి రాత్రి వరకు స్వామిని దర్శించుకునేందుకు అవకాశం కల్పించనున్నట్లు తెలిపారు. ఆలయ ఉత్తర ద్వారం పూలు, మామిడి ఆకులు, అరటి తోరణాలతో సర్వాంగసుందరంగా తీర్చిదిద్దాలని ఆదేశించారు. భక్తులు ఉత్తర ద్వార దర్శనం చేసుకునేందుకు తిరువీధుల్లో గ్యాలరీల ఏర్పాటుకు ఆదేశించారు. ఆలయ సప్త గోపురాలు దేదీప్యమానంగా వెలిగేందుకు విద్యుత్ దీపాల ఏర్పాటుకు ఆదేశించారు. ట్రాఫిక్, భద్రత ఏర్పాట్లను పర్యవేక్షించాలని సీఎస్‌వో ఎస్పీఎఫ్ అధికారులకు సూచించారు. స్వామివారి దర్శనం అనంతరం పొంగలి, అన్నదాన సత్రంలో రెండు వేల మంది భక్తులకు అన్నప్రసాద వితరణ చేస్తామన్నారు. సమావేశంలో ఆలయ డీఈవో దోర్బల భాస్కరశర్మ, ఏఈవోలు ప్రతాప నవీన్‌కుమార్‌శర్మ, జూశెట్టి క్రిష్ణ గజ్వేల్లి రఘు, జాటోతు శంకర్‌నాయక్, నాగుల మహేష్‌గౌడ్, ప్రధానార్చకులు కాందూరి వెంకటాచార్యులు, భట్టర్ సురేంద్రాచార్యులు, సివిల్ విభాగం ఈఈ జిల్లెల దయాకర్‌రెడ్డి, పర్యవేక్షకులు మాచర్ల రాజన్‌బాబు పాల్గొన్నారు. స్వామివారి ప్రచార రథం భక్తులు ఆధ్మాత్మిక వైభవాన్ని చాటిచెప్పేందుకు ప్రచార రథం ఆదివారం ఈవో ప్రారంభించారు. కొండకింద ఆధ్యాత్మిక వాడల్లో పూజలు ఈవో చేశారు. ప్రచార రథం రాష్ట్రంలోని మండలాలు, పట్టణాలు, గ్రామాలు సందర్శించనుంది.

నేడు సాగర్‌కు రానున్న 16 దేశాల ప్రతినిధులు?

● ముస్తాబైన బుద్ధవనం, విజయవిహార్, లాంచీస్టేషన్



నాగార్జునసాగర్‌లో ముస్తాబైన విజయవిహార్ అతిథి గృహం

నాగార్జునసాగర్, డిసెంబరు 7 (ఆంధ్రజ్యోతి): హైదరాబాద్‌లో రెండు రోజుల పాటు నిర్వహించనున్న గ్లోబల్ సమ్మిట్‌లో పాల్గొనేందుకు వచ్చే ప్రతినిధుల్లో 16దేశాలకు చెందిన వారు నల్లగొండ జిల్లా నాగార్జునసాగర్‌ను సోమవారం సందర్శించనున్నట్లు సమాచారం. సాగర్‌లో బుద్ధవనం, జలాశయం మధ్యలో ఉన్న నాగార్జునకొండను వారు సందర్శించనున్నట్టు తెలిసింది. ఉదయం 10 గంటలకు హైదరాబాద్ నుంచి సాగర్ చేరుకొని తొలుత బుద్ధవనం ప్రాజెక్టును తిలకిస్తారని, అనంతరం విజయ విహార్ అతిథి గృహంలో మధ్యాహ్న భోజనం చేసి హిల్‌కాలనీ వెనక ఉన్న పర్యాటకశాఖ లాంచీస్టేషన్ నుంచి ప్రత్యేక లాంచీలో జలాశయం మధ్య లో ఉన్న నాగార్జునకొండకు చేరుకొని అక్కడ మ్యూజియం, బౌద్ధమత స్తూపాలను, నమూనాలను వీక్షిస్తారని సమాచారం. అందుకు సంబంధించిన ఏర్పాట్లను పర్యాటకశాఖ అధికారులు పూర్తి చేశారు. బుద్ధవనం దారిని రంగుల పూల మొక్కలతో అలంకరించారు. విజయవిహార్ అతిథి గృహం వద్ద చెట్లకు రంగులు వేసి గదులను ముస్తాబు చేశారు. లాంచీ స్టేషన్ వద్ద లాంచీ ఎక్కేందుకు పంటున్ వరకు మట్టితో రోడ్డును నిర్మించారు. అలాగే లాంచీలకు కొత్తగా రంగులు వేసి సీట్లను మార్చారు. లాంచీలో అడుగున కొత్త కార్పెట్‌ను ఏర్పాటు చేశారు. ఏసీలను మరమ్మతులు చేశారు. లాంచీలను పూలతో, మామిడి ఆకుల తోరణాలతో అలంకరించి సిద్ధంగా ఉంచారు. 16దేశాల ప్రతినిధుల రాక గురించి పర్యాటకశాఖ అధికారులను సంప్రదించగా, తమకు ఎలాంటి సమాచారం లేదన్నారు. ఏర్పాట్లు పూర్తిచేసి సిద్ధంగా ఉన్నామని తెలిపారు.

పత్తికి గులాబీ తెగులు.. రైతుల గుబులు

● పంట దిగుబడిపై ప్రభావం ● పత్తి పంట కాలాన్ని పొడిగించొద్దని వ్యవసాయ శాస్త్రవేత్తల సూచన



రాజాపేట మండలం పారుపల్లిలో సాగు చేసిన పత్తి

రాజాపేట, డిసెంబరు7, (ఆంధ్రజ్యోతి): పత్తి పండించే రైతులకు గులాబీ రంగు తెగులు ఆందోళన కలిగిస్తోంది. వేల రూపాయలు వెచ్చించి సాగు చేసిన పత్తి పంటలకు గులాబీ తెగులు సోకడంతో దిగుబడి తగ్గి రైతులు నష్టాల పాలవుతున్నారు. తెగులు నివారణకు ముందస్తు చర్యలు చేపడితే గులాబీ తెగులు నివారించవచ్చని వ్యవసాయ శాస్త్రవేత్తలు వివరిస్తున్నారు. పత్తి పంట కాలం పొడిగిస్తే గులాబీ తెగులు ఉధృతి పెరిగి వచ్చే పంట కాలంపై ప్రభావం చూపుతుందని, జిల్లా రైతు విజ్ఞాన కేంద్రం సమన్వయకర్త, శాస్త్రవేత్త శ్రీలత సూచనలు చేశారు.

● గుడ్డి పత్తి, గులాబీ పురుగుతో పత్తి పంట కాలాన్ని పొడిగించకూడదు. డిసెంబరు నెల చివరికల్లా పత్తి తీయడం పూర్తి చేయాలి.

● పంట సాగును జనవరి వరకు పొడిగించకూడదు. పొడిగిస్తే గులాబీ రంగు పురుగు ఉధృతి పెరిగి గుడ్డి పత్తి ఎక్కువగా వస్తుంది.

● పురుగు సంతతి పెరిగి వచ్చే ఏడాది సాగుచేసే పంటపై అధిక నష్టాన్ని కలగజేసే అవకాశముంది.

● పత్తి చేనును పూర్తిగా రోటోవేటర్‌తో కలియదున్నాలి. దీంతో భూమి సారవంతంగా మారుతుంది.

● నేలలో కర్బన శాతం పెరుగుతుంది. గులాబీ రంగు పురుగు సోకిన పత్తిని నిల్వ చేయవద్దు.

● పత్తి కట్టెను కాల్చవద్దు. పత్తి ఏరిన చేనులో పశువులు, గొర్రెలను మేపాలి. నీటి వసతి ఉన్న ప్రాంతాల్లో పత్తి అడుగులో రెండో పంటగా మొక్కజొన్న, బొబ్బెర, పెసర, జొన్న, కూరగాయలు సాగు చేయాలి.

ఆంధ్రజ్యోతి
****
నల్లగొండ
నకిరేకల్, మునుగోడు
8 www.andhrajyothy.com ● సోమవారం 8 డిసెంబరు 2025

పోస్టల్ బ్యాలెట్ పోలింగ్ ప్రారంభం



కేతేపల్లిలో పోస్టల్ బ్యాలెట్ వేస్తున్న ఓటరు

కేతేపల్లి, డిసెంబరు 7(ఆంధ్రజ్యోతి): కేతేపల్లి మండలంలో 30 మంది ఆదివారం పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఈ నెల 11న జరగనున్న పంచాయితీ ఎన్నికల్లో భాగంగా ప్రభుత్వ ఉద్యోగులు, రక్షణశాఖ ఉద్యోగులు, సిబ్బంది, వృద్ధులు, దివ్యాంగులకు ఎన్నికల సంఘం పోస్టల్ బ్యాలెట్ వినియోగానికి అవకాశం కల్పించింది. ఈ మేరకు ఆదివారం ప్రారంభమైన పోస్టల్ బ్యాలెట్ నమోదుకు 30 మంది ఉద్యోగులు, ఎన్నికల విధుల్లో ఉన్న ఉద్యోగులు సంబంధిత రిటర్నింగ్ అధికారికి ఫారం 12, ఫారం 12డీ ద్వారా దరఖాస్తు చేసుకుని పోస్టల్ బ్యాలెట్ పొంది ఓటు హక్కును వినియోగించుకున్నట్లు ఎంపీడీవో బి.శ్రీనివాసరావు తెలిపారు. సోమ, మంగళవారం రెండు రోజులు కూడా పోస్టల్ బ్యాలెట్‌ను వినియోగించుకునే వీలుంది.

వైభవంగా ఏకాదశ రుద్రాభిషేకం


రుద్రాభిషేకం మంత్రోచ్చారణ చేస్తున్న వేదపండితులు

నార్కట్‌పల్లి, డిసెంబరు 7(ఆంధ్రజ్యోతి): మండలంలోని గోపలాయపల్లి వారిజాల వేణుగోపాలస్వామి దేవస్థానంపై గల పార్వతీ రామలింగేశ్వరస్వామి ఆలయంలో ఆరుద్ర నక్షత్రాన్ని పురస్కరించుకుని ఆదివారం పరమశివునికి మహన్యాసపూర్వక ఏకాదశ రుద్రాభిషేకాలను వైభవంగా నిర్వహించారు. ఆలయ అర్చకుడు, వేదపండితుల వేద మంత్రాల మధ్య నిర్వహించిన ఈ రుద్రాభిషేకానికి భక్తులు అధిక సంఖ్యలో హాజరయ్యారు. అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.

కాంగ్రెస్ పార్టీ నుంచి నలుగురి సస్పెన్షన్

కేతేపల్లి, డిసెంబరు 7(ఆంధ్రజ్యోతి): పంచాయతీ ఎన్నికల్లో పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతున్న నలుగురు నాయకులను పార్టీ నుంచి సస్పెండ్ చేస్తున్నట్లు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కె.శ్రీనివాసయాదవ్ తెలిపారు. మండల కేంద్రంలో ఆదివారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. పార్టీ నిర్ణయానికి విరుద్ధంగా మండలంలోని చెరుకుపల్లి సర్పంచ్ స్థానానికి తన భార్యను పోటీలో నిలిపిన స్థానిక తాజా మాజీ సర్పంచ్ బొస్క ప్రసాద్, కొండకిందిగూడెం గ్రామంలో పార్టీ అభ్యర్థి కల్లు సుదర్శన్‌రెడ్డిపై పోటీ అభ్యర్థిని నిలిపిన యూత్ కాంగ్రెస్ నాయకుడు మేరెడ్డి ప్రవీణ్‌రెడ్డి, ఆ గ్రామంలో రెబల్ అభ్యర్థిగా ఉన్న కోట్ల సైదులు, మండలంలోని కాసనగోడు గ్రామంలో రెబల్ అభ్యర్థిగా పోటీలో ఉన్న మాజీ ఎంపీటీసీ కందుల మోహన్ కుమార్‌లను పార్టీ ప్రాథమిక సభ్యత్వాలు రద్దు చేస్తూ వారిని పార్టీ నుంచి బహిష్కరిస్తున్నట్లు తెలిపారు. వీరంతా పంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గుర్తును గాని, పార్టీ నాయకుల ఫొటోలను కాని వినియోగించవద్దని ఆయన హెచ్చరించారు.

తనను పార్టీ నుంచి సస్పెండ్ చేయడం సరికాదు : ప్రవీణ్‌రెడ్డి

పార్టీ పెద్దలు చేసిన తప్పును తనపైకి తోసి తనను పార్టీ నుంచి బహిష్కరిస్తున్నట్లు ప్రకటించడం సరైందికాదని కొండకిందిగూడెం గ్రామానికి చెందిన యూత్ కాంగ్రెస్ నాయకుడు మేరెడ్డి ప్రవీణ్‌రెడ్డి అన్నారు. ఎమ్మెల్యే, పార్టీ నాయకుడు తొలుత నిర్ణయించిన బీసీ సర్పంచ్ అభ్యర్థి గెలుపునకు తాను కృషి చేస్తుంటే పార్టీ నుంచి సస్పెండ్ చేయడం సరైంది కాదన్నారు. తొలుత నిర్ణయించిన బీసీ అభ్యర్థిని చివరి క్షణంలో మార్చి అగ్రకుల అభ్యర్థిని బలపరిచిన విషయాన్ని రాష్ట్ర, జిల్లా నాయకుల దృష్టికి తీసుకెళ్తానని ఆయన తెలిపారు.

పోలీస్ ఫ్లాగ్ మార్చ్


నేరేళ్లపల్లిలో పోలీస్ ఫ్లాగ్ మార్చ్ నిర్వహిస్తున్న పోలీస్ సిబ్బంది

నాంపల్లి, డిసెంబరు 7(ఆంధ్రజ్యోతి): నాంపల్లి మండలంలో సర్పంచ్ ఎన్నికల నేపథ్యంలో పోలీసులు సమస్యాత్మక గ్రామాల్లో ఆదివారం పోలీస్ ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. నాంపల్లి సీఐ రాజు పోలీస్ ఫ్లాగ్ మార్చ్‌లో పాల్గొని మాట్లాడారు. మండలంలోని సమస్యాత్మక గ్రామాలైన నేరేళ్లపల్లి, జాన్‌తండాలలో మర్రిగూడ, నాంపల్లి మండలాల పోలీసులతో కలిసి ఫ్లాగ్ మార్చ్ నిర్వహించి ప్రజలకు అవగాహన కల్పించినట్లు తెలిపారు. ప్రశాంత వాతావరణంలో ప్రజలు ఓటు వేసేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు సీఐ పేర్కొన్నారు. ఎన్నికల నిబంధనలు అతిక్రమిస్తే కఠినచర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. ప్రజలకు ఎన్నికలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో నాంపల్లి ఎస్ఐ వెంకటొరెడ్డి, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

స్నేహితురాలికి రూ.50వేల ఆర్థికసాయం


రేణుకకు ఆర్థికసాయం చేస్తున్న తోటి మిత్రులు

శాలిగౌరారం, డిసెంబరు 7 (ఆంధ్రజ్యోతి): శాలిగౌరారంలోని విజ్ఞానజ్యోతి స్కూల్‌లో చదువుకున్న 2002-03 బ్యాచ్‌కు చెందిన స్నేహితురాలు కూరం రేణుక అనారోగ్యానికి గురైంది. ఇటీవలే ఆమెకు స్టంట్ ఆపరేషన్ చేశారు. తోటి స్నేహితురాలు రేణుక అనారోగ్య పరిస్థితి తెలుసుకున్న క్లాస్‌మేట్స్ రేణుకను పరామర్శించి రూ.50వేలు ఆర్థిక సాయం అందజేసి మానవత్వం చాటుకొని మనోధైర్యంగా ఉండాలని కోరారు. ఉపాధ్యాయులు, తోటి విద్యార్థులు కలిసి ఆర్థికసాయాన్ని సేకరించారు. ఈ కార్యక్రమంలో జమ్ము నర్సింహ, మిర్యాల శివప్రసాద్, సయ్యద్ హైమత్, కల్లూరి పరమేష్, శ్రీరామదాసు మల్లిఖార్జున్, ఆలకుంట్ల తిరుమలేష్, తోటి విద్యార్థులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

నల్లగొండ, డిసెంబరు 7(ఆంధ్రజ్యోతి): నల్లగొండ పట్టణంలోని రవీంద్రనగర్, ఆదర్శకాలనీ, వివేకానందనగర్, చిన్న వెంకటొరెడ్డి ఫంక్షన్‌హాల్ ఏరియా కాలనీలకు ఈ నెల 8వ తేదీన ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు 33 కేవీ ఆర్టీసీ ఈవీ చార్జింగ్ టవర్ లైన్ మరమ్మతులు జరుగుతున్నందున విద్యుత్ సరఫరాకు అంతరాయం జరుగుతుందని నల్లగొండ డివిజనల్ అసిస్టెంట్ ఇంజనీర్ వేణుగోపాలాచార్యులు ఒక ప్రకటనలో తెలిపారు. విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతున్నందున ప్రజలు అధికారులు, సిబ్బందికి సహకరించాలని కోరారు.

ఓటును నిర్భయంగా సద్వినియోగం చేసుకోవాలి

మర్రిగూడ, డిసెంబరు 7(ఆంధ్రజ్యోతి): భారత రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కును ప్రజలు నిర్భయంగా సద్వినియోగం చేసుకోవాలని దేవరకొండ డీఎస్పీ ఎంవీ శ్రీనివాసరావు అన్నారు. ఈ నెల 11వ తేదీన జరగనున్న గ్రామపంచాయతీ ఎన్నికల్లో భాగంగా ఆదివారం మండల కేంద్రంలో జడ్పీ హైస్కూల్‌లో ఎన్నికల అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికలను ప్రజలు శాంతియుతంగా ప్రశాంత వాతావరణంలో నిర్వహించుకోవాలని సూచించారు. ముఖ్యంగా ఓటర్లు రాజకీయ నాయకుల ప్రలోభాలకు గురి చేస్తారని, ఓటర్లు ఇలాంటి మద్యం, డబ్బు ప్రలోభాలకు లోనవ్వకుండా మంచి వ్యక్తిని గుర్తించి తమ ఓటు వేసి గెలిపించుకోవాలని సూచించారు. గ్రామాల అభివృద్ధికి దోహదపడే నాయకులను ఎన్నుకోవాలని సూచించారు. ముఖ్యంగా సమస్యాత్మక గ్రామాల్లో రాజకీయ నాయకులు గొడవలు అల్లర్లకు పురిగొల్పే అవకాశాలు ఉన్నందున యువత గ్రహించి మీ భవిష్యత్తును కాపాడుకోవాలన్నారు. ఎన్నికలను శాంతియుతంగా నిర్వహించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సీఐ దూదిరాజు, ఎస్ఐ కృష్ణారెడ్డి, రాములు, రాజేందర్‌నాయక్, పగడాల లింగయ్య, గొర్రె నరసింహా, వెంకటంపేట బాలయ్య, వెంకటొరెడ్డి పార్టీలకు చెందిన అభ్యర్థులు పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న చండూరు సీఐ ఆదిరెడ్డి, వేదికపై ఎస్ఐ వెంకన్న

ప్రశాంతంగా ఓటు హక్కును వినియోగించుకోవాలి

చండూరు: ప్రశాంత వాతావరణంలో ప్రజలు తమ ఓటు హక్కును వినియోగించుకోవడానికి పోలీసుశాఖ ఆధ్వర్యంలో అన్ని ఏర్పాట్లు చేశామని చండూరు సీఐ ఆదిరెడ్డి, ఎస్ఐ వెంకన్న అన్నారు. మండలంలోని కొండాపురంలో ఆదివారం చండూరు పోలీస్‌శాఖ ఆధ్వర్యంలో ఓటు హక్కు వినియోగం, ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులు పాటించాల్సిన నియమ నిబంధనలు, వాటి అమలుపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ మొదటి పౌరుడిని ఎన్నుకునే బాధ్యత గ్రామంలో ఉన్న ప్రతీ ఓటరుకు ఉందన్నారు. ఈ ఎన్నికల్లో సరైన అభ్యర్థి, తమకు నచ్చిన వ్యక్తిని ఎన్నుకోవాలని సూచించారు. గ్రామంలో స్నేహపూరిత వాతావరణాన్ని చెడగొట్టవద్దని అన్నారు. ఎన్నికల్లో ఓటర్లను ప్రలోభ పెట్టడానికి మద్యం, మాంసం, ఆభరణాలతో మభ్యపెడితే చర్యలు తప్పవన్నారు. ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున సోషల్ మీడియా అనుచిత వ్యాఖ్యలు పోస్టులు పెడితే, ఎప్పటికప్పుడు నిఘా ఉంటుందని, గ్రూప్ అడ్మిన్ బాధ్యత ఉంటుందని అన్నారు. ఉల్లంఘిస్తే చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పోలీస్ అధికారి శ్రీకాంత్, పోటీ చేస్తే అభ్యర్థులు, గ్రామస్థులు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల నిబంధనలు కఠినం

● ఖర్చు చేసిన ప్రతి రూపాయి లెక్క చెప్పాల్సిందే ● అభ్యర్థులకు ప్రత్యేక బ్యాంకు అకౌంట్లు



నిడమనూరు, డిసెంబరు 7(ఆంధ్రజ్యోతి): మూడు విడతల వారీగా ఈ నెల 11, 14, 17 తేదీల్లో జరగనున్న గ్రామ పంచాయతీ ఎన్నికలకు అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. నామినేషన్ల పర్వం కూడా ముగియడంతో బరిలో ఉన్న అభ్యర్థులు ప్రచారంపై దృష్టి పెట్టారు. స్థానిక సంస్థల ఎన్నికల నియమ నిబంధనలను ఈసీ కఠినం చేసింది. ఎన్నికల్లో పోటీ చేస్తున్న ప్రతీ అభ్యర్థి నిబంధనలు ఖచ్చితంగా పాటించేలా చేసింది. అభ్యర్థులు తెలిసి తెలియక వాటిని ఉల్లంఘిస్తే ఇబ్బందులు పడాల్సి ఉంటుంది. ముఖ్యంగా అభ్యర్థులు తమ ఎన్నికల నామినేషన్లు దాఖలు చేసిన రోజు నుంచి పక్కాగా లెక్కలు పరిగణలోకి వస్తాయి. ఎన్నికల సందర్భంగా అభ్యర్థులు ఖర్చు పెట్టిన ప్రతీ రూపాయి కూడా లెక్కలోకి వస్తుంది. ఎవరు చూస్తారులే అంటూ నిర్లక్ష్యం చేస్తే గెలిచాక కూడా పదవి ఊడిపోయే ప్రమాదం కూడా ఉంటుంది. దీంతో పాటు మరో మూడేళ్ల పాటు ఏ ఎన్నికల్లో పోటీ చేయకుండా అనర్హత కూడా విధించే అవకాశం ఉంది. ఈ మేరకు గ్రామ పంచాయతీ ఎన్నికల్లో పోటీ చేస్తున్న ప్రతీ అభ్యర్థి తమ ఎన్నికల ప్రచారంలో భాగంగా చేసే ప్రతీ ఖర్చు వివరాలను ఎన్నికల సంఘానికి తప్పకుండా గడువులోగా తెలియజేయాల్సిన అవసరం ఉంది.

నూతన ఖాతా ద్వారానే...

ఎన్నికలకు సంబంధించిన ఖర్చులను కొత్త బ్యాంకు ఖాతా ద్వారా మాత్రమే నిర్వహించాల్సి ఉంటుంది. అందుకే ప్రతి అభ్యర్థి బ్యాంకులో లేదా పోస్టాఫీసులో కొత్తగా ఖాతా తెరిచేలా ఈసీ నిబంధనలు పెట్టిన విషయం తెలిసిందే. ఎన్నికలకు సంబంధించిన లావాదేవీలన్నింటిని ఆ ఖాతా ద్వారా మాత్రమే నడపాలి. ప్రతి అభ్యర్థి తన గెలుపు ఓటములతో సంబంధం లేకుండా ఎన్నికలు ముగిసిన 45 రోజుల్లో తనకు సంబంధించిన ఎన్నికల ఖర్చు వివరాలను ఎన్నికల రిటర్నింగ్ అధికారులకు సమర్పించాలి. ఒకవేళ గెలిచిన అభ్యర్థులు ఆ సంబరంలో సకాలంలో ఆ ఖర్చు వివరాలను అధికారులకు ఇవ్వడం మర్చిపోతే పదవి కోల్పోయే ప్రమాదం ఉంటుంది. దాంతో పాటు పోటీపై నిషేధం కూడా విధిస్తారు. ఓడిన అభ్యర్థులు కూడా బాధతో ఉన్నా ఎన్నికల ఖర్చు వివరాలను అధికారులకు అందజేయాల్సి ఉంటుంది. అందుకే ఎన్నికల్లో పోటీ చేసే ప్రతి అభ్యర్థి గెలుపోటములతో సంబంధం లేకుండా గడువులోగా ఖర్చు వివరాలు అధికారులకు సమర్పించాలి. అభ్యర్థులు తమ ఎన్నికల ప్రచారంలో భాగం గా చేస్తున్న ప్రతి ఖర్చును ఎన్నికల కమిషన్‌కు సంబంధించిన నిఘా బృందాలు గమనిస్తూ ఉంటాయి. అభ్యర్థులు చేస్తున్న ఖర్చులను అంచనా వేస్తుంటాయి. నిఘా బృందాలు రికార్డు చేసిన ఖర్చు మొత్తాన్ని కూడా అభ్యర్థుల పేరుతో నమోదు చేయడం జరుగుతుంది. సాధ్యమైనంత వరకు ఎన్నికల వ్యయ పరిమితికి లోబడి మాత్రమే ఖర్చులు చేస్తూ వాటిని నమోదు చేసుకోవాలి.

అభ్యర్థుల వ్యయ పరిమితి

సర్పంచ్ పదవికి పోటీ చేసే అభ్యర్థి గ్రామ జనాభా 5 వేల లోపు ఉంటే రూ.1.50 లక్షలు, వార్డు సభ్యుడిగా పోటీ చేసే అభ్యర్థి రూ.30 వేలు, అదే విధంగా 5వేల జనాభా దాటితే సర్పంచ్ అభ్యర్థి రూ.2.50 లక్ష లు, వార్డు సభ్యుడిగా పోటీ చేసే అభ్యర్థి రూ.50 వేలకు మించకుండా ఖర్చు చేయాల్సి ఉంటుంది. అభ్యర్థుల గెలుపు కోసం రాజకీయ పార్టీలు పెట్టే ఖర్చును కూడా అభ్యర్థుల ఖాతాలోనే జమ చేస్తారు. అంటే తా ము బలపరిచిన అభ్యర్థి గెలుపు కోసం ప్రచార సభ నిర్వహిస్తే ఆ ఖర్చు ను కూడా అభ్యర్థి ఖాతాలోనే వేస్తారు. అభ్యర్థుల ఖర్చుపై ఎప్పటికప్పు డు సర్వైవల్ టీములు, ఎన్నికల వ్యయ పరిశీలకులు వీడియోలు, ఫొటో లు చిత్రీకరించి ఖర్చును లెక్కిస్తారు. ఒకవేళ అభ్యర్థులు చేసిన ఖర్చులను తక్కువ చేసి లెక్కలు చూపించినప్పుడు వీడియోలు, ఫొటోలు చూసి సరి చేస్తారు. ఎన్నికల కోసం వాడే ప్రచార సామగ్రి, తదితర వా టికి ఎన్నికల సంఘం ధరలు నిర్ణయించింది. ఆ ధరల ప్రకారమే అభ్యర్థులు తమ ఎన్నికల ఖర్చు చూపాలి. ఎన్నికల సందర్భంగా అభ్యర్థులు బ్యానర్లు, పోస్టర్లు, కరపత్రాలు, బ్యాడ్జీలు, నమూనా బ్యాలెట్లు, తదితర ముద్రించి ఓటర్లకు పంపిణీ చేస్తుంటారు. ప్రచారానికి ఆటోలు, మైకు లు, లౌడ్‌స్పీకర్లు వినియోగిస్తుంటారు. వీటన్నింటికీ కూడా ఎన్నికల సం ఘం ధరలు నిర్ణయించింది. నిర్ణీత ధరల మేరకు అభ్యర్థులు ఖర్చును చూపించాలి.

అభివృద్ధి చేసే వారినే సర్పంచ్‌లుగా గెలిపించాలి

● నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం

చిట్యాలరూరల్, నవంబరు 7(ఆంధ్రజ్యోతి): స్థానిక సంస్థల ఎన్నికల్లో గ్రామాల్లో సమస్యలు పరిష్కరించి అభివృద్ధి చేసేవారినే సర్పంచ్‌లుగా గెలిపించాలని ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు. చిట్యాల మండలంలోని గ్రామాల్లో ఆదివారం నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో ఆయన పాల్గొని మాట్లాడారు. గ్రామాల అభివృద్ధే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజాపాలన చేపడుతుందని, గ్రామాల అభ్యున్నతికి ప్రభుత్వం కట్టుబడి ఉందని అన్నారు. ప్రతీ గ్రామంలో సమస్యలకు పరిష్కారమార్గాలు చూపుతామని, అవసరమైన మేరకు గ్రామాలకు అభివృద్ధి నిధులు మంజూరు చేయిస్తామన్నారు. మాయమాటలు చెప్పి ఓట్లు అడిగే వారి మాటలు నమ్మి మోసపోవద్దని అన్నారు. గ్రామగ్రామాన అభివృద్ధిని కాంక్షించే కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలో అధికారంలో ఉందని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి అమలు చేస్తున్నట్లు తెలిపారు. గ్రామాల్లో ఎన్నికల పోటీల్లో ఉన్న కాంగ్రెస్ పార్టీ బలపరచిన సర్పంచ్ అభ్యర్థులు, వార్డు సభ్యులను గెలిపించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డీసీసీ అధ్యక్షుడు పున్న కైలాష్ నేత, డీసీసీబీ వైస్‌చైర్మన్ ఏసీరెడ్డి దయాకర్‌రెడ్డి పాల్గొన్నారు.


చిట్యాల మండలం వెలిమినేడులో ప్రచారంలో పాల్గొన్న వేముల వీరేశం, హాజరైన ప్రజలు

ఆకారం సర్పంచులుగా

తండ్రీ కొడుకుల సేవలు

● కందాల భద్రారెడ్డి ఒక పర్యాయం
● రెండు పర్యాయాలు సర్పంచ్‌గా సమరంరెడ్డి


కందాల భద్రారెడ్డి


కందాల సమరంరెడ్డి

శాలిగౌరారం, డిసెంబరు 7 (ఆంధ్రజ్యోతి): శాలిగౌరారం మండలం ఆకారం గ్రామానికి తండ్రీ కొడుకులు సర్పంచ్‌గా పనిచేసి గ్రామాన్ని అన్ని రంగాల్లో ముందుంచారు. గ్రామానికి చెందిన కందాల భద్రారెడ్డి నకిరేకల్‌లో కోఆపరేటివ్ సహకార బ్యాంక్ మేనేజర్‌గా పని చేస్తూనే సర్పంచ్‌గా 1982 నుంచి 1989 వరకు ఎన్నికై 7 సంవత్సరాలు పనిచేశారు. భద్రారెడ్డి హయాంలోనే గ్రామంలో 33/11 కేవీ విద్యుత్ సబ్‌స్టేషన్ నిర్మాణానికి కృషి చేశారు. ఆకారం నుండి అడ్లూర్, ఆకారం నుంచి కురుమర్తి గ్రామం వరకు రోడ్డు వేయించారు. గ్రామంలో 2 వందల మందికి ఇళ్ల స్థలాల ప్లాట్లు ఇప్పించారు. 2017లో అనారోగ్యంతో భద్రారెడ్డి మృతి చెందారు. తదుపరి భద్రారెడ్డి కుమారుడు కందాల సమరంరెడ్డి 2001 నుంచి 2006 వరకు తర్వాత 2019 నుంచి 2024 వరకు ఆకారం గ్రామానికి సర్పంచ్‌గా పనిచేసి గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేశారు. ముఖ్యంగా గ్రామంలో మురికికాల్వలు, సీసీ రోడ్లు, అంతర్గత రోడ్లు, కుల సంఘాల భవనాల నిర్మాణానికి ఎంతో కృషి చేశారు. తండ్రీకొడుకులు గ్రామాభివృద్ధిని ప్రజలు గుర్తు చేసుకుంటారు. ప్రస్తుతం సమరంరెడ్డి శాలిగౌరారం మండల కాంగ్రెస్ అధ్యక్షుడిగా పని చేస్తున్నారు.

గుర్తుండేలా విందు.. మందు..

రెండు రోజుల ప్రచారంతో అభ్యర్థుల్లో టెన్షన్

శాలిగౌరారం, డిసెంబరు 7(ఆంధ్రజ్యోతి): తొలివిడత పంచాయతీ ఎన్నికలకు గడువు సమీపిస్తుండటంతో పోటీలో ఉన్న అభ్యర్థులు ప్రచార జోరును పెంచారు. నామినేషన్ల సమర్పణ సమయంలో హామీలతో నెట్టుకొచ్చిన వారు ఇప్పుడు డబ్బు మూటలు విప్పుతున్నారు. ఇంటింటికీ తిరిగి ఓట్లు అభ్యర్థించారు. మళ్లీ కలుస్తామంటూ మాట ఇచ్చారు.

లక్షల్లో ఖర్చులు.. విందులతో ప్రచారం



నామినేషన్ల ఉపసంహరణ తర్వాత ఎన్నికల బరిలో నిలిచిన సర్పంచ్, వార్డు అభ్యర్థులకు గుర్తులు కేటాయించారు. ప్రింటింగ్ ప్రెస్‌లలో కరపత్రాలు, మోడల్ బ్యాలెట్ల ముద్రించేందుకు వేలల్లో ఖర్చు చేస్తున్నారు. ఆ వెంటనే ప్రచారం ప్రారంభించారు. మద్యం, మాంసం, విందులకు వెనకాడటం లేదు. ఇతర ప్రాంతాల్లో ఉన్న ఓటర్ల వద్దకు వెళ్లి చార్జీలకు డబ్బులు ఇస్తూ సాయంత్రం సమయంలో దావతులు ఇస్తున్నారు. చిన్న గ్రామాల్లో అభ్యర్థులు ఇప్పటికే 1 నుంచి 2 లక్షల వరకు, పెద్ద గ్రామాల్లో రూ.5 లక్షల వరకు ఖర్చులు పెట్టుకున్నట్లు తెలిసింది. చాలా గ్రామాల్లో ఎన్నికల అధికారులు నిర్ణయించిన వ్యయ పరిమితి దాటిపోయింది. మిగిలింది రెండు రోజులే గ్రామ పంచాయతీ ఎన్నికల ప్రచారానికి ఆదివారం నుంచి మంగళవారం సాయంత్రం 5 గంటల వరకే ప్రచారానికి గడువు ఉంది. ఈ నేపథ్యంలో అభ్యర్థులు తమ అనుచరులతో ఇంటింటికీ తిరుగుతూ మోడల్ బ్యాలెట్లు చూపుతూ ఓట్లు అడుగుతున్నారు. కొంతమంది అభ్యర్థులు ఓటుకు ఇంత అంటూ ఇస్తున్నారు. నగదు, మోడల్ బ్యాలెట్ చేతిలో పెట్టి ఓటును అభ్యర్థిస్తున్నారు. ఎన్నికలు దగ్గర పడటంతో అభ్యర్థుల్లో టెన్షన్ మొదలై ఓటుకు డబ్బు ఆశ చూపుతున్నారు. ఈ ఒక్కసారి ఓటు వేయండి అని ప్రాధేయపడుతున్నారు. ఎన్నికలు ముందు రెండు రోజులు చాలా కీలకం. ఓటర్లను ఎలాగోలా తిప్పుకోవాలని ప్రణాళికలు వేసుకుంటున్నారు. మద్యం, నగదు పంపిణీకి సిద్ధమవుతున్నారు. వాటిని బంధువులు, మిత్రుల వద్ద దాచిపెడుతూ అవసరం ఉన్నపుడు ఓటరుకు ఇస్తున్నారు. ఏదీఏమైనా ఎన్నికలు అభ్యర్థులకు టెన్షన్‌గా ఓటర్లకు పండుగలా మారాయి.

నోటాకు ఎక్కువ ఓట్లు వస్తే?

● రెండో స్థానంలో ఉన్న అభ్యర్థి విజేత




నిడమనూరు, డిసెంబరు 7 (ఆంధ్రజ్యోతి): పంచాయతీ ఎన్నికల్లో ఎన్నికల సంఘం నోటాను ప్రవేశపెడుతోంది. బ్యాలెట్ పత్రం చివరలో నోటా గుర్తు ఉంటుంది. ఒక్క బ్యాలెట్ పేపరులో ఎనిమిది గుర్తులతో పాటు చివరలో నోటా గుర్తుకు స్థానం ఉండేలా ఏర్పాట్లు చేశారు. పై అభ్యర్థులు నచ్చకపోతే ఓటరు నోటాకు ఓటు వేయవచ్చు. పోటీలో ఉన్న అభ్యర్థుల కంటే ఒకవేళ ఎక్కువ ఓట్లు నోటాకు వచ్చినా ఎన్నికను రద్దు చేసే అవకాశం లేదు. తిరిగి పోలింగ్ నిర్వహించే పరిస్థితి లేదు. ప్రస్తుత ఎన్నికల నిబంధనల ప్రకారం నోటాకు ఎక్కువ ఓట్లు వచ్చినా రెండో స్థానంలో ఉన్న అభ్యర్థినే విజేతగా ప్రకటిస్తారు. కావున నోటాకు ఎక్కువ మంది ఓట్లు వేసినా నోటా గెలిచినట్లు ప్రకటించరు. బరిలో ఉన్న అభ్యర్థుల కన్నా నోటాకు అత్యధికంగా ఓట్లు వస్తే ఆ ఎన్నిక ఫలితాన్ని రద్దు చేసి మళ్లీ పోలింగ్ నిర్వహించాలని గతంలో సుప్రీంకోర్టులో ఓ పిటిషన్ దాఖలైంది. ఈ అంశాన్ని పరిశీలించిన కోర్టు ఎన్నికల సంఘానికి నోటీసులు జారీ చేసింది. అయినా ఇప్పటివరకు సదరు అంశాలపై ఎన్నికల సంఘం ఎలాంటి నిర్ణయం తీసుకోలేదు. దీంతో నోటాకు ఎక్కువ ఓట్లు వచ్చినా రెండో స్థానంలో అభ్యర్థి గెలిచినట్లు ప్రకటిస్తారు.

ముగిసిన పంచాయతీ నామినేషన్ల ప్రక్రియ

దేవరకొండ, డిసెంబరు 7(ఆంధ్రజ్యోతి): దేవరకొండ డివిజన్‌లో ఈ నెల 17వ తేదీన జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికలకు మూడో విడత నామినేషన్ల ప్రకియ ఈ నెల 5వ తేదీతో ముగిసింది. అధికారులు నామినేషన్ల పరిశీలన, తిరస్కరణల ప్రక్రియ కొనసాగుతోంది. డివిజన్‌లోని 9 మండలాల్లో 269 గ్రామపంచాయతీలకు, 2206 వార్డులకు ఎన్నికలు జరుగనున్నాయి. నామినేషన్‌ల పర్వం ముగియడంతో గెలిచే అభ్యర్థులను పోటీలో నిలిపేందుకు ప్రధాన పార్టీలు సన్నద్ధమవుతున్నాయి. అధికార కాంగ్రెస్ పార్టీ ప్రజాపాలన విజయోత్సవ సభకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి హాజరుకావడం, సభ విజయవంతం కావడంతో కాంగ్రెస్ వర్గాల్లో ఉత్సాహం నెలకొంది. నియోజకవర్గంలో అత్యధిక స్థానాలను కైవసం చేసుకుంటామని, అందుకు ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలే కారణమని కాంగ్రెస్ నేతలు ప్రచారం చేస్తూ ముందుకు వెళ్తున్నారు. గెలిచే అభ్యర్థులనే సర్పంచ్‌గా బరిలో దింపేందుకు ఎమ్మెల్యే బాలునాయక్ ముఖ్య నాయకులతో చర్చలు జరిపే పనిలో నిమగ్నమయ్యారు. బీఆర్ఎస్ నుంచి బలమైన అభ్యర్థులను నిలిపేందుకు ఆ పార్టీ సన్నద్ధమవుతుంది. బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు, దేవరకొండ మాజీ ఎమ్మెల్యే రవీంద్రకుమార్ నియోజకవర్గంలోని గ్రామాల్లో పర్యటిస్తూ గెలిచే అభ్యర్థులనే బరిలో దింపేందుకు సిద్ధపడుతున్నారు. అందుకుగాను బీఆర్ఎస్ ముఖ్య నేతలతో సమావేశాలు నిర్వహిస్తూ చర్చిస్తున్నారు. బీజేపీ జిల్లా అధ్యక్షుడు నాగం వర్షిత్‌రెడ్డి నియోజకవర్గంలో పర్యటించి డివిజన్‌లోని ప్రతీ మండలానికి ఒక జిల్లా నాయకుడిని ఎంపిక చేసి అత్యధిక స్థానాలను బీజేపీ అభ్యర్థులు గెలిపించుకునేలా ప్రణాళికలు సిద్ధం చేశారు. దేవరకొండ నియోజకవర్గంలో పట్టున్న సీపీఐ కాంగ్రెస్‌తో కలిసి ఎన్నికల్లో పోటీ చేసేందుకు సిద్ధమవుతుంది. సీపీఎం రాష్ట్ర కార్యదర్శి నారి ఐలయ్య, కంభాలపల్లి ఆనంద్, వెంకటయ్యలు ముఖ్య నాయకులతో సమావేశాలు ఏర్పాటు చేసి తమ బలమున్న చోట అభ్యర్థులను నిలిపేందుకు సిద్ధమవుతున్నారు. ముఖ్యంగా కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీల నుంచి సర్పంచ్‌గా పోటీ చేసేందుకు అధిక సంఖ్యలో పోటీ పడుతున్నారు.

ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY



నల్లగొండ


సోమవారం 8 డిసెంబరు 2025

*** గరిష్ఠం 27.5 కనిష్ఠం 15.8

ప్రాజెక్టుల నీటిమట్టం

ప్రాజెక్టు	పూర్తిస్థాయి	ప్రస్తుతం	ఇన్‌ఫ్లో	అవుట్‌ఫ్లో
	నీటి మట్టం (అడుగులు)		(క్యూసెక్కులు)	
సాగర్ (టీఎంసీలు)	590 (312.0450)	578 (277.2460)	20,167	20,167
మూసీ (టీఎంసీలు)	645 (4.46)	644.60 (4.41)	232.86	850.82
పులిచింతల (టీఎంసీలు)	175 (45.77)	173.882 (43.0354)	2,000	3,400

చికెన్ ధరలు | లైవ్ : రూ.140 | డ్రెస్ : రూ.220 | స్కిన్‌లెస్ : రూ.240



అంతటా తిరుగుబాట్లు

గ్రామపంచాయతీ ఎన్నికల్లో అభ్యర్థుల పోకడ ప్రధాన నేతలకు తలనొప్పిగా మారింది. ఉమ్మడి జిల్లాలో మొదటి, రెండో విడత ఎన్నికలు జరిగే పలు గ్రామాల్లో అభ్యర్థుల ఎంపిక విషయంలో ఏకాభిప్రాయం కుదరడం లేదు. ఎమ్మెల్యేలు సైతం బుజ్జగింపులకు దిగినా ఫలితం లేకపోవడంతో కాంగ్రెస్ నాయకుల మధ్యే సర్పంచ్ పదవికి పోటీ నెలకొంది.

● ఆంధ్రజ్యోతి ప్రతినిధి, నల్లగొండ

- అధికార పార్టీలోనే అధికం
- పలుచోట్ల కాంగ్రెస్ నాయకుల మధ్యే ఢీ
- ఎమ్మెల్యేలు బుజ్జగించినా ససేమిరా
- వలస నాయకులున్నచోటే తలనొప్పిగా మారిందంటున్న పాత నేతలు
- అధికారిక అభ్యర్థులు గెలవాలంటే చెమటోడ్చాల్సిందే

ఉమ్మడి జిల్లాలో అసెంబ్లీ, లోక్‌సభ ఎన్నికలకు ముందు కాంగ్రెస్‌లోకి వలస వచ్చిన నాయకులు, పాత కాంగ్రెస్ నాయకులు ఇరువురూ సర్పంచ్ అభ్యర్థిత్వాలకు మద్దతు కోరడంతో ఎమ్మెల్యేలకు సంకటస్థితి ఎదురైంది. పోటీపడే అభ్యర్థులను బుజ్జగించి, భవిష్యత్‌లో సమాన స్థాయిలో గౌరవం దక్కేలా చూస్తామనే హామీ ఇచ్చినా నాయకులు ససేమిరా అనడంతో ఆయా గ్రామాల్లో ఇరువర్గాలు బరిలో దిగడంతో పోటీ తీవ్రత పెరిగింది. ఓ వైపు తిరుగుబాటు అభ్యర్థులను, మరోవైపు ప్రతిపక్ష బీఆర్‌ఎస్ మద్దతుదారులను ఎదుర్కోవాల్సి రావడంతో పలు పంచాయతీల్లో అధికారిక అభ్యర్థుల కోసం ఎమ్మెల్యేలు, ముఖ్యనేతలు ప్రచార రంగంలోకి దిగడమేగాక వారి గెలుపుకోసం ఆర్థికంగానూ ఆదుకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. కాంగ్రెస్ నుంచి ఇద్దరేసి అభ్యర్థులు బరిలో దిగిన సందర్భాన్ని అవకాశంగా తీసుకున్న బీఆర్‌ఎస్ నాయకులు కొన్నిచోట్ల కాంగ్రెస్‌లో తిరుగుబాటు అభ్యర్థులకు మద్దతిస్తూ పార్టీ అభ్యర్థులను పోటీలో నిలపలేదు. మరికొన్ని చోట్ల కాంగ్రెస్ అభ్యర్థిత్వం దక్కనివారికి గులాబీ కండువాలు కప్పి తమ అభ్యర్థులుగా బరిలో నిలిపింది. ఇలాంటి పరిస్థితి గతంలో ఎన్నడూ జరగలేదని, ఈ దఫా కీలకమైన నేతలున్న నియోజకవర్గాల్లోనూ ఈ పరిస్థితి తలెత్తడంపై పార్టీ కీలక నేతలు సమీక్షించాలని, ఇలాగే కొనసాగితే భవిష్యత్ ఇబ్బందికరమేననే అభిప్రాయం కార్యకర్తల్లో వ్యక్తమవుతోంది.

● నల్లగొండ అసెంబ్లీ నియోజకవర్గంలో ముశంపల్లి, గుండ్లపల్లి, రాజుపేట, గంగన్నపాలెం, జొన్నలగడ్డవారిగూడెం, బోయినపల్లి, రేగట్టె, కురంపల్లి, బాలసాయిగూడెం, దోరేపల్లిలలో కాంగ్రెస్ నుంచి ఇద్దరు, ముగ్గురు అభ్యర్థులు సర్పంచ్ పదవికి పోటీపడుతున్నారు. ముశంపల్లిలో ఏకంగా ఐదుగురు అభ్యర్థులు కాంగ్రెస్ వారే కావడంతో గ్రామంలో ఆసక్తికర చర్చ సాగుతోంది.

● నకిరేకల్ నియోజకవర్గంలో కట్టంగూరు, కలిమెర, భాస్కర్లబాయి, చెర్వుఅన్నారం, ఎరసానిగూడెం, ఇస్మాయిల్‌పల్లి, నారగూడెం, పిట్టంపల్లి, పందెనపల్లి, చెరుకుపల్లి, కాసనగోడు, సంకెనపల్లి, కొండపాకోనిగూడెం, మాండ్ర, తొండ్లాయిగూడెం, అక్కెనపల్లి, గోప్లాయిపల్లిలో కాంగ్రెస్ నుంచి

మిగతా 7వ పేజీలో...

ఉపసర్పంచ్ పదవీ కీలకమే



- పలు పంచాయతీల్లో ఆ పదవికి డిమాండ్ 6
- మహిళా సర్పంచ్‌లు ఉన్న చోట మరింత పోటీ

ఏకగ్రీవాలు.. అయితే మాకేంటి?



- ఓటర్ల లిస్టు ప్రకారం డబ్బులు అందాల్సిందేనంటున్న ఓటర్లు
- పోటీ ఉన్న చోట పండుగ వాతావరణం 6
- ఏకగ్రీవ ప్రాంతాల్లో డబ్బు, మందు, విందులు లేవు..

నాడు సమితులు ఉండేవి 6

రెండో విడతలో 32 పంచాయతీలు ఏకగ్రీవం

నల్లగొండ, డిసెంబరు 7 (ఆంధ్రజ్యోతి): జిల్లాలో రెండో విడత గ్రామపంచాయతీ ఎన్నికల్లో మిర్యాలగూడ డివిజన్‌లో శనివారం నామినేషన్ల ఉపసంహరణ పూర్తికాగా, 32 గ్రామ పంచాయతీల సర్పంచ్ పదవులు ఏకగ్రీవమయ్యాయి. రెండో విడతలో మిర్యాలగూడ డివిజన్ పది మండలాల్లో 282 గ్రామపంచాయతీలు, 2,418 వార్డు స్థానాలకు ఎన్నికలు జరగనున్నాయి. ఏకగ్రీవం అయిన పంచాయతీలు మినహా మిగతా సర్పంచ్, వార్డు స్థానాలకు ఈ నెల 14న ఉదయం 7గంటల నుంచి మధ్యాహ్నం 1గంట వరకు పోలింగ్ నిర్వహించి, అదే రోజు ఓట్ల లెక్కింపు చేపట్టనున్నారు. వెనువెంటనే విజేతను ప్రకటించడంతో పాటు ఉపసర్పంచ్ ఎన్నికలను నిర్వహిస్తారు.

ఏకగ్రీవ పంచాయతీలు ఇలా..

అడవిదేవులపల్లి మండలంలో నల్లమెట్టతండా, అనుముల మండలంలో కాశవారిగూడెం, నాయుడుపాలెం, పంగవానికుంటతండా, దామరచర్లలో తిమ్మాపురం, మాడ్గులపల్లి మండలంలో చెర్వుపల్లి, కొత్తగూడెం, దాచారం, పోరెడ్డి, మిర్యాలగూడలో కుంటకిందితండా, పెద్దవూరలో జయరాంతండా, పుల్యాతండా ఏకగ్రీవమయ్యాయి. తిరుమలగిసాగర్‌లో పెద్దబావితండా, జువ్విచెట్టుతండా, గరికేనటితండా, తూనికుంట్ల, కీచ్యాతండా, తిమ్మాయిపాలెం, నాయకునితండా, సీత్లాతండా, సపావత్ తండా, గోడుమరక, పిల్లిగుండ్లతండా, జాల్‌తండా ఏకగ్రీవమయ్యాయి. అదేవిధంగా త్రిపురారం మండలంలో అల్వాల్‌పహాడ్, బడాయిగడ్డ, కుంకుడుచెట్టు తండా, లోక్యతండా, మద్రిగూడ, రూప్లాతండా, సత్యంపహాడ్‌తండా, వస్రంతండా పంచాయతీల సర్పంచ్ పదవులు ఏకగ్రీవమయ్యాయి.

జిల్లాలో ఏకగ్రీవాలు ఇలా..

మండలం	పంచాయతీలు	ఏకగ్రీవాలు
అడవిదేవులపల్లి	13	1
అనుముల	24	3
దామరచర్ల	35	1
మాడ్గులపల్లి	28	4
మిర్యాలగూడ	46	1
పెద్దవూర	28	2
తిరుమలగిసాగర్	35	12
త్రిపురారం	32	8
నిడమనూరు	29	0
వేములపల్లి	12	0
మొత్తం	282	32

సాగర్ ఎడమకాల్వ ఆయకట్టుకు యాసంగి సాగునీటి విడుదల

● జనవరి 2వ తేదీ వరకు మొదటి విడత ● జనవరి 9 నుంచి రెండో విడత

● మొత్తం ఏడు విడతల్లో సాగునీటి విడుదలకు షెడ్యూల్ 6

మిర్యాలగూడ డివిజన్‌లో ఎన్నికల సిబ్బందికి ర్యాండమైజేషన్ పూర్తి



సమావేశంలో మాట్లాడుతున్న ఎన్నికల జిల్లా పరిశీలకురాలు కొర్ర లక్ష్మి, పాల్గొన్న కలెక్టర్ ఇలా త్రిపాఠి

నల్లగొండ, డిసెంబరు 7 (ఆంధ్రజ్యోతి): జిల్లాలో రెండో విడత గ్రామపంచాయతీ ఎన్నికలు జరగనున్న మిర్యాలగూడ డివిజన్‌లో విధులు నిర్వహించనున్న సిబ్బంది ర్యాండమైజేషన్ కార్యక్రమాన్ని ఆదివారం గ్రామపంచాయతీ ఎన్నికల జిల్లా సాధారణ పరిశీలకురాలు, ఐఏఎస్ అధికారి కొర్ర లక్ష్మి ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ ఛాంబర్‌లో నిర్వహించారు. కలెక్టర్ ఇలా త్రిపాఠితో పాటు, స్థానిక సంస్థల ఇన్‌చార్జి అదనపు కలెక్టర్ నారాయణ అమిత్, రెవెన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, జిల్లా పంచాయతీ అధికారి వెంకయ్య, జడ్పీసీఈవో శ్రీనివాస రావు, డీఈవో భిక్షపతి హాజరైన ఈ ర్యాండమైజేషన్ కార్యక్రమంలో మిర్యాలగూడ డివిజన్ పరిధిలోని మండలాల్లో విధులు నిర్వహించే పోలింగ్ సిబ్బంది ర్యాండమైజేషన్ నిర్వహించారు. కాగా రెండో విడత మిర్యాలగూడ డివిజన్‌లోని అడవిదేవులపల్లి, అనుముల, దామరచర్ల, మాడ్గులపల్లి, మిర్యాలగూడ, నిడమనూరు, పెద్దవూర, తిరుమలగిరి సాగర్, త్రిపురారం వేములపల్లి మండలాల్లో 2,418 పోలింగ్ కేంద్రాల్లో రెండో రెండో విడత ఎన్నికలు జరగనున్నాయి. ఈ ఎన్నికల్లో విధులు నిర్వహించేందుకు పీవో, ఓపీవో, రెండో ఓపీవో, మూడో ఓపీవోలు మొత్తం కలుపుకొని 2,898 మంది పీవోలు, 3,334 మంది ఓపీవోలు (20 శాతం రిజర్వ్ కలుపుకొని) అవసరం కాగా, ఆ మేరకు ర్యాండమైజేషన్ ప్రక్రియ నిర్వహించారు. మొత్తం 2,418 టీములు ఈ రెండో విడత ఎన్నికలలో విధులు నిర్వహించనున్నాయి. ఎన్నికల పరిశీలకురాలు ర్యాండమైజేషన్ కార్యక్రమాన్ని పూర్తిగా, క్షుణ్ణంగా పరిశీలించిన మీదట టీ పూర్తి చేశారు. కలెక్టర్ కార్యాలయ ఏవో మోతీలాల్, ఈ జిల్లా మేనేజర్ దుర్గారావు, నేషనల్ ఇన్ఫర్మేటిక్ సెంటర్ ప్రతినిధి ప్రేమ్ పాల్గొన్నారు.

కాంగ్రెస్ పాలనలో అభివృద్ధి శూన్యం

● బీఆర్‌ఎస్ జిల్లా అధ్యక్షుడు రవీంద్రకుమార్



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న రవీంద్రకుమార్

దేవరకొండ, డిసెంబరు 7(ఆంధ్రజ్యోతి): బీఆర్‌ఎస్ పాలనలో ముఖ్యమంత్రిగా కేసీఆర్ రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేశారని, రెండేళ్ల కాంగ్రెస్ పాలనలో చేసిన అభివృద్ధి శూన్యమని బీఆర్‌ఎస్ జిల్లా అధ్యక్షుడు, దేవరకొండ మాజీ ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్ విమర్శించారు. దేవరకొండలో ఆయన నివాసంలో ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. రెండేళ్లుగా కేసీఆర్‌పై, బీఆర్‌ఎస్ పార్టీపై పడి ఏడవడం తప్పా చేసిన అభివృద్ధి ఏముందని సీఎం రేవంత్‌రెడ్డిని ప్రశ్నించారు. విజయోత్సవాలు అంటూ విచ్చలవిడిగా తిరుగుతూ చేయనిది చేసినట్లు అబద్ధపు ప్రచారం చేస్తున్నారని విమర్శించారు. కేసీఆర్ అందించిన సంక్షేమ ఫలాలు ప్రజలు మర్చిపోరని ఆయన తెలిపారు. రెండేళ్ల పాలనలో ఒక ఎకరానికి కూడ నీళ్ల ఇవ్వని ప్రభుత్వం, మంత్రులు నీటిపారుదల గురించి మాట్లాడుతున్నారని అన్నారు. ఎస్‌ఎల్‌బీసీ సొరంగంలో చిక్కుకున్న శవాలను బయటకు తీయలేని అసమర్థత ప్రభుత్వం అన్నారు. కేసీఆర్ పాలనలో రాష్ట్రం అభివృద్ధి చెందిందన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీఆర్‌ఎస్ అభ్యర్థులు విజయం సాధిస్తారని అన్నారు. ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలను అమలు చేయలేని చేతగాని ప్రభుత్వం కాంగ్రెస్ అని ఆయన ఆరోపించారు. ప్రాజెక్టులకు నిధులు కేటాయించి మాటలు చెప్పకుండా ప్రాజెక్టు పనులను పూర్తిచేసి రైతులకు సాగునీరు అందించాలన్నారు. సమావేశంలో బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు టీవీఎన్ రెడ్డి, వల్లపురెడ్డి, దస్రూనాయక్, రాజు, కృష్ణ, జానిబాబా, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల హామీలను అమలుచేయాలి

● కేంద్ర బొగ్గు గనులు, పర్యాటకశాఖ మంత్రి కిషన్‌రెడ్డి



నల్లగొండలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి, పాల్గొన్న జిల్లా అధ్యక్షుడు వర్షిత్‌రెడ్డి, నాయకులు

రామగిరి, డిసెంబరు 7 (ఆంధ్రజ్యోతి): ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను సీఎం రేవంత్‌రెడ్డి అమలు చేయాలని కేంద్ర బొగ్గు గనుల, పర్యాటకశాఖ మంత్రి కిషన్‌రెడ్డి డిమాండ్ చేశారు. జిల్లా కేంద్రంలో బీజేపీ కార్యాలయంలో ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. పార్టీ ఫిరాయింపుల విషయంలో నాడు కేసీఆర్ అవలంబించిన పద్ధతే నేడు రేవంత్‌రెడ్డి కూడా అవలంబిస్తున్నాడని అన్నారు. దేవుళ్ల మీద ఓట్లు వేసి చేసిన హామీలను ఎన్ని నెరవేర్చారో చెప్పాలని డిమాండ్ చేశారు. ఉచిత బస్సు మినహా ఏ ఒక్క హామీని కూడా అమలు చేయలేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం గద్దెనెక్కి రెండేళ్లు కావొస్తుందని అయితే ఈ రెండేళ్ల కాలంలో ఏ అభివృద్ధి చేశారని విజయోత్సవ సంబరాలు చేసుకుంటున్నారని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం గద్దెనెక్కాక భూ దందాలు, లిక్కర్ మాఫియాలు పెరిగాయని ఆరోపించారు. ప్రభుత్వ భూములు విక్రయించకుంటే పూట గడవని పరిస్థితి నేడు కాంగ్రెస్ ప్రభుత్వానికి ఏర్పడిందన్నారు. బెల్టు దుకాణాలు రద్దు చేస్తానని చెప్పిన కాంగ్రెస్ ప్రభుత్వం వాటిని మరింత ప్రోత్సహించిందే తప్ప రద్దు చేయలేదన్నారు. గత కేసీఆర్ పాలన, ఇప్పటి రేవంత్ పాలన ఒకే విధంగా ఉందన్నారు. అవినీతి అక్రమాలను ప్రోత్సహించిందన్నారు. కేసీఆర్ పాలనలో కేంద్రీకృతమైన అవినీతి ఉంటే రేవంత్ పాలనలో వికేంద్రీకరణమైన అవినీతి జరుగుతోందన్నారు.

పంపకాల విషయాల కోసమే మంత్రివర్గ సమావేశాలు

బీఆర్‌ఎస్ హయాంలో కేసీఆర్ కుటుంబం అవినీతి జరిగితే రేవంత్ పాలనలో మంత్రులు, ఎమ్మెల్యేలు ఎవరికి వారు దుకాణాలు పెట్టుకుని అవినీతికి పాల్పడుతున్నారని ఆరోపించారు. పంపకాలు విషయాల కోసమే మంత్రి వర్గ సమావేశాలు జరుగుతున్నాయని ఆయన ఆరోపించారు. కేసీఆర్ ఏ రకంగా పార్టీ ఫిరాయింపులను ప్రోత్సహించాడో నేడు రేవంత్ కూడా ఇతర పార్టీ నాయకులకు మంత్రి పదవులను ఇస్తూ పార్టీ ఫిరాయింపులను ప్రోత్సాహిస్తున్నాడని విమర్శించారు. ఈ రెండు పార్టీలకు ఎలాంటి తేడా లేదన్నారు. కేసీఆర్, రేవంత్‌రెడ్డి తమకు తామే మేధావి అన్నట్లుగా అభివర్ణించుకుంటున్నారని విమర్శించారు. సన్న బియ్యంలో కేంద్ర ప్రభుత్వం రూ.43 ఖర్చు భరిస్తుంటే రాష్ట్ర ప్రభుత్వం రూ.15 మాత్రమే భరిస్తూ పథకాన్ని అమలు చేస్తుందని అన్నారు.

ఇందిరమ్మ ఇళ్లకు కేంద్రమే రూ. 1.5లక్షలు ఇస్తోంది

ఇందిరమ్మ ఇళ్ల పథకంలో కూడా ఒక్కో ఇంటికి కేంద్ర ప్రభుత్వం రూ.లక్షన్నర భరిస్తుందన్నారు.

ఆడపిల్లలకు స్కూటీ పథకం, తులం బంగారం పథకం, రైతు బోనస్ ఏమైందని ప్రశ్నించారు. ఈ రెండేళ్ల కాలంలో ఎన్ని హామీలను నెరవేర్చారో చెప్పాలని డిమాండ్ చేశారు. పథకాలను అమలు చేయకున్నా కూడా భూదందాలను, లిక్కర్ మాఫీయాను చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విజయవంతమైంది విమర్శించారు. సమావేశంలో బీజేపీ జిల్లా అధ్యక్షుడు నాగం వర్షిత్‌రెడ్డి, రాష్ట్ర కార్యదర్శి మాదగాని శ్రీనివాస్ గౌడ్, హైదరాబాద్ సెంట్రల్ ఇన్‌చార్జి వీరెల్లి చంద్రశేఖర్, కిసాన్ మోర్చా జాతీయ నాయకులు గోలి మధుసూదన్‌రెడ్డి, రాష్ట్ర నాయకులు కాసర్ల వెంకటేశ్వర్లు, తోటిపల్లి రవి, కన్మంతరెడ్డి శ్రీదేవిరెడ్డి, జిల్లా ఇన్‌చార్జి ఉదయ్ ప్రతాప్, పట్టణ అధ్యక్షులు గడ్డం మహేశ్, మిర్యాల వెంకటేశం, ప్రధాన కార్యదర్శులు పోతేపాక లింగస్వామి, మండలి వెంకన్న, కంచర్ల విద్యాసాగర్‌రెడ్డి ఉన్నారు.

సీఎం రేవంత్‌రెడ్డి ప్రజాధనం దుర్వినియోగం చేశారు

● బీసీ సంక్షేమసంఘం రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్‌గౌడ్



దేవరకొండలో నిర్వహించిన సమావేశంలో మాట్లాడుతున్న శ్రీనివాస్‌గౌడ్

దేవరకొండ, డిసెంబరు 7(ఆంధ్రజ్యోతి): ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రజాపాలన విజయోత్సవ బహిరంగ సభకు వచ్చి స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీల 42శాతం రిజర్వేషన్లపై మాట మాట్లాడకుండా మోసం చేసి ప్రజాధనాన్ని దుర్వినియోగం చేశాడని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి చింతపల్లి శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. దేవరకొండలో ఆదివారం జరిగిన బీసీ సంక్షేమ సంఘం ముఖ్య నాయకుల సమావేశంలో మాట్లాడారు. దేవరకొండ సభకు వచ్చిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి బీసీ రిజర్వేషన్ల కోసం అమరుడైన సాయి ఈశ్వ రాచారికి శ్రద్ధాంజలి, మౌనం పాటించకపోవడం బాధాకరమన్నారు. బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ గురుకులాలు, సంక్షేమ హాస్టళ్లకు సొంత భవనాలు నిర్మించాలని, రూ.6,500 కోట్ల విద్యార్థుల ఫీజు బకాయిలు, ఫీజు రీయింబర్స్‌మెంట్స్ విడుదల చేయాలని డి మాండ్ చేశారు. బహిరంగ సభపెట్టి బీసీలకు ఎలాంటి హామీలు ఇవ్వకుండా ప్రజాధనాన్ని దుర్వినియోగం చేశారని అన్నారు. బీసీలకు 42శాతం రిజర్వేషన్లు చట్టబద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. సమావేశంలో బీసీ సంక్షేమసంఘం నాయకులు పున్న వెంకటేష్, శ్రీనివాసచారి, భాషానాయక్, శివగౌడ్, ఖాదర్‌బాబా, చంద్రమౌళి తదితరులు పాల్గొన్నారు.

ఓటు హక్కును స్వేచ్ఛగా వినియోగించుకోవాలి

● మిర్యాలగూడ డీఎస్పీ రాజశేఖర్‌రాజు



గ్రామస్థులకు అవగాహన కల్పిస్తున్న డీఎస్పీ రాజశేఖర్‌రాజు

మిర్యాలగూడరూరల్, డిసెంబరు 7(ఆంధ్రజ్యోతి): గ్రామపంచాయతీ ఎన్నికల్లో ప్రజలు స్వేచ్ఛగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని డీఎస్పీ రాజశేఖర్‌రాజు అన్నారు. ఆదివారం గ్రామపంచాయతీ ఎన్నికల నేపథ్యంలో మండలంలో సమస్యాత్మక గ్రామాలైన తడకమళ్ల, తక్కెళ్లపాడు, యాదగిరిపల్లితో పాటు ఇతర గ్రామాల్లో పోలీసులు ఫ్లాగ్‌మార్చ్ నిర్వహించారు. ఈ సందర్భంగా డీఎస్పీ రాజశేఖర్‌రాజు మాట్లాడుతూ ప్రజలు ఎలాంటి, ఎవరి ప్రలోభాలకు, భయానికి లోనుకాకుండా స్వేచ్ఛగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని సూచించారు. ఎవరైనా ఎన్నికల సమయంలో ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తే కఠినచర్యలు తప్పవని హెచ్చరించారు. ఆయన వెంట సీఐ పీఎన్‌డీ.ప్రసాద్, ఎస్‌ఐ లక్ష్మయ్య, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

గ్రామాల్లో తాయిలాల తంతు

● మొదలైన డబ్బు, మద్యం పంపిణీ ● ఇతర ప్రాంతాల్లోని ఓటర్లకు డబ్బుతో పాటు రవాణా ఖర్చులు



పంచాయతీ ఎన్నికల కోలాహలం గ్రామాల్లో మొదలైంది. మొదటి విడత ఎన్నికలకు సంబంధించిన గడువు సమీపిస్తుండడంతో అభ్యర్థులు ఓటర్లను మచ్చిక చేసుకునే పనిలో నిమగ్నమయ్యారు. గ్రామాల్లో వార్డులు, కులాల వారీగా ఓటర్ల వివరాలు సేకరించి వారికి డబ్బు, మద్యం పంపిణీ చేస్తున్నారు. ముందుగా ఒక విడత మద్యం పంపిణీ చేస్తున్నారు.

(ఆంధ్రజ్యోతి-సూర్యాపేట(కలెక్టరేట్)

ఒక్కో ఓటుకు క్వార్టర్ మద్యం కానీ, ఒక బీరు కాని అందిస్తున్నారు. అదేవిధంగా కొంతమంది తటస్థ ఓటర్లకు ముందుగానే డబ్బులు ముట్టచెబుతున్నారు. ఎన్నికల సమయం సమీపిస్తుండడంతో గ్రామాల్లో ఎక్కడచూసినా సందడి నెలకొంది. ఒక్కో గ్రామంలో ఒక్కో విధంగా అభ్యర్థుల ఆర్థిక బలాలను బట్టి ఓటుకు రూ.1000 నుంచి రూ.2 వేల వరకు పంపిణీ చేస్తున్నారు. పలుగ్రామాల్లో ముందుగా మద్యం మాత్రమే పంపిణీ చేసి ఎన్నికల ముందు రోజు డబ్బులు పంపిణీ చేసేందుకు అన్ని ఏర్పాట్లు సిద్ధం చేసుకుంటున్నారు. పలు గ్రామాల్లో వార్డుల వారీగా మాంసం, చికెన్ పంపిణీ చేస్తున్నారు.

ఇతర ప్రాంతాల్లోని ఓటర్ల వివరాల సేకరణ

గ్రామానికి చెందిన కొంతమంది ఓటర్లు వివిధ పనులు, వ్యాపారాలు, ఉద్యోగాల నిమిత్తం ఇతర ప్రాంతాల్లో నివసిస్తున్నారు. కాకపోతే వారి ఓట్లు స్వగ్రామంలో ఉన్నాయి. దీంతో గ్రామపంచాయతీ ఎన్నికల్లో ప్రతీ ఓటు ఎంతో కీలకం. అందు కోసం ఇతర ప్రాంతాల్లోని ఓటర్ల వివరాలను అభ్యర్థులు సేకరిస్తున్నారు. కొంతమంది ఇప్పటికే ఇతరప్రాంతాల్లో ఉన్న ఓటర్లకు రవాణా ఖర్చుల కింద కొంత మొత్తంలో నేరుగా, ఆన్‌లైన్‌లో పంపించారు. ఇతర ప్రాంతాల ఓటర్లకు రవాణా ఖర్చులతో పాటు గ్రామంలో ఓటర్లకు ఇచ్చే డబ్బులు కూడా ఇచ్చే విధంగా చర్యలు చేపడుతున్నారు. ఇతర ప్రాంతాల ఓటర్లను పోలింగ్ రోజు గ్రామానికి రప్పించి వారి చేత ఓటు వేయించి తిరిగి వారిని పంపించే బాధ్యతను గ్రామానికి చెందిన పలువురికి అప్పగిస్తున్నారు. కొంతమంది అభ్యర్థులు ఇతర ప్రాంతాల ఓటర్లకు ఏకంగా ప్రత్యేక వాహనాలను సమకూర్చుతున్నారు. అదేవిధంగా పోలింగ్ రోజున వారికి ప్రత్యేకంగా భోజనవసతి ఏర్పాటు చేస్తున్నారు.

● ఖర్చు...ఇంతింతై

గ్రామపంచాయతీ ఎన్నికల్లో అభ్యర్థులకు ఎన్నికల ఖర్చు తడిసిమోపడుకానుంది. జనరల్ స్థానాలతో పాటు రిజర్వ్ స్థానాల్లో సైతం ఖర్చు పెద్దఎత్తున చేస్తున్నారు. ఆర్థికంగా లేకపోయినా ఎన్నికల్లో విజయం కోసం అప్పులు చేస్తున్నారు. కొంతమంది అభ్యర్థులు వారికి ఉన్న ఇంటి స్థలాలు, వ్యవసాయ భూములను విక్రయించడం, తనఖా పెట్టి డబ్బులు సమకూర్చుకున్నారు. దీంతో సాధారణ గ్రామాల్లో కూడా సర్పంచ్ అభ్యర్థులకు కనీసం రూ.15లక్షల నుంచి గ్రామంలోని ఓటర్ల సంఖ్యను బట్టి రూ.50 లక్షలకు పైగా ఖర్చు కానుంది.

రేపు రక్తదాన శిబిరం

కొండమల్లేపల్లి, డిసెంబరు 7(ఆంధ్రజ్యోతి): కొండమల్లేపల్లి పట్టణంలో కేఎంపీ హెల్పింగ్ హ్యాండ్స్ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో మంగళవారం పట్టణంలోని ఎస్వీ కాంప్లెక్స్‌లో రక్తదాన శిబిరం నిర్వహిస్తున్నట్లు కెఎంపీ హెల్పింగ్ హ్యాండ్స్ నిర్వాహకులు ఏరుకొండ రాము, కూన భానుచందర్, అంజి తెలిపారు. పట్టణంలో ఆదివారం వారు విలేకరులతో మాట్లాడారు. కూన భానుచందర్ తండ్రి కూన విజయ్‌కుమార్ జ్ఞాపకార్థం నిర్వహించే రక్తదాన శిబిరంలో 18 సంవత్సరాలు నిండిన యువతీ యువకులు పాల్గొని విజయవంతం చేయాలని వారు కోరారు.

ఎన్నికల నిబంధనలు కఠినం

● ఖర్చు చేసిన ప్రతి రూపాయి లెక్క చెప్పాల్సిందే

● అభ్యర్థులకు ప్రత్యేక బ్యాంకు అకౌంట్లు



నిడమనూరు, డిసెంబరు 7(ఆంధ్రజ్యోతి): మూడు విడతల వారీగా ఈ నెల 11, 14, 17 తేదీల్లో జరగనున్న గ్రామ పంచాయతీ ఎన్నికలకు అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. నామినేషన్ల పర్వం కూడా ముగియడంతో బరిలో ఉన్న అభ్యర్థులు ప్రచారంపై దృష్టి పెట్టారు. స్థానిక సంస్థల ఎన్నికల నియమ నిబంధనలను ఈసీ కఠినం చేసింది. ఎన్నికల్లో పోటీ చేస్తున్న ప్రతీ అభ్యర్థి నిబంధనలు ఖచ్చితంగా పాటించేలా చేసింది. అభ్యర్థులు తెలిసి తెలియక వాటిని ఉల్లంఘిస్తే ఇబ్బందులు పడాల్సి ఉంటుంది. ముఖ్యంగా అభ్యర్థులు తమ ఎన్నికల నామినేషన్లు దాఖలు చేసిన రోజు నుంచి పక్కాగా లెక్కలు పరిగణలోకి వస్తాయి. ఎన్నికల సందర్భంగా అభ్యర్థులు ఖర్చు పెట్టిన ప్రతీ రూపాయి కూడా లెక్కలోకి వస్తుంది. ఎవరు చూస్తారులే అంటూ నిర్లక్ష్యం చేస్తే గెలిచాక కూడా పదవి ఊడిపోయే ప్రమాదం కూడా ఉంటుంది. దీంతో పాటు మరో మూడేళ్ల పాటు ఏ ఎన్నికల్లో పోటీ చేయకుండా అనర్హత కూడా విధించే అవకాశం ఉంది. ఈ మేరకు గ్రామ పంచాయతీ ఎన్నికల్లో పోటీ చేస్తున్న ప్రతీ అభ్యర్థి తమ ఎన్నికల ప్రచారంలో భాగంగా చేసే ప్రతీ ఖర్చు వివరాలను ఎన్నికల సంఘానికి తప్పకుండా గడువులోగా తెలియజేయాల్సిన అవసరం ఉంది.

నూతన ఖాతా ద్వారానే...

ఎన్నికలకు సంబంధించిన ఖర్చులను కొత్త బ్యాంకు ఖాతా ద్వారా మాత్రమే నిర్వహించాల్సి ఉంటుంది. అందుకే ప్రతి అభ్యర్థి బ్యాంకులో లేదా పోస్టాఫీసులో కొత్తగా ఖాతా తెరిచేలా ఈసీ నిబంధనలు పెట్టిన విషయం తెలిసిందే. ఎన్నికలకు సంబంధించిన లావాదేవీలన్నింటిని ఆ ఖాతా ద్వారా మాత్రమే నడపాలి. ప్రతి అభ్యర్థి తన గెలుపు ఓటములతో సంబంధం లేకుండా ఎన్నికలు ముగిసిన 45 రోజుల్లో తనకు సంబంధించిన ఎన్నికల ఖర్చు వివరాలను ఎన్నికల రిటర్నింగ్ అధికారులకు సమర్పించాలి. ఒకవేళ గెలిచిన అభ్యర్థులు ఆ సంబరంలో సకాలంలో ఆ ఖర్చు వివరాలను అధికారులకు ఇవ్వడం మర్చిపోతే పదవి కోల్పోయే ప్రమాదం ఉంటుంది. దాంతో పాటు పోటీపై నిషేధం కూడా విధిస్తారు. ఓడిన అభ్యర్థులు కూడా బాధతో ఉన్నా ఎన్నికల ఖర్చు వివరాలను అధికారులకు అందజేయాల్సి ఉంటుంది. అందుకే ఎన్నికల్లో పోటీ చేసే ప్రతి అభ్యర్థి గెలుపోటములతో సంబంధం లేకుండా గడువులోగా ఖర్చు వివరాలు అధికారులకు సమర్పించాలి. అభ్యర్థులు తమ ఎన్నికల ప్రచారంలో భాగంగా చేస్తున్న ప్రతి ఖర్చును ఎన్నికల కమిషన్‌కు సంబంధించిన నిఘా బృందాలు గమనిస్తూ ఉంటాయి. అభ్యర్థులు చేస్తున్న ఖర్చులను అంచనా వేస్తుంటాయి. నిఘా బృందాలు రికార్డు చేసిన ఖర్చు మొత్తాన్ని కూడా అభ్యర్థుల పేరుతో నమోదు చేయడం జరుగుతుంది. సాధ్యమైనంత వరకు ఎన్నికల వ్యయ పరిమితికి లోబడి మాత్రమే ఖర్చులు చేస్తూ వాటిని నమోదు చేసుకోవాలి.

అభ్యర్థుల వ్యయ పరిమితి

సర్పంచ్ పదవికి పోటీ చేసే అభ్యర్థి గ్రామ జనాభా 5 వేల లోపు ఉంటే రూ.1.50 లక్షలు, వార్డు సభ్యుడిగా పోటీ చేసే అభ్యర్థి రూ.30 వేలు, అదే విధంగా 5వేల జనాభా దాటితే సర్పంచ్ అభ్యర్థి రూ.2.50 లక్షలు, వార్డు సభ్యుడిగా పోటీ చేసే అభ్యర్థి రూ.50 వేలకు మించకుండా ఖర్చు చేయాల్సి ఉంటుంది. అభ్యర్థుల గెలుపు కోసం రాజకీయ పార్టీలు పెట్టే ఖర్చును కూడా అభ్యర్థుల ఖాతాలోనే జమ చేస్తారు. అంటే తాము బలపరిచిన అభ్యర్థి గెలుపు కోసం ప్రచార సభ నిర్వహిస్తే ఆ ఖర్చును కూడా అభ్యర్థి ఖాతాలోనే వేస్తారు. అభ్యర్థుల ఖర్చుపై ఎప్పటికప్పుడు సర్వైవల్ టీములు, ఎన్నికల వ్యయ పరిశీలకులు వీడియోలు, ఫొటోలు చిత్రీకరించి ఖర్చును లెక్కిస్తారు. ఒకవేళ అభ్యర్థులు చేసిన ఖర్చులను తక్కువ చేసి లెక్కలు చూపించినప్పుడు వీడియోలు, ఫొటోలు చూసి సరి చేస్తారు. ఎన్నికల కోసం వాడే ప్రచార సామగ్రి, తదితర వాటికి ఎన్నికల సంఘం ధరలు నిర్ణయించింది. ఆ ధరల ప్రకారమే అభ్యర్థులు తమ ఎన్నికల ఖర్చు చూపాలి. ఎన్నికల సందర్భంగా అభ్యర్థులు బ్యానర్లు, పోస్టర్లు, కరపత్రాలు, బ్యాడ్జీలు, నమూనా బ్యాలెట్లు, తదితర ముద్రించి ఓటర్లకు పంపిణీ చేస్తుంటారు. ప్రచారానికి ఆటోలు, మైకులు, లౌడ్‌స్పీకర్లు వినియోగిస్తుంటారు. వీటన్నింటికీ కూడా ఎన్నికల సంఘం ధరలు నిర్ణయించింది. నిర్ణీత ధరల మేరకు అభ్యర్థులు ఖర్చును చూపించాలి.

'పంచాయతీ'లో విచిత్ర పొత్తులు

● కాంగ్రెస్‌తో బీఆర్ఎస్ దోస్తీ ● కొన్ని చోట్ల కాంగ్రెస్ రెబెల్స్‌కు మద్దతు



నిడమనూరు, డిసెంబరు 7 (ఆంధ్రజ్యోతి): గ్రామ పంచాయతీ ఎన్నికల్లో పార్టీల పొత్తులు విచిత్రంగా ఉన్నాయి. రాష్ట్రమంతటా ప్రధాన పార్టీలైన కాంగ్రెస్, బీఆర్ఎస్‌లు హోరాహోరీగా పోరాడుతుంటే నల్లగొండ జిల్లా నిడమనూరు మండలంలో పలు గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులకు బీఆర్ఎస్ పార్టీ మద్దతు ఇస్తుంది. మరికొన్ని చోట్ల కాంగ్రెస్ రెబెల్ అభ్యర్థులకు మద్దతుగా పోటీ నుంచి తప్పుకున్నారు. దీంతో ఆ గ్రామాల్లో కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించేందుకు బీఆర్ఎస్ నాయకులు దోహదం చేస్తున్నారు. మండలంలో వేంపాడ్, వెంగన్నగూడెం గ్రామాల్లో పంచాయతీ పోరులో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులకు మద్దతుగా బీఆర్ఎస్ బలపరిచిన అభ్యర్థులు తమ నామినేషన్లను ఉపసంహరించుకున్నారు. వేంపాడ్‌లో కాంగ్రెస్ అభ్యర్థి బుర్రి స్వాతికి మద్దతుగా బీఆర్ఎస్ అభ్యర్థి అర్వ స్వాతి, వెంగన్నగూడెంలో కాంగ్రెస్ అభ్యర్థి కొండారు నాగజ్యోతికి మద్దతుగా బీఆర్ఎస్ అభ్యర్థి బొమ్మిశెట్టి సాయిస్పందన తమ నామినేషన్లు ఉపసంహరించుకోవడం చర్చనీయాంశంగా మారింది. ఈ రెండు గ్రామాల్లో కాంగ్రెస్ రెబల్ అభ్యర్థులు కూడా రంగంలో ఉన్నారు. దీంతో ఇక్కడ కాంగ్రెస్ వర్సెస్ కాంగ్రెస్ అన్న చందంగా పోటీ ఉంది. నారమ్మగూడెం, రేగులగడ్డ గ్రామాల్లో కాంగ్రెస్ రెబల్ అభ్యర్థులకు బీఆర్ఎస్ మద్దతు ఇస్తుంది. కాంగ్రెస్ రెబల్ అభ్యర్థులకు మద్దతుగా పోటీ నుంచి తప్పుకున్నారు. అదే విధంగా సూరెపల్లి పంచాయతీ బరిలో కాంగ్రెస్ రెబల్ అభ్యర్థికి మద్దతుగా సీపీఎం పని చేస్తుంది.

నోటాకు ఎక్కువ ఓట్లు వస్తే?

● రెండో స్థానంలో ఉన్న అభ్యర్థి విజేత



నిడమనూరు, డిసెంబరు 7 (ఆంధ్రజ్యోతి): పంచాయతీ ఎన్నికల్లో ఎన్నికల సంఘం నోటాను ప్రవేశపెడుతోంది. బ్యాలెట్ పత్రం చివరలో నోటా గుర్తు ఉంటుంది. ఒక్క బ్యాలెట్ పేపరులో ఎనిమిది గుర్తులతో పాటు చివరలో నోటా గుర్తుకు స్థానం ఉండేలా ఏర్పాట్లు చేశారు. పై అభ్యర్థులు నచ్చకపోతే ఓటరు నోటాకు ఓటు వేయవచ్చు. పోటీలో ఉన్న అభ్యర్థుల కంటే ఒకవేళ ఎక్కువ ఓట్లు నోటాకు వచ్చినా ఎన్నికను రద్దు చేసే అవకాశం లేదు. తిరిగి పోలింగ్ నిర్వహించే పరిస్థితి లేదు. ప్రస్తుత ఎన్నికల నిబంధనల ప్రకారం నోటాకు ఎక్కువ ఓట్లు వచ్చినా రెండో స్థానంలో ఉన్న అభ్యర్థినే విజేతగా ప్రకటిస్తారు. కావున నోటాకు ఎక్కువ మంది ఓట్లు వేసినా నోటా గెలిచినట్లు ప్రకటించరు. బరిలో ఉన్న అభ్యర్థుల కన్నా నోటాకు అత్యధికంగా ఓట్లు వస్తే ఆ ఎన్నిక ఫలితాన్ని రద్దు చేసి మళ్లీ పోలింగ్ నిర్వహించాలని గతంలో సుప్రీంకోర్టులో ఓ పిటిషన్ దాఖలైంది. ఈ అంశాన్ని పరిశీలించిన కోర్టు ఎన్నికల సంఘానికి నోటీసులు జారీ చేసింది. అయినా ఇప్పటివరకు సదరు అంశాలపై ఎన్నికల సంఘం ఎలాంటి నిర్ణయం తీసుకోలేదు. దీంతో నోటాకు ఎక్కువ ఓట్లు వచ్చినా రెండో స్థానంలో అభ్యర్థి గెలిచినట్లు ప్రకటిస్తారు.

పంచాయతీలు ఏకగ్రీవం

జాల్‌తండా



జటావత్ బామిని

కీచ్యాతండా



వాంకుడోతు లలిత

తునికినూతల



జటావత్ బోడ్కా

తిమ్మాయిపాలెం



జటావత్ తులసీ

సపావత్‌తండా



జటావత్ బిక్కు

గోడుమడక



పీకలిశ్రీనునాయక్

నాయకునితండా



మెరావత్ పూలాబిచ్చానాయక్

గరికెనెట్‌తండా



సపావత్ బాలు

పిల్లిగుండ్లతండా



జటావత్ సక్కా

సీత్లాతండా



ఇస్లావత్ అంబాలి

శ్రీనాథపురం



మల్‌రెడ్డి సీతమ్మ

గదరాలతండా



ధర్మనాయక్

హాలియా, డిసెంబరు7(ఆంధ్రజ్యోతి): అనుముల మండలం రెండో విడత గ్రావ పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో నాలుగు గ్రామ పంచాయతీ స్థానాలు ఏకగ్రీమయ్యాయి. అనుముల మండలంలోని నాయుడుపాలెం గ్రామంలో కందుల మదన్‌మోహన్‌రెడ్డి(కాంగ్రెస్), శ్రీనాథపురం గ్రామం మల్‌రెడ్డి సీతమ్మ(కాంగ్రెస్), పంగవానికుంటతండా మెగావత్ లక్ష్మి(కాంగ్రెస్), కాశివారిగూడెం షేక్ కరీం(బీఆర్ఎస్)లు ఏకగ్రీవం అయ్యాయి. మండల పరిధిలో మొత్తం 24 గ్రామపంచాయతీలకు గాను 4 గ్రామ పంచాయతీ సర్పంచ్ స్థానాలు ఇప్పటికే ఏకగ్రీవం కాగా మరో 19 స్థానాలకు ఈనెల 14న పోలింగ్ జరగనుంది. ఇందులో పేరూరు గ్రామ పంచాయతీలో రిజర్వేషన్ ప్రక్రియ సక్రమంగా లేకపోవడంతో ఇక్కడ గ్రామస్థులు ఎన్నికలను బహిష్కరించారు. దీంతో పేరూరు గ్రామ పంచాయతీ ఎన్నికకు వాయిదా పడింది.

గదరాలతండా సర్పంచ్ స్థానం ఏకగ్రీవం

డిండి, డిసెంబరు 7(ఆంధ్రజ్యోతి): మండలంలోని గదరాలతండా గ్రామపంచాయతీ సర్పంచ్ స్థానంతోపాటు ఆరు వార్డులు ఏకగ్రీవం అయ్యాయి. సర్పంచ్ స్థానానికి ఒక అభ్యర్థి మాత్రమే నామినేషన్ దాఖలు చేయగా ఆరు వార్డులకుగాను ఆరుగురు అభ్యర్థులు నామినేషన్ వేశారు. వార్డులు, సర్పంచ్ స్థానానికి పోటీ లేకపోవడంతో ఏకగ్రీవం అనివార్యమైంది. డిండి మండలంలో 39గ్రామపంచాయతీలు ఉండగా గదరాల తండా పంచాయతీ ఒకటి మాత్రమే ఏకగ్రీవమైంది. ఈనెల 9న నామినేషన్ల ఉపసంహరణ ముగియగానే అధికారికంగా మూడావత్ ధర్మనాయక్‌ను సర్పంచ్‌గా ప్రకటించనున్నట్లు ఎంపీడీవో వెంకన్న తెలిపారు.

మండలంలో 12 గ్రామపంచాయతీలు ఏకగ్రీవం

తిరుమలగిరి(సాగర్), డిసెంబరు 7(ఆంధ్రజ్యోతి): గ్రామపంచాయతీ ఎన్నికల్లో భాగంగా తిరుమలగిరి(సాగర్) మండలంలో 12 గ్రామపంచాయతీలకు సర్పంచ్‌లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఆదివారం నామినేషన్ల ఉపసంహరణ కావడంతో ఈ ఎనిమిది గ్రామాల్లో ఒకరే సర్పంచ్ అభ్యర్థిగా బరిలో నిలవడంతో తునికినూతల, తిమ్మాయిపాలెం, నాయకునితండా, గోడుమడక, కీచ్యాతండా, గరికెనెట్‌తండా, జాల్‌తండా, సపావత్ తండా, పెద్దబావితండా, పిల్లిగుండ్లతండా, జువ్విచెట్టుతండా, సీత్లాతండా గ్రామాలకు సర్పంచ్‌లు ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు సంబంధిత రిటర్నింగ్ ఆఫీసర్లు వెల్లడించారు. తునికినూతల గ్రామానికి జటావత్ బోడ్కా, తిమ్మాయిపాలెం- జటావత్ తులసీ, సపావత్‌తండా- జటావత్ బిక్కు, కీచ్యాతండా- వాంకుడోతు లలిత, నాయకునితండా- మెరావత్ పూలా, గరికెనెట్‌తండా - సపావత్ బాలు, జాల్‌తండా- జటావత్ బామిని, గోడుమడక- నేనావత్ పీకలిశ్రీనునాయక్, పిల్లిగుండ్లతండా- జటావత్ సక్కా, పెద్ద బావితండా- జటావత్ కమల, జువ్విచెట్టుతండా- సపావత్ బక్లా, సీత్లా తండా- ఇస్లావత్ అంబాలిలు సర్పంచ్‌లుగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఆయా గ్రామాల్లో సర్పంచ్‌ల స్థానాలకు పలువురు నామినేషన్లు దాఖలు చేసినప్పటికీ ఉపసంహరణ రోజు పోటీదారులు తమ నామినేషన్లను ఉపసంహరించుకోవడంతో వీరు ఏకగ్రీవానికి మార్గం సుగమమమైంది. అయితే కీచ్యాతండా క్లస్టర్‌కు చెందిన ఐదు గ్రామపంచాయతీలకు సర్పంచ్‌లు ఏకగ్రీవంగా ఎన్నిక కావడం విశేషం. అయితే ఈనెల 14న మండలంలో మిగిలిన 23 గ్రామపంచాయతీలకు సర్పంచ్, వార్డు సభ్యుల ఎన్నికకు ఎన్నికలు జరగనున్నాయి.

గుర్రంపోడు మండలంలో...

గుర్రంపోడు, డిసెంబరు 7(ఆంధ్రజ్యోతి): మండలంలో మూడు గ్రామ పంచాయతీలకు సర్పంచ్, వార్డు స్థానాలకు ఒక్కొక్క నామినేషన్ దాఖలు కావడంతో ఏకగ్రీవం కానున్నాయి. బుద్ధారెడ్డిగూడెం, ములకలపల్లి, ఎలమోనిగూడెం పంచాయతీల వార్డు, సర్పంచ్ స్థానాలకు ఒక్కొక్క నామినేషన్ మాత్రమే వేయడంతో ఆయా గ్రామపంచాయతీల ఏకగ్రీవం లాంచనం కానుంది. బుడ్డారెడ్డిగూడెం సర్పంచ్‌గా సింగం బాలకృష్ణ, ఎలమోనిగూడెం సర్పంచ్‌గా వాడపల్లి వెంకన్న, ములకలపల్లి సర్పంచ్‌గా బొడ్డుపల్లి లింగస్వామిలు ఎన్నిక ప్రకటన లాంచనంకానుంది. మండలంలో మొత్తం 38 గ్రామపంచాయతీలకుగాను 214 నామినేషన్లు, 314 వార్డులకుగాను 716 నామినేషన్‌లు దాఖలయ్యాయి.

నేటినుంచి దేవరకొండ పెద్దదర్గా ఉర్సు



హజ్రత్ ఖాదర్‌షావలి పెద్ద దర్గా

దేవరకొండ, డిసెంబరు 7(ఆంధ్రజ్యోతి): దేవరకొండ పట్టణంలోని కొండమల్లేపల్లి రోడ్డులో కోరిన కోర్కెలు నెరవేర్చే దైవంగా విరాజిల్లుతున్న హజ్రత్ ఖాదర్ షావలి పెద్ద దర్గా పేరొందింది. ప్రతీ సంవత్సరం డిసెంబరు నెలలో ఉర్సు ఉత్సవాలను దర్గాకమిటీ ముతావలులు వైభవంగా నిర్వహిస్తారు. డిండి మండలం ఎర్రారం గ్రామానికి చెందిన ముతావతులు దేవరకొండ పెద్దదర్గా ఉర్సు ఉత్సవాలను వంద సంవత్సరాలుగా నిర్వహిస్తున్నారు. కుల, మతాలకతీతంగా నియోజకవర్గంలోని ప్రజలు పెద్దదర్గా ఉర్సు ఉత్సవాలకు వచ్చి మొక్కులు తీర్చుకుంటారు. ఈనెల 8వ తేదీన పెద్దదర్గా గంధం, 9న ఉర్సు ఉత్సవాలు జరుగుతాయి. ఈ మేరకు ముతావలులు, దర్గా నిర్వాహకులు దర్గాను విద్యుత్ దీపాలతో అలంకరించారు. దర్గా ఉర్సు ఉత్సవాలను విజయవంతం చేయాలని నిర్వాహకులు అబ్దుల్ ఖాదర్, మహమ్మద్ ఫయాజుద్దీన్, మహమ్మద్ రఫీ తదితరులు కోరారు.

ముగిసిన పంచాయతీ నామినేషన్ల ప్రక్రియ



దేవరకొండ, డిసెంబరు 7(ఆంధ్రజ్యోతి): దేవరకొండ డివిజన్‌లో ఈ నెల 17వ తేదీన జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికలకు మూడో విడత నామినేషన్ల ప్రక్రియ ఈ నెల 5వ తేదీతో ముగిసింది. అధికారులు నామినేషన్ల పరిశీలన, తిరస్కరణల ప్రక్రియ కొనసాగుతోంది. డివిజన్‌లోని 9 మండలాల్లో 269 గ్రామపంచాయతీలకు, 2206 వార్డులకు ఎన్నికలు జరుగనున్నాయి. నామినేషన్‌ల పర్వం ముగియడంతో గెలిచే అభ్యర్థులను పోటీలో నిలిపేందుకు ప్రధాన పార్టీలు సన్నద్ధమవుతున్నాయి. అధికార కాంగ్రెస్ పార్టీ ప్రజాపాలన విజయోత్సవ సభకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి హాజరుకావడం, సభ విజయవంతం కావడంతో కాంగ్రెస్ వర్గాల్లో ఉత్సాహం నెలకొంది. నియోజకవర్గంలో అత్యధిక స్థానాలను కైవసం చేసుకుంటామని, అందుకు ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలే కారణమని కాంగ్రెస్ నేతలు ప్రచారం చేస్తూ ముందుకు వెళ్తున్నారు. గెలిచే అభ్యర్థులనే సర్పంచ్‌గా బరిలో దింపేందుకు ఎమ్మెల్యే బాలునాయక్ ముఖ్య నాయకులతో చర్చలు జరిపే పనిలో నిమగ్నమయ్యారు. బీఆర్ఎస్ నుంచి బలమైన అభ్యర్థులను నిలిపేందుకు ఆ పార్టీ సన్నద్ధమవుతుంది. బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు, దేవరకొండ మాజీ ఎమ్మెల్యే రవీంద్రకుమార్ నియోజకవర్గంలోని గ్రామాల్లో పర్యటిస్తూ గెలిచే అభ్యర్థులనే బరిలో దింపేందుకు సిద్ధపడుతున్నారు. అందుకుగాను బీఆర్ఎస్ ముఖ్య నేతలతో సమావేశాలు నిర్వహిస్తూ చర్చిస్తున్నారు. బీజేపీ జిల్లా అధ్యక్షుడు నాగం వర్షిత్‌రెడ్డి నియోజకవర్గంలో పర్యటించి డివిజన్‌లోని ప్రతీ మండలానికి ఒక జిల్లా నాయకుడిని ఎంపిక చేసి అత్యధిక స్థానాలను బీజేపీ అభ్యర్థులు గెలిపించుకునేలా ప్రణాళికలు సిద్ధం చేశారు. దేవరకొండ నియోజకవర్గంలో పట్టున్న సీపీఐ కాంగ్రెస్‌తో కలిసి ఎన్నికల్లో పోటీ చేసేందుకు సిద్ధమవుతుంది. సీపీఎం రాష్ట్ర కార్యదర్శి నారి ఐలయ్య, కంభాలపల్లి ఆనంద్, వెంకటయ్యలు ముఖ్య నాయకులతో సమావేశాలు ఏర్పాటు చేసి తమ బలమున్న చోట అభ్యర్థులను నిలిపేందుకు సిద్ధమవుతున్నారు. ముఖ్యంగా కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీల నుంచి సర్పంచ్‌గా పోటీ చేసేందుకు అధిక సంఖ్యలో పోటీ పడుతున్నారు. ప్రజల్లో పేరుండి పట్టున్న అభ్యర్థినే బరిలో దింపేందుకు ప్రధాన పార్టీలు కసరత్తు చేస్తున్నాయి. దీంతో దేవరకొండ డివిజన్‌లోని గ్రామాల్లో ఎన్నికల సందడి ఊపందుకుంది.

అభివృద్ధిని చూసి కాంగ్రెస్‌లో చేరికలు : ఎమ్మెల్యే బాలు



పార్టీ కండువాలు కప్పి మాట్లాడుతున్న ఎమ్మెల్యే బాలునాయక్

దేవరకొండ, డిసెంబరు 7(ఆంధ్రజ్యోతి): తెలంగాణలోని కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను చూసి వివిధ పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు కాంగ్రెస్‌లో చేరుతున్నారని ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ అన్నారు. దేవరకొండలో ఆదివారం ఎమ్మెల్యే నివాసంలో డిండి మండలం జేత్యతండాకు చెందిన బీఆర్ఎస్ నాయకులు రమావత్ లచ్చిరాం, మూడావత్ కర్ణాకర్‌తో పాటు, ఇతర కుటుంబాలు కాంగ్రెస్ పార్టీలో చేరినట్లు ఎమ్మెల్యే ప్రకటించారు. వారికి ఆయన కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించి మాట్లాడారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఎస్ఎల్‌బీసీ, డిండి ఎత్తిపోతల, పెండ్లిపాకల, నక్కలగండి ప్రాజెక్టులను పూర్తి చేసి సాగునీరు అందించడమే లక్ష్యంగా ముందుకు వెళ్తున్నట్లు తెలిపారు. ముఖ్యమంత్రి బహిరంగ సభ విజయవంతమైందని, దేవరకొండ నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ డిండి మండల అధ్యక్షుడు దొంతినేని వెంకటేశ్వరరావు, నాయకులు కిషన్, కర్ణాకర్, సేవ్య, పవన్ పాల్గొన్నారు.

శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు



మొసంగి గ్రామంలో మాట్లాడుతున్న కొండమల్లేపల్లి సీఐ నవీన్‌కుమార్



ప్రజలకు అవగాహన కల్పిస్తున్న ఎస్ఐలు కృష్ణయ్య, వెంకటేశ్వర్లు

గుర్రంపోడు, డిసెంబరు 7(ఆంధ్రజ్యోతి): గ్రామపంచాయతీ ఎన్నికలలో శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని కొండమల్లేపల్లి సీఐ నవీన్‌కుమార్ హెచ్చరించారు. మండలంలోని మొసంగి, తెరాటిగూడెం గ్రామాల్లో ఆదివారం నిర్వహించిన అవగాహన కార్యక్రమాల్లో ఆయన పాల్గొని మాట్లాడారు. గ్రామస్థులు శాంతియుతంగా ఎన్నికల్లో ఓటు వేయాలని సూచించారు. ఎన్నికల నిబంధనలు పాటించాలని అన్నారు. ప్రజలు ఎలాంటి ప్రలోభాలకు గురికాకుండా స్వేచ్ఛగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని అన్నారు. సామాజిక మాధ్యమాలోకల రెచ్చగొట్టే పోస్టులు పెడితే కఠినచర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ పసుపులేటి మధు, సిబ్బంది పాల్గొన్నారు.

మాడ్గులపల్లి: ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించుకోవాలని మాడ్గులపల్లి, వేములపల్లి ఎస్ఐలు కృష్ణయ్య, వెంకటేశ్వర్లు అన్నారు. ఆదివారం మండలంలోని పాములపాడు, కల్వలపాలెం, చిరుమర్తి గ్రామాల్లో కవాతు నిర్వహించి ఎన్నికల సమయంలో అనుసరించాల్సిన విధివిధానాలను గ్రామస్థులకు వివరించారు. ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులు ఎన్నికల నిబంధనల ప్రకారం నడుచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది ఉన్నారు.

జీపీవో సంఘం జిల్లా కన్వీనర్‌గా సయ్యద్ నజీర్

నిడమనూరు, డిసెంబరు 7(ఆంధ్రజ్యోతి): గ్రామ పంచాయతీ పాలనాధికారుల (జీపీవో) సంఘం జిల్లా కన్వీనర్‌గా మండలంలోని తుమ్మడం జీపీవో సయ్యద్ నజీర్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. జిల్లా కేంద్రంలో ఆదివారం జరిగిన సమావేశంలో ఈ మేరకు ఎన్నిక జరిగింది. అదేవిధంగా వెనిగండ్ల జీపీవో పాతకోటి సైదులు జిల్లా కార్యవర్గ సభ్యుడిగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జీపీవోల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని, తమ ఏకగ్రీవ ఎన్నికకు సహకరించిన సంఘం నాయకులకు, సహచర జీపీవోలకు కృతజ్ఞతలు తెలిపారు.

సైన్స్ టాలెంట్ టెస్ట్‌కు స్పందన

మిర్యాలగూడ, డిసెంబరు 8(ఆంధ్రజ్యోతి): అల్లం కిరణ్ మెమోరియల్ ఆధ్వర్యంలో నిర్వహించిన సైన్స్ టాలెంట్ టెస్ట్‌కు అపూర్వ స్పందన లభించిందని నిర్వహిస్తున్నట్లు ట్రస్ట్ నిర్వాహకుడు కె.శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. పట్టణంలో ఆదివారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. అమెరికా లూసియానా స్టేట్ యూనివర్సిటీలో 2007 డిసెంబరు 13న జరిగిన కాల్పుల్లో మృతి చెందిన తెలంగాణ యువ శాస్త్రవేత్త అల్లం కిరణ్ వర్ధంతి సందర్భంగా పలు కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. విద్యార్థులకు సైన్స్‌పై ఆసక్తిని పెంపొందించడానికి మ్యాథ్స్, ఫిజిక్స్, కెమిస్ట్రీ సబ్జెక్టుల్లో 7,8,9,10 తరగతుల వారీగా సబ్జెక్ట్ కు 20 మార్కుల చొప్పున 60 మార్కులకు టాలెంట్ టెస్ట్ నిర్వహించగా 500 మంది విద్యార్థులు పాల్గొనడం గొప్ప విషయమని అన్నారు. మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం నిర్వహించే సైన్స్ టాలెంట్ టెస్ట్‌లో పాల్గొనేందుకు విద్యార్థులు ఉత్సాహం చూపుతున్నారని అన్నారు. టెస్ట్‌లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు డిసెంబరు 12వ తేదీన అల్లం కిరణ్ మెమోరియల్ అవార్డు ఇవ్వనున్నట్లు ఆయన తెలిపారు.

కన్నుల పండువగా అయ్యప్ప మండలపూజ

కొండమల్లేపల్లి, డిసెంబరు 7 (ఆంధ్రజ్యోతి): కొండమల్లేపల్లి మండల కేంద్రంలోని సీతారామచంద్రమౌళీశ్వర అయ్యప్పస్వామి దేవాలయంలో మండల పూజా మహోత్సవం రెండు రోజుల పాటు కన్నుల పండువగా నిర్వహించారు. శనివారం ప్రత్యేక పూజలు నిర్వహించి రాత్రి పదునెట్టంబడి మహా పడిపూజ నిర్వహించారు. దీంతో దేవాలయ ప్రాంగణమంతా అయ్యప్ప నామస్మరణతో మార్మోగింది. 18 మెట్లపై పూలు పండ్లు, కళశాలు ఉంచి జ్యోతులు వెలిగించారు. ఈ పడిపూజ కార్యక్రమానికి అయ్యప్ప మాలధారులతో పాటు భక్తులు అధికసంఖ్యలో పాల్గొన్నారు. అనంతరం హాజరైన భక్తులకు అల్పాహారం అందజేశారు. ఈ కార్యక్రమంలో గురుస్వామి చిట్టెడి ప్రభాకర్‌రెడ్డి, పూజారులు గణపతిశర్మ, సదాశివశర్మ, డేరం జయప్రకాశ్‌శర్మ, ఘంటసాల శివప్రసాద్, డేరం ధృత్విక్‌శర్మ, అయ్యప్ప మాలాదారులు గోవర్ధన్‌రెడ్డి, బూడిద శ్రీనివాస్‌యాదవ్, వర్కాల పాండు, కుంభం యాదగిరిగౌడ్ పాల్గొన్నారు.

చింతపల్లి: మండలంలోని వెంకటేశ్వరనగర్‌లో అయ్యప్ప స్వామికి అభిషేక పూజలు వైభవంగా నిర్వహించారు. గణపతి పూజ, సుబ్రమణ్యస్వామి, అయ్యప్ప స్వామి విగ్రహాలకు పంచామృతాభిషేకంతో పాటు అభిషేకం అత్యంత వైభవంగా చేశారు. ఈ కార్యక్రమంలో గురుస్వాములు మల్లోజు జగదీశ్వరాచారి, కిరణ్‌చారి, శివ, ప్రణీత్, చింటు, బాదేపల్లి శ్రీకాంత్, యాదయ్య, అనిత పాల్గొన్నారు.

పోలీస్ ఫ్లాగ్ మార్చ్

నాంపల్లి, డిసెంబరు 7(ఆంధ్రజ్యోతి): నాంపల్లి మండలంలో సర్పంచ్ ఎన్నికల నేపథ్యంలో పోలీసులు సమస్యాత్మక గ్రామాల్లో ఆదివారం పోలీస్ ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. నాంపల్లి సీఐ రాజు పోలీస్ ఫ్లాగ్ మార్చ్‌లో పాల్గొని మాట్లాడారు. మండలంలోని సమస్యాత్మక గ్రామాలైన నేరేళ్లపల్లి, జాన్‌తండాలలో మర్రిగూడ, నాంపల్లి మండలాల పోలీసులతో కలిసి ఫ్లాగ్ మార్చ్ నిర్వహించి ప్రజలకు అవగాహన కల్పించినట్లు తెలిపారు. ప్రశాంత వాతావరణంలో ప్రజలు ఓటు వేసేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు సీఐ పేర్కొన్నారు.